




www.aksharamtelugudaily.com

# సుఖ అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

బుధవారం 28 మే 2025 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా

పేజీలు : 12 సంపుటి : 08 సంచిక : 67 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI


## 16 ఏళ్లకే ఎవరెస్ట్ ఎక్కిన విశ్వనాథ్ కార్తికేయ





# వర్షాల నేపథ్యంలో ముందస్తు ప్రణాళికతో పని చేయాలి

## సీఎం రేవంత్‌రెడ్డి

**హైదరాబాద్, మే 27 (అక్షరం న్యూస్)**

రాష్ట్రంలో ఈ ఏడాది గతంలో ఎన్నడూ లేని విధంగా రుతుపవనాలు 15 రోజులు ముందుగా వచ్చాయని, దానికి అనుగుణంగా సన్నద్ధమై%ొ%.. ముందస్తు ప్రణాళికతో పని చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్ని జిల్లాల కలెక్టర్లను ఆదేశించారు. వానలు ముందుగా రావడం వల్ల పలు చోట్ల ధాన్యం సేకరణకు ఇబ్బందులు తలెత్తాయని, రైతులు ఆందోళన చెందారని ముఖ్యమంత్రి అన్నారు.మొత్తం ధాన్యాన్ని కొనుగోలు చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని సీఎం భరోసా ఇచ్చారు. విత్తనాలు, ఎరువులను అందుబాటులో ఉంచడం, మిగిలిపోయిన చోట ధాన్యం సేకరణ, ఇందిరమ్మ ఇండ్లు, భూ భారతి, ఇసుక అక్రమ రవాణా వంటి కీలకమైన అంశాలపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అధికార యంత్రాంగాన్ని అప్రమత్తం చేశారు.ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, ఇతర మంత్రులతో కలిసి కమాండ్ కంట్రోల్ సెంటర్ నుంచి ముఖ్యమంత్రి జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడి పలు సూచనలు చేశారు.సీజన్ కు అనుగుణంగా తీసుకోవలసిన చర్యలపై ఆయా జిల్లాల ఇంచార్జీ మంత్రులు 29, 30 తేదీల్లో జిల్లా కలెక్టర్లతో సమీక్షా సమావేశాలు నిర్వహించి జూన్ 1 నాటికి నివేదికలు అందజేయాలని చెప్పారు. రాబోయే నెల రోజులు క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ ప్రజలతో సంబంధాలు కొనసాగిస్తూ అధికార యంత్రాంగాన్ని పరుగెత్తించాల్సిందేనని స్పష్టం చేశారు. గతంలో ఎప్పుడూ లేని విధంగా ఈసారి అత్యధికంగా 64.50 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయగా, సేకరించిన ధాన్యంపై 48 గంటల్లో రైతులకు రూ. 12,184 కోట్లు చెల్లించినట్టు తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పటికే 90 శాతం మేరకు ధాన్యం సేకరణ పూర్తి చేయడంపై ముఖ్యమంత్రి గారు ఈ సందర్భంగా కలెక్టర్లను అభినందించారు.



## 19 ఏళ్ల కలను నెరవేర్చిన సీఎం రేవంత్ రెడ్డి !



**హైదరాబాద్, మే 27 (అక్షరం న్యూస్)**


జూనియర్ అసిస్టెంట్‌గా నియమితులైన రాజశ్రీవరంగల్‌కు చెందిన బి.రాజశ్రీ 19 ఏళ్లుగా ఎదురుచూస్తున్న కారుణ్య నియామకం కలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నెరవేర్చారు. రాజశ్రీ ని హెూం శాఖలో జూనియర్ అసిస్టెంట్‌గా నియమిస్తూ.. ఆ కుటుంబంలో సంతోషం నింపారు.రాజశ్రీ తండ్రి బి.భీమ్ సింగ్ 1996 సెప్టెంబర్ 24న విధి నిర్వహణలో ఉండగా ఎన్‌కౌంటర్‌లో ప్రాణాలు కోల్పోయారు. తండ్రి మరణంతో కారుణ్య నియామకానికి రాజశ్రీ దరఖాస్తు చేశారు. అయితే అప్పటి ప్రభుత్వాలు వివిధ కారణాలు చూపుతూ ఉద్యోగాన్ని నిరాకరించాయి.ఈ విషయాన్ని వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజు.. ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. మానవతా దృక్పథంతో స్పందించిన సీఎం రేవంత్ రెడ్డి, నిబంధనలు సడలిస్తూ రాజశ్రీకు ఉద్యోగం ఇవ్వాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చారు.తాజాగా ప్రభుత్వం జారీ చేసిన నియామక ఉత్తర్వులతో రాజశ్రీ హెూం శాఖలో జూనియర్ అసిస్టెంట్‌గా నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఆమె కుటుంబసభ్యులతో కలిసి సీఎం రేవంత్ రెడ్డిని కలిసి కృతజ్ఞతలు తెలిపారు.

### ఆ ఉగ్రవాద ముల్లును తొలగించాల్సిన

# సమయం వచ్చింది..

**హైదరాబాద్, మే 27 (అక్షరం న్యూస్)**

ఒక శరీరం ఎంత బలంగా ఉన్నా, ఒక ముల్లు గుచ్చుకుంటే ఎంతో నొప్పి కలుగుతుందని ప్రధాని నరేంద్ర మోదీ (%ఝీతీవఅఎతీఝ వీశీఎఱ%) గుజరాత్ పర్యటన సందర్భంగా అన్నారు. పాకిస్థాన్ మద్దతుతో దేశంలోకి ప్రవేశిస్తున్న ఉగ్రవాదమే ఆ ముల్లు అని, దాన్ని తొలగించాల్సిన సమయం వచ్చిందని ఆయన గుర్తు చేశారు. మే 27, 2025న గాంధీనగర్‌లో రూ. 5,536 కోట్ల విలువైన అభివృద్ధి ప్రాజెక్టులకు శంకుస్థాపన చేసిన ప్రధాని.. దేశ భద్రత, అభివృద్ధి, సంస్కృతి, జాతీయ గౌరవం గురించి కీలక వ్యాఖ్యలు చేశారు. గుజరాత్‌లోని ప్రతి మూలలో దేశభక్తిని చూశానని, ఇది కేవలం గుజరాత్‌కు మాత్రమే పరిమితం కాదన్నారు. ప్రతి భారతీయుడి హృదయంలో ఉందని మోదీ పేర్కొన్నారు.



# మందకృష్ణకు పద్మశ్రీ

### కేఎల్ కృష్ణ, వదిరాజ్ రాఘవేంద్రాచార్యకు కూడా
### రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా ప్రదానం
### పద్మభూషణ్ స్వీకరించిన సినీ నటి శోభన
### మొత్తం 68 మందికి పద్మ పురస్కారాల అందజేత

న్యూఢిల్లీ, మే 27: రాష్ట్రపతి భవన్‌లో పద్మ పురస్కారాల రెండో విడత ప్రదానోత్సవం మంగళవారం ఘనంగా జరిగింది. తెలంగాణ నుంచి ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు మందకృష్ణ మాదిగ, ఆంధ్రప్రదేశ్ నుంచి ప్రొఫెసర్ కేఎల్ కృష్ణ, ఆర్థికశాస్త్రం, సంస్కృత పండితుడు వదిరాజ్ రాఘవేంద్రాచార్య పంచముఖి.. పద్మశ్రీ అవార్డులను రాష్ట్రపతి ద్రౌపది ముర్ము నుంచి అందుకున్నారు. 2025కి గాను కేంద్ర ప్రభుత్వం 139 మందిని పద్మ పురస్కారాలకు ఎంపిక చేసింది. ఇందులో 7 పద్మ విభూషణ్, 11 పద్మభూషణ్, 113 పద్మశ్రీ ఉన్నాయి.



### వైరా మాజీ ఎమ్మెల్యే మదన్‌లాల్

# హఠాన్మరణం

వైరా, మే 27 : ఖమ్మం జిల్లా వైరా మాజీ ఎమ్మెల్యే బాణోతు మదన్‌లాల్ (62) మంగళవారం ఉదయం హఠాన్మరణం పాలయ్యారు. హైదరాబాద్‌లో నివసిస్తున్న మదన్‌లాల్‌కు ఈ నెల 23న తీవ్రమైన కడుపు నొప్పి రావడంతో కుటుంబ సభ్యులు ఏఐజీ ఆస్పత్రిలో చేర్చారు. సోమవారం వైద్య పరీక్షలు నిర్వహించిన వైద్యు లు.. 2 రోజుల అబ్జర్వేషన్ తర్వాత డిశ్చార్జీ చేస్తామని చెప్పారు. మంగళవారం ఉదయం తీవ్ర అస్వస్థతకు గురైన మదన్‌లాల్ గుండెపోటుతో తుదిశ్వాస విడిచారు. దీంతో కుటుంబ సభ్యులు ఆయన మృతదేహాన్ని ఖమ్మం తరలించారు. 2014-18 మధ్య వైరా ఎమ్మెల్యేగా పనిచేసిన మదన్‌లాల్‌కు భార్య మంజుల, కుమారుడు



# ఆవిర్భావ దినోత్సవానికి ప్రభుత్వ సన్నాహాలు..

### ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క

**హైదరాబాద్, మే 27 (అక్షరం న్యూస్)**

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని జూన్ 2న రాష్ట్ర గౌరవాన్ని ప్రతిబింబించేలా అత్యంత ఘనంగా నిర్వహించేందుకు ప్రభుత్వం ఏర్పాట్లు ప్రారంభించింది. ఈ సందర్భంగా రాష్ట్ర సచివాలయంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అధ్యక్షతన కీలక సమీక్షా సమావేశం నిర్వహించారు.

ఈ సమీక్షలో పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జూన్ 2న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి షెడ్యూల్ ను చర్చించారు. జూన్ 2న అమరవీరుల స్థూపానికి నివాళులు అర్పిస్తారు. అనంతరం హైదరాబాద్ పరేడ్ గ్రౌండ్‌లో జెండా వందనం, మార్చ్ పాస్ట్, సీఎం ప్రసంగం, ఉత్తమ సేవలకుగానూ అధికారులకు మెడల్స్ ప్రదానం కార్యక్రమాలు నిర్వహించనున్నాయి.

ఈ ఏడాది రాష్ట్ర ఆవిర్భావ వేడుకలకు జపాన్ మేయర్‌తో పాటు మిస్ వరల్డ్ విజేతలు ముఖ్య అతిథులుగా హాజరుకానున్నారు. రాష్ట్ర కీర్తిని ప్రదర్శించేలా అన్ని శాఖలు సమన్వయంతో పటిష్టమైన ప్రణాళికలతో వేడుకలకు సిద్ధంగా ఉండాలని ఉప ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు.

రాజీవ్ యువ వికాసం ప్రారంభోత్సవం జూన్ 2న ఇందిరమ్మ రాజ్య పాలనలో యువతకు



# 16 ఏళ్లకే ఎవరెస్ట్ ఎక్కిన విశ్వనాథ్ కార్తికేయ

## ప్రపంచంలోనే ఎత్తయిన 7 శిఖరాలు ఎక్కిన హైదరాబాదీ

## '7 సమ్మిట్ అడ్వెంచర్' పూర్తి చేసిన తొలి భారతీయుడు

హైదరాబాద్ / బోయినపల్లి, మే 27 : ప్రపంచంలోనే అత్యంత ఎత్తయిన పర్వత శిఖరం మౌంట్ ఎవరెస్ట్‌ను విశ్వనాథ్ కార్తికేయ పడకంటి అనే యువకుడు 16 ఏళ్లకే అధిరోహించాడు. దీంతో ప్రపంచంలోని 7 ఖండాల్లో అత్యంత ఎత్తయిన ఏడు శిఖరాలను అధిరోహించి '7 సమ్మిట్ అడ్వెంచర్' పూర్తి చేశాడు. ప్రపంచంలో ఈ ఘనత సాధించిన రెండో పిన్న వయస్కుడిగా, తొలి భారతీయునిగా విశ్వనా?థ్ చరిత్ర సృష్టించాడు. నగరంలోని బాలానగర్‌కు చెందిన రాజేంద్ర ప్రసాద్, లక్ష్మి దంపతుల కుమారుడు విశ్వనాథ్ కార్తికేయకు చిన్నప్పటి నుంచే పర్వతారోహణపై ఆసక్తి ఉండేది. ఎవరెస్ట్ అధిరోహించాలనే లక్ష్యంతో ఐదేళ్లుగా భారత సైన్యంలో సేవలందించిన మౌంటెనీర్ రోమిల్ బార్త్వాల్ వద్ద శిక్షణ పొందాడు. పట్టుదలతో పర్వతారోహణ ప్రారంభించిన విశ్వనాథ్ ఐదేళ్లలో శారీరకంగా, మానసికంగా అనేక సవాళ్లను తట్టుకుని ఇప్పటివరకు 23 శిఖరాలు అధిరోహించాడు. అయితే గత సంవత్సరమే ఎవరెస్ట్ అధిరోహించాలని భావించిన 16 సంవత్సరాలు నిండాలి అనే నిబంధనతో వీలు కాలేదు. ఈ సంవత్సరం ఎవరెస్ట్ ఎక్కాలనే లక్ష్యంతో ఏప్రిల్ 7న హైద్రాబాద్ నుంచి బయలుదేరిన విశ్వనాథ్ నేపాల్‌లోని కాఠ్మాండూ చేరుకుని అక్కడ ప్రత్యేక శిక్షణ తీసుకున్నాడు. ఈ నెల 18న ఎవరెస్ట్ సాహసయాత్రను ప్రారంభించిన విశ్వనాథ్‌కు శిఖరంపైకి చేరుకోవడానికి పది రోజుల సమయం పట్టింది. ప్రతికూల పరిస్థితులను తట్టుకుని మంగళవారం ఉదయం విశ్వనాథ్ మరో ముగ్గురితో కలిసి ఎవరెస్ట్ శిఖరంపైకి చేరుకున్నాడు.

# ఆ ఉగ్రవాద ముల్లును తొలగించాల్సిన సమయం వచ్చింది..

పాక్‌పై ఘాటు విమర్శలు
గుజరాత్ పర్యటనలో రెండో రోజు వడోదర, దాహౌద్, భుజ్, అహ్మదాబాద్ వంటి ప్రాంతాలను సందర్శించిన తర్వాత మోదీ గాంధీనగర్‌లో పలు కార్యక్రమాలను ప్రారంభించారు. 1947 విభజన తర్వాత మొదలైన ఉగ్రవాద దాడులను గుర్తు చేసిన ఆయన, 'ఆ రోజు ముజాహిదీన్‌ను అంతమొందించి, సర్దార్ పటేల్ సలహాను పాటించి ఉండి ఉంటే, ఈ 75 ఏళ్ల ఉగ్రవాద చక్రం మనకు కనిపించేది కాదు' అన్నారు. పాకిస్థాన్ ఇప్పటికీ ఉగ్రవాదాన్ని ఒక 'పరోక్ష యుద్ధం'గా వినియోగించుకుంటోందని, కానీ అది నిజానికి ఒక వ్యూహాత్మకమైన యుద్ధమేనన్నారు ప్రధాని మోదీ.

ఉగ్ర స్థావరాలపై భారత దాడులు..

ఇటీవలి కాలంలో జరిగిన భారత ఉగ్రవాద వ్యతిరేక చర్యల గురించి కూడా ప్రధాని వివరించారు. 22 నిమిషాల్లో భారత్ 9 పాకిస్థాన్ ఉగ్రవాద స్థావరాలను ధ్వంసం చేసింది. ఇది కెమెరాల ముందే జరిగింది. ఇక రుజువుల కోసం ఎవరిని అడగాల్సిన అవసరం లేదు. శవపేటికలపై పాక్ జెండాలు పెట్టి, వారికి సెల్యూట్ చేయడం ద్వారా, వారు ఉగ్రవాదాన్ని తమ అధికారిక విధానంగా చెప్పుకున్నారు. ఈ వ్యాఖ్యల ద్వారా దేశ భద్రతపై మౌనంగా ఉండకుండా, ధైర్యంగా ఎదుర్కొంటామని ప్రధాని మోదీ స్పష్టం చేశారు.

అభివృద్ధికి అంకితభావం

2014 మే 26న నేను ప్రధాని పదవిని స్వీకరించాను. అప్పటి భారత ఆర్థిక వ్యవస్థ ప్రపంచంలో 11వ స్థానం. కానీ ప్రస్తుతం అది నాలుగో స్థానానికి చేరిందని మోదీ గుర్తు చేశారు. ప్రపంచమంతా కరోనా, ప్రకృతి వైపరీత్యాలు, ఆర్థిక సంక్షోభాలు వంటి సవాళ్లను ఎదుర్కుంటున్నప్పటికీ భారతదేశం తన గమ్యాన్ని వదులుకోలేదని ఆయన అన్నారు. మన లక్ష్యం 2047 నాటికి అభివృద్ధి చెందిన భారత్. స్వాతంత్ర్యం పొందిన 100 సంవత్సరాల సందర్భంగా, మన దేశాన్ని ప్రపంచంలో అగ్రస్థానంలో నిలబెట్టే లక్ష్యంతో ముందుకెళ్తున్నామన్నారు. శాంతియుత సహజీవనం భారత్ లక్ష్యమని, కానీ, ఆ శాంతిని సవాలు చేస్తే, భారతదేశం తక్షణమే స్పందిస్తుందని, ఇది వీరుల భూమి అని మోదీ వెల్లడించారు.

# నిరుద్యోగులకు శుభవార్త తెలిపిన మంత్రి సీతక్క

తెలంగాణలోని నిరుద్యోగులకు మంత్రి సీతక్క శుభవార్త తెలిపారు. ఉపాధి అవకాశల కల్పన కోసం రాజీవ్ యువ వికాసం ద్వారా జూన్ 2న లబ్దిదారులకు మంజూరు పత్రాలు అందజేయనున్నామని వెల్లడించారు. రూ. లక్ష లోపు యునిట్లకు మొదటి దశలో ప్రొసిడింగ్స్ ఇవ్వాలని ప్రభుత్వ నిర్ణయించినట్లు తెలిపారు. రాష్ట్ర ఆవిర్భావ దినోత్సం సందర్భంగా రేవంత్ ప్రభుత్వం ఎంపికైన లబ్దిదారులకు మంజూరు పత్రాలను అందించనున్నట్లు ప్రకటించారు.

నిరుద్యోగ యువతకు ఇచ్చిన మాటను నిలబెట్టుకున్న ప్రభుత్వం తమదని మంత్రి సీతక్క పేర్కొన్నారు. ఒక వైపు ప్రభుత్వ ఉద్యోగాలను కల్పిస్తూనే.. మరో వైపు స్వయం ఉపాది అవకాశాలను కల్పిస్తున్నామన్నారు. మొదటి విడతలో రూ. లక్ష లోపు యునిట్లకు ప్రొసిడింగ్స్ ఇవ్వాలని ప్రభుత్వ నిర్ణయించిందని, దరఖాస్తు చేసుకున్న నిరుద్యోగులంతా రాజీవ్ యువ వికాసాన్ని సద్వినియోగం చేసుకోవాలని మంత్రి సీతక్క సూచించారు. నిరుద్యోగుల పాలిట వరంగా రాజీవ్ యువ వికాసం నిలుస్తోందని, బడుగు బలహీన వర్గాలు, పేద యవత జీవితాల్లో రాజీవ్ యువ వికాసం వెలుగులు నింపనుందని వ్యాఖ్యానించారు



# ఎల్ఐసీ లాభం రూ 19013 కోట్లు

## రూ. 12 చొప్పున తుది డివిడెండ్

న్యూఢిల్లీ: ప్రభుత్వ రంగంలోని ఎల్ఐసీ ఈ ఏడాది మార్చి 31తో ముగిసిన నాలుగో త్రైమాసికంలో చక్కటి ఆర్థిక ఫలితాలు ప్రకటించింది. ఈ కాలానికి కంపెనీ రూ. 19,013 కోట్ల నికర లాభం నమోదు చేసింది. గత ఏడాది ఇదే కాలంతో పోలిస్తే లాభం 38 శాతం పెరిగింది. అయితే ఇదే కాలంలో కంపెనీ స్థూల ఆదాయం మాత్రం రూ. 2,50,928 కోట్ల నుంచి రూ. 2,41,625 కోట్లకు పడిపోయింది. అయినా వాటాదారులకు ఒక్కో షేరుపై రూ. 12 చొపున తుది డివిడెండ్ చెల్లించాలని కంపెనీ డైరెక్టర్ల బోర్డు సిఫారసు చేసింది.

ప్రీమియం ఆదాయం: గత ఏడాది జనవరి–మార్చి త్రైమాసికంతో పోలిస్తే ఈ సంవత్సరం తొలి ఏడాది ప్రీమియం ఆదాయం రూ. 13,810 కోట్ల నుంచి రూ. 11,069 కోట్లకు పడిపోయింది. ఇదే సమయంలో రెన్యూవల్ ప్రీమియం ఆదాయం మాత్రం రూ. 77,368 కోట్ల నుంచి రూ. 79,138 కోట్లకు చేరింది.

సంవత్సరం మొత్తానికి: 202425 ఆర్థిక సంవత్సరం మొత్తానికి ఎల్ఐసీ రూ. 48,151 కోట్ల నికర లాభం నమోదు చేసింది. అంతకు ముందు ఆర్థిక సంవత్సరం ఆర్జించిన రూ. 40,676 కోట్లతో పోలిస్తే ఇది ఇది 18 శాతం ఎక్కువ. ఇదే సమయంలో కంపెనీ ఆదాయం రూ. 8,53,707 కోట్ల నుంచి రూ. 8,84,148 కోట్లకు చేరింది.

%రూ. 1.85 లక్షల కోట్ల పెట్టుబడులు: 2024–25 ఆర్థిక సంవత్సరంలో ఎల్ఐసీ ఈక్విటీ మార్కెట్‌లో రూ. 1.85 లక్షల కోట్లు పెట్టుబడిగా పెట్టింది. అంతకు ముందు ఆర్థిక సంవత్సరంతో పోలిస్తే ఇది 41 శాతం ఎక్కువ. ఇవిగాక రుణ పత్రాల్లోనూ రూ. 80,000 కోట్లు పెట్టుబడిగా పెట్టింది. పెట్టుబడుల




విక్రయం ద్వారా 2024–25 ఆర్థిక సంవత్సరంలో రూ. 73,000 కోట్ల రాబడులు ఆర్జించినట్టు కంపెనీ తెలిపింది. ఈ సంవత్సరం పెట్టుబడులు మార్కెట్ పరిస్థితులపై ఆధారపడి ఉంటాయని పేర్కొంది.

రూ. 54.52 లక్షల కోట్ల ఆస్తులు
గత ఏడాది మార్చి నాటికి రూ. 51,21,887 కోట్లుగా ఉన్న ఎల్ఐసీ నిర్వహణలోని ఆస్తుల విలువ (ఏయూఎం) ఈ ఏడాది మార్చి నాటికి రూ. 54,52,297 కోట్లకు చేరింది. గత ఆర్థిక సంవత్సరానికి పాలసీదారులకు బోనస్ కోసం కంపెనీ రూ. 56,190.24 కోట్లు కేటాయించింది. అంతకు ముందు సంవత్సరంతో పోలిస్తే ఇది రూ. 3,234.37 కోట్లు ఎక్కువ.

# పాలమూరు– రంగారెడ్డి ప్రాజెక్టుకు పర్యావరణ అనుమతులివ్వండి: పొన్నం

న్యూఢిల్లీ, మే 27
పాలమూరు – రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్టుకు పర్యావరణ అనుమతులు ఇవ్వాలని కేంద్ర పర్యావరణ, అటవీశాఖ మంత్రి భూపేందర్ యాదవ్‌ను రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ కోరారు. ఈ మేరకు మంగళవారం ఢిల్లీలో కేంద్ర మంత్రిని ఆయన కార్యాలయంలో కలిసి విజ్ఞప్తి చేశారు. డీపీఆర్‌ను పరిశీలించి ప్రాజెక్టుకు అనుమతులు ఇవ్వాలని కోరారు. అదేవిధంగా రాష్ట్రానికి సంబంధించిన పలు పెండింగ్ అంశాలు, పర్యావరణ అనుమతులు, అటవీ భూముల క్లియరెన్స్, రోడ్డు విస్తరణ ప్రాజెక్టులపై కేంద్ర ప్రభుత్వం సహకరించాల్సిన అంశాలపై మాట్లాడారు. సిద్దిపేట జిల్లా అక్కన్నపేట మండలంలోని గౌరవెల్లి ప్రాజెక్టుకు అనుమతులు ఇవ్వాలని విన్నవించారు. మంత్రి వెంట తెలంగాణ అడ్వకేట్ ఆన్ రికార్డ్ (ఏవోఆర్) శ్రవణ్ కుమార్ ఉన్నారు.



# మందకృష్ణకు పద్మశ్రీ

తొలి విడతగా ఏప్రిల్ 28న నిర్వహించిన కార్యక్రమంలో డి.నాగేశ్వర్ రెడ్డి, సినీ నటుడు నందమూరి బాలకృష్ణ సహా 71 మంది పద్మ పురస్కారాలను అందుకున్నారు. మిగిలిన 68 మందికి మంగళవారం నిర్వహించిన రెండో విడత కార్యక్రమంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పురస్కారాలను అందజేశారు. ముగ్గురికి పద్మవిభూషణ్, తొమ్మిది మందికి పద్మభూషణ్, 56 మందికి పద్మశ్రీ ప్రదానం చేశారు. సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జేఎస్ ఖేహర్ పద్మవిభూషణ్, ప్రముఖ సినీ నటి, భరతనాట్య కళాకారిణి శోభన, కన్నడ సినీ నటుడు అనంతనాగ్, విశ్వహిందూ పరిషత్ మహిళా విభాగం దుర్గావాహిని వ్యవస్థాపక అధ్యక్షురాలు సాధ్వి రితంబర పద్మభూషణ్ అందుకున్నారు. ఈ అవార్డుల ప్రదానోత్సవంలో ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్, ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర మంత్రులు అమిత్ షా, బండి సంజయ్, అవార్డు గ్రహీతలు, వారి కుటుంబసభ్యులు పాల్గొన్నారు. కాగా, తెలంగాణకు చెందిన సామాజిక కార్యకర్త, రాజకీయ నాయకుడైన మందకృష్ణ మాదిగ తన అవిశ్రాంత పోరాటంతో ఎస్సీ ఉపవర్గీకరణను కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు ఆమోదించడంలో కీలకపాత్ర పోషించారని అవార్డుతోపాటు అందజేసిన ప్రశంసాపత్రంలో రాష్ట్రపతి భవన్ పేర్కొంది.

# ఆవిర్భావ దినోత్సవానికి ప్రభుత్వ సన్నాహాలు..

భరోసానిచ్చేలా రూపొందించిన "రాజీవ్ యువ వికాసం" పథకాన్ని కూడా అదే రోజు రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభించనున్నారు.

ఈ పథకం ద్వారా స్వయం ఉపాధి కల్పన కోసం ఈ ఏడాది రూ. 8,000 కోట్లను కేటాయించారు. జూన్ 2న ప్రతి నియోజకవర్గంలో లబ్ధిదారులకు సాంక్షన్ లెటర్లు పంపిణీ చేయనున్నారు. అక్టోబర్ 2నాటికి మొత్తం 5 లక్షల మంది యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడమే ఈ పథకం లక్ష్యం.

ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రులు, కలెక్టర్లు, సంక్షేమ కార్పొరేషన్ చైర్మన్లు సమన్వయంతో పని చేయాలని సూచించారు.

ఈ సమీక్ష సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు వెంనరేందర్ రెడ్డి, రాష్ట్ర సీఎస్ రామకృష్ణారావు, డీజీపీ జితేందర్ తదితర అధికారులు పాల్గొన్నారు.

# వైరా మాజీ ఎమ్మెల్యే మదన్‌లాల్ హఠాన్మరణం

మృగేందర్ లాల్, కూతురు మనీషా లక్ష్మి ఉన్నారు. కొడుకు మృగేందర్ లాల్, కోడలు శ్వేత ఐఎస్ అధికారులుగా తమిళనాడులోని కోయంబత్తూర్‌లో పని చేస్తున్నారు. ఖమ్మం జిల్లాలోని రఘునాథపాలెం మండలం ఈర్లపూడిలో 1963 మే మూడో తేదీన జన్మించిన మదన్‌లాల్.. 1983 నుంచి 85 వరకూ ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా పనిచేసి రాజీనామా చేశారు. 1995లో ఎంపీటీసీగా గెలుపొందినా. కొద్ది కాలానికే రాజీనామా చేసి ఈర్లపూడి సర్పంచ్‌గా 1996–2001, 2006– 2011 వరకూ కొనసాగారు. తెలంగాణ ఆవిర్భావం తర్వాత 2014లో సీపీఎం మద్దతుతో వైసీపీ అభ్యర్థిగా విజయం సాధించి.. తదనంతర పరిణామాల్లో బీఆర్ఎసలో చేరారు. 2018, 2023 ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థిగా పోటీ చేసి ఓడిపోయారు.

ముఖ్యమంత్రి సంతాపం

బానోత్ మదన్ లాల్ మృతి పట్ల సీఎం రేవంత్ రెడ్డి సంతాపం తెలిపారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడ్ని ప్రార్థించారు. మం త్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, కేంద్ర మాజీ మంత్రి– ఎంపీ రేణుకా చౌదరి, తదితరులు సంతాపం తెలిపారు

# హైదరాబాద్‌లో రుతురాగం.. ముందుగానే వచ్చేసిన నైరుతీ !

హైదరాబాద్, తెలంగాణ రాష్ట్రంలోకి నైరుతి రుతుపవనాలు ప్రవేశించాయి. అంచనా వేసిన సమయం కంటే ముందుగానే రుతుపవనాలు ప్రవేశించడంతో తెలంగాణ వ్యాప్తంగా విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. హైదరాబాద్ నగరాన్ని మంగళవారం రుతు పవనాలు తాకుతాయని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు.

దీంతో నగరంలో ఎప్పుడైనా భారీ వర్షం కురిసే అవకాశం ఉందని తెలంగాణ వెదర్ మ్యాన్ హెచ్చరికలు జారీచేసింది. సిటీలోని పలు ప్రాంతాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున నగర ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

పలు ప్రాంతాల్లో 40 నుంచి 60 మి.మీ. వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఉత్తర తెలంగాణ, దక్షిణ ఛత్తీస్‌గఢ్, దక్షిణ ఒడిశా మీదుగా ఉత్తరాంధ్ర తీరం వరకు సగటు సముద్రమట్టం నుంచి 3.1 నుంచి 5.8 కి.మీ మధ్యలో ఉపరితల ఆవర్తనం కొనసాగుతుందని తెలిపింది.

దీని ప్రభావంతో ఈరోజు (మంగళవారం) ఉత్తర బంగాళాఖాతంలో మరో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉన్నదని, 29లోగా బలపడే సూచనలు ఉన్నాయని పేర్కొన్నది. దీంతో 27,28, 29 తేదీల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని పేర్కొంది.

# 18 మంది నక్సల్స్ లొంగుబాటు

చర్ల, మే 27 : ఛత్తీస్‌గఢ్లోని సుకుమా జిల్లాలో 18 మంది మావోయిస్టులు మంగళవారం పోలీసుల ఎదుట లొంగిపోయారు. వీరిలో హిడ్మా నేతృత్వం వహించే పీఎల్‌జీఏ మొదటి బెటాలియన్‌కు చెందిన నలుగురు నక్సల్స్ ఉన్నట్లు సుకుమా ఎస్పీ కిరణ్ చవాన్ తెలిపారు. మిగతా వారిలో వివిధ దళాల సభ్యులు ఉన్నట్లు తెలిపారు. వీరందరిపై రూ. 39 లక్షల రివార్డు ఉన్నట్లు పేర్కొన్నారు. మరోవైపు.. మావోయిస్టులు ఆయుధాలను వదిలి, పోలీసుల ఎదుట లొంగిపోవాలంటూ బస్తర్ రీజియన్ ఐజీ సుందర్‌రాజ్ ఓ ప్రకటనను విడుదల చేశారు.



# తల్లాడ వాలీబాల్ క్లబ్ ఆధ్వర్యంలో పోలీస్ కానిస్టేబుల్ బాలాజీకి ఘన సన్మానం

**ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ తల్లాడ/ మే 27 (అక్షరంన్యూస్)**

ఇటీవల తెలంగాణ పోలీస్ కానిస్టేబుల్స్ బదిలీలో భాగంగా తల్లాడ పోలీస్ స్టేషన్ పరిధిలో విధులు నిర్వహిస్తున్నటువంటి బానోతు బాలాజీ ఖమ్మం ట్రాఫిక్ విభాగానికి బదిలీ అయిన విషయం తెలిసిందే.

తల్లాడ మండలంలో అన్ని వర్గాల ప్రజలకు విధి నిర్వహణలో అందుబాటులో ఉంటూ ఫ్రెండ్లీ పోలీసుగా పేరొందిన బాలాజీకి మంగళవారం స్థానిక వాలీబాల్ క్లబ్ నేతృత్వంలో క్లబ్ అధ్యక్షులు కృష్ణ అధ్యక్షతన గణ సన్మానం జరిగింది..ఈ సన్మాన కార్యక్రమంలో తల్లాడ వాలీబాల్ క్లబ్ ఫార్మేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు జివిఆర్,మరి కొంతమంది క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.ఈ సన్మాన కార్యక్రమాన్ని పురస్కరించుకొని క్లబ్ సభ్యులు బాలాజీకి పుష్ప గుచ్ఛం అందించి శాలువాతో ఘనంగా సన్మానించి సత్కరించారు, స్వీట్స్ పంచారు.అనంతరం వారు మాట్లాడుతూ తల్లాడ పోలీస్ స్టేషన్ లో ప్రజలకు మీరందించిన సేవలు అమోఘమని మంచి మనసున్న పోలీస్ గా

ప్రజల హృదయాలను గెలుసుకున్నారని విధి నిర్వహణలో భాగంగా మీరు మా దగ్గర నుండి బదిలీ అయ్యి వేరే ప్రాంతానికి వెళ్లడాన్ని మేము జీర్ణించుకో లేకపోతున్నామని, అయినా విధి ధర్మం పాటించాల్సిన బాధ్యత భారతీయ పౌరునిగా మనందరికీ,అదేవిధంగా బదిలీపై వెళ్తున్న బాలాజీకి ఉందని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తల్లాడ వాలీబాల్ క్లబ్ వ్యవస్థాపకులు జి.వి.ఆర్, క్లబ్ అధ్యక్షులు ధరావత్ కృష్ణ, సభ్యులు షేక్ మేహారాజ్,మొక్క సైదులు,ఉపేందర్,అద్దంకి రవి,పెరిక శ్రీను,తోట సంపత్,శ్రీకాంత్,తంబి యాసిన్ దాదా,సత్తి మార్చ్, అక్షయ్ భార్గవ్, బెల్లంకొండ కృష్ణయ్య ,నాగ పుల్లారావు, రాజు, శ్రీనివాసరావు రఫీ,

తదితరులు పాల్గొన్నారు..



## పెద్ద మునగాల మాత్స్యశాఖ సభ్యత్వాలను మహిళలకు అందజేసిన.. కాంగ్రెస్ జిల్లా నాయకులు పరికపల్లి శ్రీను



ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ మే 27 /వైరా (అక్షరంన్యూస్)

పెద్ద మునగాల మాత్స్యశాఖ సభ్యత్వాలు కాంగ్రెస్ జిల్లా నాయకులు పరికపల్లి శ్రీను అందజేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం మాత్స్య కారులకు అండగా ఉంటుందని మహిళా సభత్వాలు ఇచ్చి వారికీ లోన్ ల ఇచ్చే సదుపాయం ప్రభుత్వం కల్పించిందనిమా గ్రామంలో 18 మంది ముదిరాజ్ మహిళాకు సభత్వవాలు అందచేసామని ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్, మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సహకారంతో సభ్యత్యాలు వచ్చాయని వారికీ కృత్ణతలు తెలిపారు. ఈ కార్యక్రమం లో కోమాట్లగూడెం మత్యాసేక అధ్యక్డుడు పిట్టల వెంకటేశ్వర్లు

పిట్టల ఉస్సాన్ వెంకన్న స్వరాజ్యం రేణుక హ్యామావతి అనూష అనసూర్య రమాదేవి సౌందర్య స్వాతి తదితరులు పాల్గొన్నారు.

# మదన్ లాల్ మరణం బాధాకరం..

## డాక్టర్ కాపామురళీకృష్ణ



**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మే 27 /వైరా (అక్షరంన్యూస్)**

వైరా మాజీ శాసనసభ్యులు బి ఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ బానోతు మదన్ లాల్ మృతి పట్ల ఫాస్ట్ డిస్టిక్ గవర్నర్ డాక్టర్ కాపా మురళీకృష్ణ వైరా లయన్స్ క్లబ్బుల ప్రతినిధులు అధ్యక్షులు ప్రగాఢ సంతాపం తెలియజేశారుమదన్లాల్ అనేక సంవత్సరాలుగా ప్రజల పట్ల నిబద్ధతతో స్నేహ దృక్పథంతో పని చేశారని రాజకీయాల్లో ఆయన పనితీరు అందరికీ ఆదర్శంగా నిలిచిందని ఆయన నియోజవర్గ ప్రజలకు చేసిన సేవలు మరువలేనివని ఆయన మృతి పార్టీకి కార్యకర్తలకు తమ గిరిజన సమాజానికి తీరనిలోటని మురళీకృష్ణ అన్నారు వారి మరణం నియోజకవర్గ ప్రజలకు తీరనిలోటని వారి పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని వారి కుటుంబ సభ్యులకు ఆ భగవంతుడు మనోధైర్యం ఇవ్వాలని అన్నారు అనంతరం మదన్లాల్ పార్థివ దేహానికి నివాళులర్పించిన అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు వైరా లయన్స్ క్లబ్ ల అధ్యక్షులు చింతలపూడి వెంకటేశ్వరరావు తోటకూర శ్రీకాంత్ లగడపాటి ప్రభాకర్ రావు ఉంద్రు శ్యాంబాబు వనమా విశ్వేశ్వరరావు డాక్టర్ పెరుమాళ్ళ కృష్ణమూర్తి కట్టా కృష్ణార్జునరావ్ పులి కృష్ణ అర్జునరావు ఉయ్యూరు రామకృష్ణ ఐదో వార్డ్ మాజీ కౌన్సిలర్ మాదినేని సునీత లయన్స్ క్లబ్ సభ్యులు మాదినేని దుర్గాప్రసాద్ రంగా సత్యనారాయణ నల్లమోతు లక్ష్మీనారాయణ ఏపూరి రాజారావు అబ్బూరి రమేష్ పుప్పాల అనంతరామయ్య ఏడు నూతల బుచ్చి రామారావు మిట్టపల్లి సత్యంబాబు నూకల ప్రసాద్ రావు నూకల శ్రీనివాసరావు చింతోజు నాగేశ్వరరావు తదితరులు తమ ప్రగాఢ సంతాపం తెలియజేశారు.



## మాజీ ఎమ్మెల్యే బానోతు మదనలాల్ కినివాళులు అర్పించిన...మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ,రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర





**ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ మే 27 (అక్షరంన్యూస్)**

వైరా మాజీ శాసనసభ్యులు బానోతు మదనలాల్ మంగళవారం ఉదయం అనారోగ్యంతో మృతి చెందారు.ఖమ్మం కవిరాజ్ నగర్ వారి నివాసం నందు మదనలాల్ బౌతికకాయాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులు అర్పించిన మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ,

రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర .కుటుంబ సభ్యులను పరామర్శించి వారి ఆత్మకు శాంతి చేకూరాలని దేవుణ్ణి ప్రార్ధించారు.వీరితో మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు,మాజీ ఎమ్మెల్యే కొండబాల కోటేశ్వరరావు,మాజీ జడ్పి చైర్మన్ లింగాల కమలరాజు,మాజీ డిసిసిబి చైర్మన్ కూరాకుల నాగభూషణం, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ఆర్జెసి కృష్ణ,టేకులపల్లి సొసైటీ చైర్మన్ బీరెడ్డి నాఘచంద్రారెడ్డి,నగర అధ్యక్షుడు నాగరాజు,ఫ్లోర్ లీడర్ కర్నాటి కృష్ణ,మండల అధ్యక్షుడు వీరునాయక్కార్పొరేటర్లు,మాజీ ప్రజా ప్రతినిధులు నాయకులు పాల్గొన్నారు.

## కంచనపల్లి ఫ్యాక్స్ చైర్మన్ ను సన్మానించిన డీసీసీబి మాజీ వైస్ చైర్మన్ రాపోలు



**జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ )మే 27:**

కంచనపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం నూతన చైర్మన్గా ఎన్నికయిన అయితా జయరాములును వరంగల్ డీసీసీబి మాజీ వైస్ చైర్మన్ రాపోలు పుల్లయ్య మంగళవారం సన్మానించారు. ఈ సందర్భంగా రాపోలు పుల్లయ్య మాట్లాడుతూ మండలంలోని రైతులకు 50 సంవత్సరాలుగా పీఏసీఎస్ ఆధ్వర్యంలో పంటరు ణాలు, ఎరువులు, నాణ్యమైన విత్తనాలు అందిస్తూ పీఏసీఎస్ అందరి మన్ననలు పొందిందని, ప్రస్తుతం పీఏసీఎస్ భవనం శిథిలావస్థకు చేరుకుందని, నూతన భవన నిర్మాణంతో పాటు రైతులకు మరింత మెరుగైన సేవలు అందించడానికి నూతన చైర్మన్, సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. ఎమ్మెల్యే కడియం శ్రీహరి సహాయ సహకారాలతో పీఏసీఎస్ కు పూర్వ వైభవం తీసుకరావడానికి నూతన చైర్మన్ అంకిత భావంతో కృషి చేయాలని అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు రాపోలు రామ్మూర్తి, ఓరుగంటి మనోహర్, ముక్కెర ఐలయ్య, మాజీ ఎంపీటీసీ కారంపూరి వెంకటనర్సు, మేకల యాకస్వామి తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి సిఫారసుతో పేరుపల్లి వాసి అత్యవసర వైద్య చికిత్సకు రూ.2.50 లక్షల ఎల్ వోసీ పత్రం మంజూరు..



**ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ మే 27 (అక్షరంన్యూస్)**

ఖమ్మం:పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి సిఫారసుతో కారేపల్లి మండలం పేరుపల్లి గ్రామానికి చెందిన పల్లపు వెంకటేశ్వర్లు కీమోథెరపీ వైద్య చికిత్స కోసం ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎం ఆర్ఎఫ్) ద్వారా రూ.2.50 లక్షలకు ఎల్ వోసీ పత్రం రాష్ట్ర ప్రభుత్వం నుంచి మంజూరైంది. ఇటీవల కేన్సర్ బాధితుడి కుటుంబ సభ్యులు ఎంపీని కలిసి.. అత్యవసర వైద్య చికిత్స పొందేందుకు తమ వద్ద ఆర్థిక స్తోమత లేదని, ఆదుకోవాలని వేడుకోగా.. వెంటనే స్పందించిన ఎంపీ రఘురాం రెడ్డి ప్రత్యేక చొరవ చూపి హైదరాబాద్ లోని నిమ్స్ లో కీమోథెరపీ చికిత్స కోసం.. ఈ మేరకు రూ.2,50,000లను మంజూరు చేయించారు. కాగా.. మంగళవారం హైదరాబాద్ లోని తన నివాసంలో బాధితుడి కుటుంబ సభ్యులకు ఎల్ వోసీ మంజూరు పత్రాన్ని అందజేశారు. చికిత్స విజయవంతం కావాలని, త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

ఈ సందర్భంగా.. పేరుపల్లికి చెందిన పల్లపు వెంకటేశ్వర్లు, అతడి కుటుంబ సభ్యులుఖమ్మం పార్లమెంట్ సభ్యులు రఘురాం రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు

## తన సొంత డబ్బులతో డ్రైనేజ్ సమస్యను తీర్చిన కాంగ్రెస్ నాయకుడు

**రాజన్న సిరిసిల్ల/ జిల్లా స్టాపర్/ మే 27 (అక్షరం న్యూస్):**

సిరిసిల్ల పట్టణం ఒకటవ వార్డు రగుడు సమీపం లోని డబుల్ బెడ్ రూమ్ ల వద్ద డ్రైనేజ్ సమస్య ఉందని డబుల్ బెడ్ రూమ్ లోని ఇండ్ల కుటుంబాలు కాంగ్రెస్ పార్టీ నాయకుడు ఉమెన్ రైట్స్ జిల్లా కన్వీనర్ బూర యాదగిరికి తెలుపగా జెసిబి తోని తన సొంత ఖర్చులతో డ్రైనేజీ సమస్య తీర్చారని మరియు మంచి నీటి పైప్ లైన్ డ్యామేజ్ కాగా మున్సిపల్ కమిషనర్ కు సమాచారం ఇచ్చి మంచినీటి పైపులైను వేయించారని డబుల్ బెడ్ రూమ్ లోని కుటుంబాలు ఆనందం వ్యక్తం చేశారు. సిరిసిల్ల పట్టణ ప్రజలకు ఏ సమస్య వచ్చినా ముందుండి ప్రభుత్వ అధికారుల దృష్టికి తీసుకువెళ్లి సమస్య పరిష్కరించే వారని మరియు ఆపదలో ఉన్నవారికి రక్తదానం కూడా చేశారని కొనియాడారు.



## నేడు కల్వరి టెంపుల్ లో బ్రదర్ డా" సతీష్ కుమార్ వాక్యం ఉపదేశం...


### అందరూ ఆహ్వానితులే

ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మే 27( అక్షరంన్యూస్)

ఖమ్మం ఎదులాపురం మున్సిపాలిటీ పరిధిలో ఉన్నటువంటి నాయుడు పేట సర్కిల్ దగ్గర మద్ది యల్లారెడ్డి పంక్షన్ హాలో కల్వరి టెంపుల్ వారు నిర్వహించు ప్రత్యేక ప్రార్థన సదస్సు మే 28 బుధవారం సాయంత్రం 06 గంటలకు ప్రత్యేక ప్రార్థన సదస్సు నిర్వహించబడుతుంది

బ్రదర్ డా.పి సతీష్ కుమార్ చే సందేశం

అందిస్తారని తెలిపారు. రోగుల కొరకు ప్రత్యేకంగా పారర్ధన లు మీరు కలిగియున్న సమస్యల కొరకు ప్రార్ధన చేయుచున్నారు.ఈ పారర్ధనకు అందరూ ఆహ్వానితులే అందరూ పాల్గొని దైవా దీవెనలు పొందాలని కోరుతున్నారు.




## కడప లో జరిగే తెలుగుదేశం మహానాడు కార్యక్రమం కి బయలుదేరి వెళ్లిన .. తల్లాడ తెలుగు దేశం పార్టీ మండల నాయకులు

**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మే 27 /తల్లాడ (అక్షరంన్యూస్)**

తల్లాడ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర%శీ% కడప లో జరిగే 2025 మహానాడు 27,28,29 మూడు రోజుల కార్యక్రమం కి ఖమ్మం జిల్లా తల్లాడ మండల టీడీపీ మండల నాయకులు మంగళవారం ఈరోజు బయలుదేరి వెళ్లారు.ఈ కార్యక్రమం లో టీడీపీ మండల నాయకులు కూచిపూడి. వెంకటేశ్వరరావు, దూపాటి.భద్ర రాజు, మొక్క.క్రిష్ణర్జున్ దుగ్గినేని. వెంకటేశ్వర్లు, నున్నా. రామారావు, గోడ్ల. వెంకట రత్న%శీ%, గొడ్ల. రవి,తదితరులు పాల్గొన్నారు.



## వైరా మాజీ ఎమ్మెల్యే బానోతు మదన్ లాల్ గుండెపోటుతో మృతి...

**ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ మే 27 /వైరా (అక్షరంన్యూస్)**

ఖమ్మం జిల్లా రఘునాథపాలెం మండలం ఈర్లపూడి గ్రామానికి చెందిన బానోత్ మదన్ లాల్ ,గోపాల్ నాయక్ లక్ష్మీ రంగమ్మ దంపతుల మూడో కుమారుడు .మదన్ లాల్ భార్య మంజుల, కొడుకు మృగేందర్ లాల్ ,కూతురు మనిషా లక్ష్మి ఉన్నారు, మురుగేందర్ లాల్ కు ఐఏఎస్ శ్వేతతో వివాహం అయింది. ప్రస్తుతం వారు కోయంబత్తూర్ లో జీఎస్టీ కమిషనర్ గా కుమారుడు మృగేందర్ లాల్ , జాయింట్ కలెక్టర్ గా కోడలు శ్వేతా విధులు నిర్వహిస్తున్నారు .కూతురు మనీషా లక్ష్మి కి అశోక్ తో వివాహం అయింది. అశోక్ నాగపూర్ లో సింగరేణి లో ఉద్యోగం చేస్తున్నాడు.

1983 నుండి 1985 వరకు ఉపాధ్యాయుడిగా కామేపల్లి మండలం ఆబ్బాస్ గ్రామంలో పనిచేశాడు, తర్వాత ఉపాధ్యాయునికి ఉద్యోగానికి రిజైన్ చేశాడు ,1989లో స్టేట్లో ఫస్ట్ ర్యాంకు సాధించి ఎస్సై గా సెలెక్ట్ అయ్యాడు. పిడిఎస్ లో పనిచేసిన సమయంలో ఉన్న కేసుల వలన ఉద్యోగానికి పోకుండా వదులుకున్నాడు

మదన్ లాల్ రాజకీయ ప్రస్తావం

1995 ఎంపీటీసీగా గెలిచిన మదన్లాల్ రిజైన్ చేసి 1996 నుండి 2001 వరకు సర్పంచ్ గా ఉన్నారు.2001నుండి 2007 వరకు బార్య మంజుల సర్పంచ్ గా ఉన్నారు.2007 నుంచి 2011 మదన్ లాల్ సర్పంచ్ గా ఉన్నారు.2009 లో ఇండిపెండెంట్ అభ్యర్థిగా పోటీ చేశాడు 2014లో వైసీపీ తరఫున వైరా ఎమ్మెల్యేగా గెలిచిన మదన్లాల్ టిఆర్ఎస్ లో చేరారు 2018 వరకు ఎమ్మెల్యేగా కొనసాగారు తర్వాత జరిగిన శాసనసభ ఎన్నికల్లో ఓడిపోయారు మదన్లాల్ వైరా నియోజకవర్గ బిఆర్ఎస్ ఇన్చార్జిగా ఉన్నారు. విద్యార్థి దశలో పిడిఎఫ్సిలో చురుకైన నాయకత్వంతో మదన్లాల్ పనిచేశాడు

# పదవ తరగతి సప్లమెంటరీ పరీక్షలు బాగా రాసి ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణులు కావాలి





## ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్

**పాల్వంచ మే 27 (అక్షరం న్యూస్)**

పదవ తరగతిలో ఫెయిల్ అయిన గిరిజన విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని వేసవి సెలవులు వినియోగించుకోకుండా మీకోసం పాటుపడుతున్న ఉపాధ్యాయుల నమ్మకాన్ని వమ్ము చేయకుండా తప్పనిసరిగా సప్లమెంటరీ పరీక్షలు బాగా రాసి ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణులు కావాలని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు. మంగళవారం పాల్వంచలోని గిరిజన సంక్షేమ శాఖ బాలుర ఆశ్రమ పాఠశాలలో గిరిజన విద్యార్థులకు పదవ తరగతి సప్లిమెంట్ పరీక్షలకు నిర్వహిస్తున్న శిక్షణ తరగతులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు కొన్ని సూచనలు ఇస్తూ క్రీడలలో పాల్గొన్నప్పుడు గెలుపు ఓటములు సహజమని ఓడిపోయినంత మాత్రాన నిరుత్సాహపడకుండా గెలుపు కోసం శతవిధాలా ప్రయత్నించాలని ఆ విధంగానే పదవ తరగతిలో ఫెయిల్ అయినంత మాత్రాన నిరుత్సాహ పడకుండా ఉపాధ్యాయులు బోధిస్తున్న పాఠ్యాంశాలను శ్రద్ధతో విని పరీక్షలు బాగా రాసి ఉత్తీర్ణులు కావాలని అన్నారు. ఏ సబ్జెక్టులో ఫెయిల్ అయ్యారో వాటికి సంబంధించిన సబ్జెక్ట్ టీచర్లను అడిగి సందేహాలను నివృత్తి చేసుకోవాలని, ఫెయిల్ అయిపోయామని ఆలోచన మనసులో పెట్టుకోకుండా ప్రతిరోజు క్రమం తప్పకుండా క్లాసులకు అటెండ్ అయ్యి ఉపాధ్యాయుల బోధిస్తున్న తీరును పరిశీలించి పరీక్షల తేదీ నాటికి పరీక్షలు కాన్ఫిడెన్స్ గా రాస్తామని దృక్పథంతో సన్నద్ధం కావాలని అన్నారు.

సప్లమెంటరీ పరీక్షలకు విద్యార్థులకు బోధిస్తున్న తరగతులను ఆయన పరిశీలించి విద్యార్థులు ఏ సబ్జెక్టులలో ఫెయిల్ అయినారో ఆ సబ్జెక్టులకు సంబంధించిన పూర్తి ఇతివృత్తాలను అంశాలను విద్యార్థులు పూర్తిస్థాయిలో సన్నద్ధం అయ్యేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని సూచించారు. అనంతరం పాఠశాల పరిసరాలను పరిశీలించి, జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో నిర్మాణం చేపట్టిన టాయిలెట్, మరుగుదొడ్లు కరెంటు కనెక్షన్లను ఆయన పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్ , పాఠశాల హెచ్ఎం బద్రు, వార్డెన్ ప్రమోద్, తెలుగు ఇంగ్లీష్ గణితం, సామాన్య, సాంఘిక శాస్త్రం సంబంధించిన సబ్జెక్టు టీచర్లు పాల్గొన్నారు.

# రెండు రోజుల్లో రాజీవ్ యువ వికాసం దరఖాస్తుల పరిశీలన పూర్తి చేయాలి

## జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్

**భద్రాద్రి కొత్తగూడెం మే 27 (అక్షరం న్యూస్)**

రెండు రోజుల్లో రాజీవ్ యువ వికాసం దరఖాస్తుల పరిశీలన పూర్తిచేయాలని అధికారులను జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఆదేశించారు. మంగళవారం రాజీవ్ యువ వికాసం దరఖాస్తుల పరిశీలన, ఇంకుడు గుంతల నిర్మాణం మరియు బయోచార్ ఎరువుల తయారీ పై రైతులకు అవగాహన తదితర అంశాలపై సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ టెలి కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాజీవ్ యువ వికాసం దరఖాస్తుల పరిశీలన వేగవంతం చేయాలన్నారు. గ్రామ, మండల మరియు జిల్లాస్థాయిలో 50,000 నుండి నాలుగు లక్షల రుణ సహాయం వరకు వచ్చిన దరఖాస్తుల వివరాలు స్థానిక ప్రజాప్రతినిధుల సూచనలతో అర్హుల జాబితా రూపొందించాలన్నారు. రానున్న రెండు రోజుల్లో దరఖాస్తుల పరిశీలన పూర్తి చేసి త్వరితగతిన అర్హుల జాబి తా రూపొందించాలన్నారు. ఇంకా ఎక్కడైతే ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుల పరిశీలన మిగిలి ఉన్నాయో వాటిని కూడా త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.

జల్ సంచాయ్ జన్ భాగీ దారి కార్యక్రమంలో భాగంగా జిల్లావ్యాప్తంగా పెద్ద ఎత్తున ఇంకుడు గుంతల నిర్మాణాలు చేపట్టామన్నారు. అదేవిధంగా ఇంకా ప్రతి రైతు వ్యవసాయ క్షేత్రంలో ఫామ్ పౌండ్ నిర్మాణాలు చేపట్టే విధంగా రైతులకు అవగాహన కల్పించాలన్నారు. రానున్న వర్షాకాలంలో ఒక్క చుక్క వర్షపు నీరు కూడా వృధాగా పోకుండా ఒడిసిపట్టే విధంగా ఇంకుడు గుంతల నిర్మాణాలు, ఫామ్ పౌండ్స్ నిర్మాణాలు చేపట్టాలన్నారు. దీని ద్వారా భూగర్భ జలాలు అభివృద్ధి చెందుతాయని భవిష్యత్ తరాలకు నీటి ఎద్దడి లేకుండా ఉంటుందని అవగాహన కల్పించాలన్నారు. నిర్మించిన ప్రతి ఇంకుడు గుంత చుట్టూ జూన్ నెలలో ప్లాంటేషన్ చేపట్టాలన్నారు. ఇంకుడు గుంతలు చెట్టు గానుగ, మందారం వంటి మొక్కలను విస్తృతంగా నాటాలని అధికారులను ఆదేశించారు. అధికారులు రైతులకు బయోచార్ తయారీ మరియు ఉపయోగాల పట్ల అవగాహన కల్పించాలన్నారు. బయో చార్ తయారీ కోసం గుంత త్రవ్వి దానిలో చెక్క, ఆకులు వంటివి కాల్చడం ద్వారా మంచి నాణ్యమైన బొగ్గు భవిస్తుందని వాటిని ఆవు మూత్రం మరియు పేడలో రెండు నెలలపాటు ఉంచితే మంచి ఎరువు తయారవుతుందని దీని ద్వారా భూమి




సారవంతం అవ్వడమే కాకుండా ఎటువంటి రసాయనిక పదార్థాలు లేకుండా అధిక దిగుబడి సాధించవచ్చు అన్నారు. మండల, పంచాయతీ అధికారులు తమ పరిధిలోని ఓపెన్ ప్లాట్లలో ఉన్న చెట్లు తొలగించి జామాయిల్ మొక్కలు నాటాలి అన్నారు దీని ద్వారా, మరుగు మరియు పారిశుద్ధ్య కార్మికుల శ్రమ తగ్గుతుందన్నారు. అదేవిధంగా బహిరంగ ప్రదేశాలలో ఉన్న పడిపోయిన చెట్లను ఉపయోగించి బయోచార్ పద్ధతి ద్వారా ఎరువులు తయారు చేస్తే రైతులు వారి వద్దకే వచ్చి నిర్ణీత రుసుం చెల్లించి ఎరువు ను కొనుగోలు చేస్తారని దీని ద్వారా అందరికీ ఉపయోగం చేకూరుతుందన్నారు.

# గిరిజన మహిళా సమాఖ్యల ద్వారా ఇసుక ర్యాంపుల ఏర్పాటుకు చర్యలు

## మైనింగ్ శాఖ ఎండి భవేష్ మిశ్రా

**భద్రాద్రి కొత్తగూడెం మే 27 (అక్షరం న్యూస్)**

జిల్లాలో పీసా యాక్ట్ ప్రకారం మహిళా సమాఖ్య ల ద్వారా ఇసుక ర్యాంపుల ఏర్పాటు మరియు నిర్వహణకు అన్ని చర్యలు చేపట్టాలని మైనింగ్ శాఖ ఎండి భవిష్య మిశ్రా అన్నారు. మంగళవారం ఐడిఓసి కార్యాలయం సమావేశం మందిరంలో గిరిజన సమైక్యల ద్వారా ఇసుక ర్యాపుల ఏర్పాటు నిర్వహణ కు తీసుకోవలసిన చర్యల పై జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, భద్రాచలం ఐ టిడిఏ పి. ఓ రాహుల్ మరియు ములుగు ఐటీడీఏ పీవో చిత్ర మిశ్ర తో కలిసి టిజీ ఎండిసి, ఐటిడిఏ మైనింగ్ శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో భాగంగా ముందుగా జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ జిల్లాలో ఉన్నటువంటి ఇసుక ర్యాంపుల వివరాలు ప్రస్తుతం ఇసుక రాంపుల నిర్వహణలో చేపడుతున్న పద్ధతులపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా మైనింగ్ శాఖ ఎండికి వివరించారు. అనంతరం మైనింగ్ శాఖ ఎండి భవేష్ మిశ్రా మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతాల్లో గిరిజన సొసైటీల ద్వారా ఇసుక ర్యాంపుల నిర్వహణ చేపట్టడం ద్వారా గిరిజన కుటుంబాలు ఆర్థికంగా అభివృద్ధి చెంది వారి జీవ నోపాధి పెంపొందించుకోవడానికి ఎంతగానో తోడ్పడుతుందన్నారు. గిరిజన మహిళా సంఘాల ద్వారా ఇసుక ర్యాంపుల నిర్వహణ కు ఐటిడిఎ ద్వారా అవసరమైన వాహనాలు మరియు యంత్ర పరికరాలు సమకూర్చడం జరుగుతుందన్నారు. దీని ద్వారా గిరిజన మహిళా సమాఖ్యలకు మూడు రెట్ల అధిక ఆదాయం సమకూర్తుందన్నారు. ఇసుక ర్యాంపుల నిర్వహణకు ఏజెన్సీ ప్రాంతమైన గిరిజనులకు ఐటీడీఏ మరియు మైనింగ్ శాఖ అధికారులు సరైన అవగాహన కల్పించాలన్నారు. ఏర్పాటు చేసే ప్రతి ఇసుక రాంపులలో మహిళా సమాఖ్యలకు తోడ్పాటున అందించే విధంగా ఐటిడిఏ నుండి ఒక అధికారి అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 8 మరియు ములుగు జిల్లాలో మూడు ఇసుక ర్యాంపులు ఏర్పాటుకు అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు. ములుగు మరియు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో రెండు వారాల్లో ఇసుక ర్యాంపులకు ఏర్పాటుకు ఉత్సాహవంతులైన మహిళా సమాఖ్య సభ్యులను గుర్తించాలన్నారు. ముందుగా ప్రయోగాత్మకంగా ములుగు మరియు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో ఒక ఇసుక ర్యాంపును ప్రారంభించే విధంగా వారికి శిక్షణ అందించాలని సూచించారు. గిరిజన మహిళలు సమర్థవంతంగా ఇసుక ర్యాంపుల నిర్వహణ చేయడానికి అన్ని విధాల ప్రోత్సాహకాలు అందిస్తామన్నారు. సమావేశంలో కొత్తగూడెం ఆర్డీవో మధు, భద్రాచలం ఆర్డీవో దామోదర్ రావు, స్పెషల్ ఆఫీసర్ అశోక్ కుమార్, తెలంగాణ ఖనిజాభివృద్ధి సంస్థ ప్రాజెక్టు మేనేజర్ శంకర్ నాయక్, ఏడి మైన్స్ దినేష్ కుమార్ సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి




## జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్

**భద్రాద్రి కొత్తగూడెం మే 27 (అక్షరం న్యూస్)**

వర్షాకాలంతో వచ్చే సీజనల్ వ్యాధులను నియంత్రణకు అన్ని ముందస్తు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అధికారులను ఆదేశించారు.మంగళవారం ఐ డి ఓ సి కార్యాలయం సమావేశ మందిరంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, వైద్య శాఖ అధికారుల తో జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భాగంగా వైద్యశాఖ అధికారులు జిల్లాలో సీజనల్ వ్యాధులు నియంత్రణకు చేపడుతున్న చర్యలు, తీసుకుంటున్న జాగ్రత్తలు గురించి కలెక్టర్ కు వివరించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ వానకాలంలో మలేరియా, పైలేరియా, మెదడు వాపు, డెంగీ, చికెన్ గున్యా, టైఫాయిడ్, డయేరియా, అతిసార వంటి వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని అన్నారు. పరసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడంతో వ్యాధులను అరికట్టవచ్చని తెలిపారు. వర్షపు నీటిని నిల్వ ఉంచకుండా ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని సూచించారు.నీరు ఎక్కువగా నిల్వ ఉన్న ప్రాంతాల్లో మలేరియా వ్యాధిని వ్యాప్తి చెందించే దోమలు పెరుగుతాయని, నీరు నిల్వ ఉండకుండా చూడాలని అన్నారు. అపరిశుభ్రత దృశ్య సీజనల్ వ్యాధులు వచ్చే అవకాశం లేకుండా, ప్రతి డ్రైన్ ను శుభ్రంగా ఉంచడం, ప్లాస్టిక్ ను తొలగించడం, బ్లీచింగ్, ఫాగింగ్ చేయడం చేయాలన్నారు. ప్రతి శుక్రవారం డ్రై డేను పాటించి శుభ్రం చేయడంతో వ్యాధులను అరికట్టవచ్చని తెలిపారు. శుభ్రమైన ఆహారాన్ని తినాలని, ఆకు కూరలు, కూరగాయలు వండే ముందు శుభ్రంగా కడగాలని, ఉడికించిన ఆహారాన్ని తినాలని ప్రజలకు అవగాహన కల్పించాలి. ఫీవర్ సర్వే, చేయాలని వైద్య శిబిరాల నిర్వహణ చేయాలని ఆయన తెలిపారు. అన్ని ఆసుపత్రులలో వ్యాధి నిర్ధారణ కిట్లు మరియు మందులు అందుబాటులో ఉంచాలి అని ఆదేశించారు. జిల్లా వ్యాప్తంగా వున్న అన్ని పాఠశాలలో విద్యార్థులకు వైద్యులు వైద్య పరీక్షలు నిర్వహించి, నిర్వహించిన పరీక్షల వివరాలు రిజిస్టర్ లో నమోదు చెయ్యాలి.అశ్వస్తకు గురి అయిన విద్యార్థులకు తగిన వైద్యం అందించాలి. వసతి గృహాలలో కిచెన్ షెడ్ లు మరియు పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలి. పరిశుభ్రత, సీజనల్ వ్యాధుల నియంత్రణపై వాట్సాప్ సందేశాలు గ్రూపుల్లో పోస్ట్ చేయడం ద్వారా ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తగు చర్యలు సూచించారు.ఎక్కడైతే నీరు నిల్వలు ఉంటాయో అక్కడ ఇంకుడు గుంతలు నిర్మాణాలు మరియు అజోళ్ల పెంపకం చేపట్టాలి. ఈ కార్యక్రమంలో టీడీ ట్రైబల్ వెలఫైర్ మణెమ్మ, జిల్లా వైద్యశాఖ అధికారి భాస్కర్ నాయక్,డీసీ హెచ్ ఓ రవిబాబు,జిల్లా విద్య శాఖ అధికారి వెంకటేశ్వర చారి,జిల్లా మలేరియా అధికారి స్పందన, జిల్లా పంచాయతీ అధికారి చంద్రమౌళి, బీసీ సంక్షేమ అధికారి ఇందిరా, పాల్వంచ మునిసిపల్ కమిషనర్ సుజాత, మిషన్ భగీదరా ఈ ఈ లు తిరుమలేష్, నళిని, జిల్లా అదనపు వైద్యశాఖ అధికారి జయలక్ష్మి మరియు జిల్లా అధికారులు, జిల్లా వైద్య శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# తీర్ధ యాత్రలకు వెళ్ళే వారికి రైల్వే శాఖ ప్రత్యేక రైళ్లు

## ఐఆర్ సిటిసి టూరిజం జాయింట్ జనరల్ మేనేజర్ డిఎస్ జిపి కిషోర్



**ఖమ్మం మే 27 (అక్షరం న్యూస్)**



తీర్ధ యాత్రలకు వెళ్ళే వారికోసం రైల్వే శాఖ ప్రత్యేక రైళ్లను అందుబాటులోకి తీసుకొచ్చింది. తెలుగు రాష్ట్రాల ప్రజల కోసం జూన్ 14 వ తేదీ నుండి జూలై 13వ తేదీ వరకు రెండు ప్యాకేజీలుగా ప్రత్యేక రైళ్లను హైదరాబాద్ నుండి ప్రారంభిస్తున్నట్లు ఐఆర్ సిటిసి టూరిజం జాయింట్ జనరల్ మేనేజర్ డిఎస్ జిపి కిషోర్ ఒక ప్రకటనలో తెలిపారు. యాత్రకి సంబందించిన వివరాలు వెల్లడించారు.ప్యాకేజీ 1: (గంగా రామాయణ పుణ్య క్షేత్ర యాత్ర- ఎస్ సిజడ్ బిజి 44)

ఈ యాత్రలో (కాశీ)వారణాసి / అయోధ్య / నైమిశారణ్య / ప్రయాగరాజ్ / శృంగవర్పూర్ ప్రాంతాలు దర్శించవచ్చు. ఈ యాత్ర జూన్ 14 వ తేదీన ప్రారంభమై 22 వ తేదీ వరకు ఉంట్టుంది. దీనికి ఒక్కొకరికి సాధారణ టికెట్టు ధర 16200, 3 ఏసీ ధర 26500, 2 ఏసీ ధర 35000 ఉంటుంది. . ఈ యాత్ర సికింద్రాబాద్ ,భువనగిరి, జనగాం, కాజీపేట, వరంగల్, మహబూబాద్, డోర్నకల్, ఖమ్మం, మధిర, విజయవాడ, ఏలూరు రాజమండ్రి, సామర్లకోట, తుని, దువ్వాడ, పెందుర్తి ,విజయనగరం,పలాస,బరంపూర్,భువనేశ్వర్.మీదుగా వెళ్తుంది. ప్యాకేజీ 2: (ఐదు జ్యోతిర్లింగ యాత్ర %-% ఎస్ సిజడ్ బిజి 43): ఉజ్జయిని (మహాకాళేశ్వర్ %-% ఓంకారేశ్వర్) %-% త్రయంబకేశ్వర్ - భీమశంకర్ %-% ఘృష్ణేశ్వర్). ఈ యాత్రలో మహాకాళేశ్వర్ / ఓంకారేశ్వర్ / త్రయంబకేశ్వర్ / భీంశంకర్ / ఘృష్ణేశ్వర్ / ఎల్లోరా / మోవ్/ నాగ్పూర్ ప్రాంతాలు సందర్శించవచ్చు. ఈ యాత్ర జూలై 05 వ తేదీన ప్రారంభమై 13 వ తేదీ వరకు ఉంట్టుంది. దీనికి ఒక్కొకరికి సాధారణ టికెట్టు ధర 14700, 3 ఏసీ ధర 22900, 2 ఏసీ ధర 29900 ఉంటుంది. ఈ యాత్ర సికింద్రాబాద్ కామారెడ్డి నిజామాబాద్ ధర్మాబాద్ నాందేడ్ ముధ?డ్ మరియు పూర్ణ మీదుగా వెళ్తుంది. సౌకర్యాలు: రైలు, బస్సు, హెూటల్, అన్ని భోజనాలు (ఉదయం అల్పాహారం, భోజనం మరియు రాత్రి భోజనం), వాటర్ బాటిల్ మరియు టూర్ ఎస్కాట్ సేవలతో సందర్శనా స్థలాలు, (అదనపు ఖర్చు లేదు), ప్రయాణ బీమా, ఇన్సూరెన్స్ అలాగే రైల్వే స్టేషన్ నుండి దేవాలయాలకు ప్రయాణం పూర్తిగ ఉచితం. ప్రతి రైలు లో 718 మంది ప్రయాణికులు ఉంటారు. ప్రతి 70 మందికి ఇద్దరు కోర్డినెటర్లు అందుబాటులో ఉండి అన్ని సావకార్యాలు సమకురుస్తారు. కోచ్ కి ఒక సెక్యూరిటీ గార్డ్ అలాగే రైలు లో సీసీ కెమెరాలతో కూడిన భద్రత ఉంటుందని తెలియజేశారు. టికెట్ బుక్ చేసుకోవాలి అనుకునే వారు వివరాలకు 9701360701,9281030712,9281495845,9281030749,9281030750 లకు సంప్రదించాలని మరిన్ని వివరణలకు %ఠఠఠ.ఱతీఛ్ఞ్శీబతీఱంఎ.ఛశీఎ% వెబ్ సైట్ ని సంప్రదించాలని ఐఆర్సిటిసి - టూరిజం జాయింట్ జనరల్ మేనేజర్ డి.ఎస్.జి.పి కిషోర్ తెలిపారు.

# ప్రాధాన్యత కార్యక్రమాల అమలులో కలెక్టర్‌లు కీలక పాత్ర పోషించాలి

**.... సీఎం రేవంత్ రెడ్డి పేదలకు చుట్టంలా భూ భారతి చట్టం పని చేస్తుంది**

**మండలాల్లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కోసం ధరల నియంత్రణ కమిటీ ఏర్పాటు**

**ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు టోకెన్ ద్వారా ఉచిత ఇసుక సరఫరా**

**అకాల వర్షాలకు నష్టపోయిన రైతులకు ఎకరానికి 10 వేల రూపాయల పరిహారం**

**వానాకాలం ముందస్తు సాగు రైతులను సన్నద్ధం చేయాలి**

**వానాకాలం పంట సాగుకు ఎరువులు, విత్తనాల కొరత రాకుండా చర్యలు**

**అకాల వర్షాలతో పంట నష్టపోయిన రైతులకు ఎకరానికి 10000 రూపాయల పరిహారం**

**ఇందిరమ్మ ఇళ్లు, భూ భారతి, ధాన్యం కొనుగోలు, వ్యవసాయ శాఖ పై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన సీఎం**




**పెద్దపల్లి, ప్రతినిధి మే-27 అక్షరం న్యూస్**

ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాల అమలులో జిల్లా కలెక్టర్లు కీలకపాత్ర పోషించాలని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. మంగళవారం ఇందిరమ్మ ఇళ్లు, భూ భారతి, ధాన్యం కొనుగోలు, వ్యవసాయ శాఖ వంటి పలు అంశాల పై సీఎం రేవంత్ రెడ్డి, రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు, రాష్ట్ర రెవెన్యూ హౌసింగ్ శాఖ మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.రామ కృష్ణా రావు హైదరాబాద్ లోని ముఖ్యమంత్రి కార్యాలయం నుంచి అన్ని జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ డి.వేణు సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి పాల్గొన్నారు. లిసీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ,లి గతం కంటే దాదాపు 22 లక్షల మెట్రిక్ టన్నులు అధికంగా ధాన్యాన్ని పౌరసరఫరాల శాఖ తక్కువ సమయంలో కొనుగోలు పూర్తి చేయడానికి ముఖ్యమంత్రి అభినందించారు. 90 శాతం పైగా రైతులు ధాన్యాన్ని విక్రయించి సంతోషంగా ఉన్నప్పటికీ తెలంగాణ రాష్ట్రానికి రుతు పవనాలు ముందుగా వచ్చిన కారణంగా కల్లాల వద్ద ధాన్యం తడిసిపోవడంతో కొంత మంది రైతులు ఇబ్బందుల్లో ఉన్నట్లు ప్రభుత్వం దృష్టికి వచ్చిందని అన్నారు.

గతంలో ఎన్నడూ లేని విధంగా ప్రజా ప్రభుత్వం ధాన్యం కొనుగోలు చేసిన ధాన్యానికి రైతులకు 48 గంటల్లో చెల్లింపులు పూర్తి చేశామని అన్నారు. 10 లక్షల 50 వేల మంది రైతుల దగ్గర్నుంచి 64 లక్షల మెట్రిక్ టన్నుల పైగా మద్దతు ధరకు ధాన్యం కొనుగోలు చేశామని, ప్రభుత్వం చేసిన మంచి పనిని చెప్పుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు.

ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం మెరుగ్గా పనిచేస్తున్నప్పటికీ అసత్య ప్రచారాలు బలంగా జరుగుతున్నాయని, వీటిని తిప్పికోట్టాల్సిన అవసరం మనందరి పై ఉందని అన్నారు. జిల్లాలో వచ్చే వ్యతిరేక వార్తలలో సత్యాలను ప్రజలకు చెప్పాల్సిన బాధ్యత జిల్లా కలెక్టర్ల పై ఉందని అన్నారు. గత 3 సంవత్సరాల ధాన్యం కొనుగోలు వివరాల తో కలెక్టర్ రెగ్యులర్ గా సర్క్యులేట్ చేయాలని సీఎం ఆదేశించారు.జిల్లాలో ఉన్న రైస్ మిల్లులను కలెక్టర్లు నిరంతరం పర్యవేక్షించాలని, ఎక్కడైనా రైతులకు అన్యాయం చేయాలని మిల్లర్లు చూస్తే వెంటనే యాక్షన్ తీసుకోవాలని సీఎం సూచించారు. అకాల వర్షాల కారణంగా నష్టపోయిన రైతులకు ఎకరానికి 10 వేల పరిహారం అందించేందుకు నివేదిక తయారు చేసి ప్రతిపాదనలు పంపాలని ముఖ్యమంత్రి తెలిపారు. వర్షాలు ముందుగా రావడం వల్ల వ్యవసాయ శాఖ తన ప్రణాళిక లలో మార్పులు చేసుకోవాలని, రైతులకు అవసరమైన విత్తనాలు, యూరియా అందుబాటులో ఉండాలని అన్నారు. విత్తనాల, ఎరువులు అక్రమ స్టాక్ ఉంటే కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. నకిలి విత్తనాల అమ్మే వారి పై పీడీ యాక్ట్ నమోదు చేయాలని అన్నారు.

భూ భారతి చట్టం ముందస్తుగా 4 పైలెట్ మండలాలను ఎంపిక చేసుకున్నామని, అనంతరం ప్రతి జిల్లాలో ఒక మండలానికి పైలట్ గా ఎంపిక చేసుకొని రెవెన్యూ సదస్సులు నిర్వహించామని, ప్రజల నుండి వచ్చిన భూ సమస్యల దరఖాస్తులను పరిష్కరించాలని సీఎం తెలిపారు. గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన ధరణి వ్యవస్థ ప్రజలను భూతం లా పీడించిందని, భూ భారతి చట్టం పేదలకు చుట్టంలా పని చేస్తుందని సీఎం తెలిపారు. పైలెట్ మండలాలో వచ్చిన అనుభవాలను దృష్టిలో ఉంచుకొని మిగిలిన ప్రాంతాల్లో రెవెన్యూ సదస్సుల నిర్వహణకు కార్యాచరణ సిద్ధం చేయాలని అన్నారు. జూన్ 2 నుంచి జూన్ 20 వరకు 3వ విడత భూ భారతి రెవెన్యూ సదస్సుల నిర్వహించాలని, దీనికి కార్యాచరణ సిద్దం చేయాలని అన్నారు. రెవెన్యూ సదస్సులలో ప్రజల నుంచి దరఖాస్తుల స్వీకరించడంతో పాటు భూ భారతి చట్టం పై అవగాహన కల్పించాలని అన్నారు.

ఇందిరమ్మ ఇండ్ల పథకం అమలులో ప్రభుత్వ పనితీరు కనిపిస్తుందని సీఎం అభిప్రాయపడ్డారు. జిల్లా కలెక్టర్ లు పూర్తి స్థాయిలో ఇందిరమ్మ ఇండ్ల పథకం అమలు పర్యవేక్షించాలని అన్నారు. మండల స్థాయిలో ధరల నియంత్రణ కమిటీలను కలెక్టర్లు నియమించాలని, మేస్త్రీ చార్జిలు, నిర్మాణ పరికరాల ధరల నియంత్రణ ఉండాలని, అడ్డుగోడలు ధరలతో పేదలను మోసం చేయకుండా జాగ్రత్త వహించాలని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల కోసం లబ్దిదారులకు టోకెన్ జారీ చేసి ఉచితంగా ఇసుక సరఫరా చేయాలని అన్నారు. అక్రమ ఇసుక రవాణాను ఎట్టి పరిస్థితుల్లో ప్రభుత్వం ప్రోత్సహించే ఆస్కారం లేదని, ఇందిరమ్మ ఇండ్ల పేరిట ఇసుక దోపిడీ జర్గకుండా జాగ్రత్త వహించాలని సీఎం సూచించారు. మహిళా సంఘాలు, యువత ద్వారా ఇటుక సెంట్రింగ్ యూనిట్ల తయారీ కేంద్రాల ఏర్పాటు చేయాలనీ ఎం తెలిపారు.తక్కువ ధరతో నాణ్యమైన ఇండ్లు నిర్మాణం చేసేందుకు అనేక కొత్త పద్ధతులు, సాంకేతికత వచ్చాయని , వీటిని లబ్ధిదారులకు తెలియజేయాలని సీఎం తెలిపారు. మండల కేంద్రాలు నిర్మిస్తున్న మోడల్ ఇందిరమ్మ ఇండ్లు లబ్ధిదారుల పరిశీలించేలా కార్యక్రమాలు రూపొందించాలని సీఎం తెలిపారు.జిల్లా కలెక్టర్లు, ఇంచార్జి మంత్రులు మే 29,30 తేదీలలో క్షేత్రస్థాయిలో పర్యటించి వానాకాలం సాగు ఏర్పాట్లు, నకిలీ విత్తనాలు, ధాన్యం కొనుగోలు, ఇందిరమ్మ ఇండ్ల, భూ భారతి పై రిపోర్టు తయారు చేసి జూన్ 1 నాటికి సమర్పించాలని అన్నారు. జూన్ 2 రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను జిల్లాలో ఘనంగా నిర్వహించాలని సీఎం ఆదేశించారు.లిలిపౌర సరఫరాల శాఖ మంత్రివర్యులు ఉత్తం కుమార్ రెడ్డి మాట్లాడుతూ,లి మే 26,2025 నాటికి యాసంగి సీజన్ లో ప్రభుత్వం 64 లక్షల 50 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసిందని, గత సంవత్సరం యాసంగి లో కొనుగోలు చేసిన ధాన్యం కంటే 22 లక్షల మెట్రిక్ టన్నుల అధికంగా కొనుగోలు చేయడం పట్ల మంత్రి అధికారులకు అభినందనలు తెలిపారు. యాసంగి ధాన్యం కొనుగోలు చివరి దశకు చేరుకుందని, అకాల వర్షాల కారణంగా ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలకు పెద్ద ఎత్తున ధాన్యం వచ్చే అవకాశం ఉందని, వీటిని పూర్తి స్థాయిలో మద్దతు ధరకు కొనుగోలు చేయాలని మంత్రి తెలిపారుధాన్యం రవాణా నిమిత్తం సమస్యలు రాకుండా రవాణా, రెవెన్యూ శాఖ అధికారులు సమన్వయంతో పని చేసి అవసరమైన వాహనాలు అందుబాటులో పెట్టాలని, రైస్ మిల్లర్లు సహకరించని పక్షంలో ఇంటర్మీడియట్ గోదాములకు తరలించేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. కొనుగోలు కేంద్రాలు, రైస్ మిల్లుల వద్ద ఎక్కడా హామాలీల కొరత రాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. రైతులకు ధాన్యం చెల్లింపులు ట్యాబ్ ఎంట్రీ పూర్తి చేసిన 48 గంటల లోగా పూర్తి చేస్తున్నామని అన్నారు. ధాన్యం కొనుగోలు అంశం పై ఎటువంటి వ్యతిరేక వార్తలు వచ్చినప్పటికీ ఆ వార్తను విచారించి అవసరమైన చర్యలు తీసుకోవాలని, తప్పుడు వార్తలు ప్రచారంలో ఉంటే వెంటనే ఖండించాలని మంత్రి ఆదేశించారు.లిలిరెవెన్యూ హౌసింగ్ శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ,లి పైలెట్ ప్రాజెక్టు కింద మండలంలో ఎంపిక చేసిన గ్రామాల్లో మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్లలో 15 శాతం మాత్రమే నిర్మాణాలు ప్రారంభమయ్యాయని, మిగిలిన ఇండ్ల పనులు వెంటనే ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని మంత్రి సూచించారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి కేటాయించిన 3,500 ఇందిరమ్మ ఇండ్లలో పైలెట్ గ్రామాల్లో మంజూరు చేసిన ఇండ్లు మినహాయించి మిగిలిన ఇండ్లకు లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ జరుగుతుందని, ఇప్పటి వరకు లక్షా 30 వేల మంది లబ్ధిదారులను అర్హులుగా ఎంపిక చేసినట్లు రిపోర్ట్ ఉందని మంత్రి తెలిపారు.భూ భారతి చట్టం కింద పైలెట్ మండలాల్లో నిర్వహించిన రెవెన్యూ సదస్సులో ప్రజల నుంచి వచ్చిన భూ సమస్యల దరఖాస్తులను పరిష్కరించి జూన్ 2 నాడు పట్టాలు పంపిణీ చేయాలని అన్నారు. అసైన్మెంట్ భూముల సంబంధించి విక్రయం జరిగిన భూముల సమస్యల పరిష్కారానికి మార్గదర్శకాల ప్రభుత్వం చర్చించి నిర్ణయం తీసుకుంటుందని అన్నారు. ప్రైవేట్ లైసెన్స్ సర్వేయర్లకు జిల్లాల్లో శిక్షణ అందించే కార్యక్రమం ప్రారంభించామని, ఈ ప్రక్రియ విజయవంతంగా పూర్తి చేయాలని మంత్రి సూచించారు. లివ్యవసాయ శాఖ మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వర్ రావు మాట్లాడుతూ,లి మే నెలలోనే వర్షాలు రావడం చాలా సంతోషకరమైన అంశమని అన్నారు. వానాకాలం పంట సాగు వ్యవసాయ శాఖ సన్నద్ధం కావాలని, విత్తనాలు, ఎరువుల కొరత రాకుండా కలెక్టర్ లు చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు. ప్రతి జిల్లాలో టాస్క్ ఫోర్స్ కలెక్టర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసి విత్తనాల విక్రయం పర్యవేక్షించాలని, ఎక్కడా నకిలీ విత్తనాలు అమ్మకం జర్గవద్దని అన్నారు. లిలిప్రధాన కార్యదర్శి కె రామకృష్ణారావు మాట్లాడుతూ,లి రుతుపవనాలు వస్తున్న నేపథ్యంలో పెండింగ్ ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగవంతంగా పూర్తి చేయాలని కలెక్టర్ లకు సీఎస్ సూచించారు. వానాకాలం పంట సాగు కోసం రైతులకు అవసరమైన ఎరువులు, విత్తనాలు అందుబాటులో పెట్టాలని, అకాల వర్షాల నుంచి రైతులను కాపాడేందుకు ముందస్తు సాగు ప్రోత్సహించాలని అన్నారు. ఈ సమావేశంలో రెవెన్యూ డివిజన్ అధికారులు బి. గంగయ్య , సురేష్ సంబంధిత అధికారులు,

## జిల్లాలో మంచి నేతను కోల్పోయాం..

**బిజెపి జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు**

**మదన్‌లాల్ మృతదేహం వద్ద బిజెపి నేతల నివాళి..**



**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మే 27 (అక్షరంన్యూస్)**

ఖమ్మం జిల్లాలో గిరిజన వర్గానికి చెందిన మంచి నేతను కోల్పోయామని బిజెపి ఖమ్మం జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. వైరా మాజీ శాసనసభ్యులు బానోత్ మదన్‌లాల్ అనారోగ్యంతో మంగళవారం మృతిచెందిన విషయం తెలియగానే పార్టీ శ్రేణులతో కలిసి నెల్లూరి కోటేశ్వరరావు ఖమ్మం నగరంలోని కోర్టు ఎదురుగా ఉన్న మదన్‌లాల్ నివాసానికి వెళ్లి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మదన్‌లాల్ ఆత్మకు శాంతి చేకూరాలని, కుటుంబ సభ్యులు కుంగిపోకుండా ఆయన ఆశయ సాధన కోసం కృషి చేసేలా శక్తి సామర్థ్యాలు ప్రసాదించాలని భగవంతుని ప్రార్థిస్తున్నట్లు వెల్లడిరచారు. మదన్‌లాల్ మృతదేహానికి ఈ సందర్భంగా కోటేశ్వరరావు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర నాయకులు మందడపు సుబ్బారావు, నున్నా రవి కుమార్, జ్వాలా నర్సింహారావు, అల్లిక అంజయ్య, రవి రాథోడ్, కుమిలి శ్రీనివాస్, కందుల శ్రీక్రిష్ణ, రాఘవ తదితరులు పాల్గొన్నారు.లిమదన్‌లాల్ మృతికి సుధాకర్‌రెడ్డి సంతాపంలివైరా మాజీ ఎమ్మెల్యే బానోత్ మదన్‌లాల్ మృతి పట్ల బిజెపి జాతీయ నాయకులు, మాజీ శాసనమండలి సభ్యులు పొంగులేటి సుధాకర్‌రెడ్డి తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. గిరిజన సంక్షేమం కోసం రాజకీయాల్లోకొచ్చిన మదన్‌లాల్ వైరా శాసనసభ్యునిగా నియోజకవర్గ అభివృద్దికి ఎంతో కృషి చేశారని కొనియాడారు. అలాంటి వ్యక్తిని కోల్పోవడం బాధాకరమని, ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా మదన్‌లాల్ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.

## మాజీ ఎమ్మెల్యే మదన్ లాల్ కి నివాళులు అర్పించిన...

**వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్,**

**రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, డిసిసి అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్.**

**ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ మే 27 /వైరా (అక్షరంన్యూస్)**



మాజీ ఎమ్మెల్యే బానోత్ మదన్ లాల్ గుండెపోటు తో మృతి చెందారు. ఖమ్మంలోని నివాసంలోవైరా నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే మదన్ లాల్ భౌతిక కాయానికి వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్,రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, డిసిసి అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ పూల మాలలు వేసి నివాళులు అర్పించి, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు..ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ పోట్ల నాగేశ్వరరావు, వడ్డే నారాయణరావు, బోర్రా రాజశేఖర్, శీలం వెంకట నర్సిరెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఏదునూరి సీతారాములు, రాంపూడి రోశయ్య, పాలేటి నరసింహారావు, బోళ్ళ గంగారావు, పమ్మి అశోక్, జైపాల్, ధర్నా రాజశేఖర్, వీరంశెట్టి సీతారాములు, శంకర్ నాయక్, తదితరులు పాల్గొన్నారు..

## ఆకస్మిక మరణం వైరా నియోజకవర్గానికి తీరని లోటు.. టిఆర్ఎస్ శ్రేణులు

**వైరా రింగ్ రోడ్ సెంటర్లో మదన్ లాల్**

**చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన..నాయకులు**

**రింగ్ రోడ్ సెంటర్ నుండి పాత సెంటర్ వరకు భారీ ర్యాలీ..**





**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మే 27 /వైరా ( అక్షరంన్యూస్)**

వైరా మాజీ శాసనసభ్యులు, వైరా నియోజకవర్గ బి ఆర్ఎస్ ఇంచార్జ్ బానోత్ మదన్లాల్ ఆక్వస్మిక మరణం వైరా నియోజకవర్గానికి తీరనిలోటని టిఆర్ఎస్ నాయకులు అన్నారు. వైరా పట్టణ అధ్యక్షుడు మద్దిల రవి ఆధ్వర్యంలో రింగ్ రోడ్డు సెంటర్లో ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు అనంతరం వైరా రింగ్ రోడ్ సెంటర్ నుండి పాత బస్టాండ్ వరకు భారీ ర్యాలీని నిర్వహించారు ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ వైరా శాసనసభ్యులుగా బానోతు మదన్లాల్ వైరా ప్రాంత అభివృద్ధికి అనేక రకాలుగా కృషి చేశారని అదేవిధంగా వైరా మున్సిపాలిటీ పరిధిలో పలు అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించారని వైరా నియోజకవర్గంలో వైరా కొనిజర్ల కారేపల్లి ఏన్కూరు జూలూరుపాడు మండలాల అభివృద్ధికి తనదైన ముద్రవేశారని అన్నారు. వైరా నియోజకవర్గంలో రజబలి తర్వాతకి వైరా నియోజకవర్గంలో ప్రతి ఒక్కరిని పేరు పెట్టి పిలిచే అంత స్థాయి నాయకుడు మదన్ లాల్ అని అన్నారు ఆయన ఆకస్మిక మరణం వైరా నియోజవర్గానికి తీరనిలోటు అని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు బాణాల వెంకటేశ్వరరావు మాజీ ఎంపీపీ కట్ట కృష్ణార్జున రావు వైరా మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ మలపాటి సీతారాములు మాదినేని దుర్గాప్రసాద్ కామినేని శ్రీనివాసరావు తన్నీరు నాగేశ్వరావు లాల్ అహ్మద్ కారుకొండ బోస్ భక్తుల లింగారావు భక్తుల వెంకటేశ్వర్లు పల్లెపురము వెంకటేశ్వరావు ఏదునూరి శ్రీను పలువురు నాయకులు పాల్గొన్నారు.

# బాణోత్ మదన్ లాల్ మృతి తీవ్ర దిగ్భ్రాంతిని కలిగించింది..

**మదన్ లాల్ మృతి పార్టీకి,**


**బడుగు బలహీన వర్గాలకు తీరని లోటు..**

**మదన్ లాల్ భౌతిక కాయానికి నివాళ్లు అర్పించిన**

**మాజీ ఎంపీ నామ, మాజీ ఎమ్మెల్యే సండ్ర..**

**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మే 27 (అక్షరంన్యూస్)**

వైరా మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి బాణోత్ మదన్‌లాల్
మృతి తనకు తీవ్ర దిగ్భ్రాంతిని కలిగించిందని బీఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం
మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు తెలిపారు. మంగళవారం నాడు ఖమ్మం నగరం లోని
కవిరాజ్ నగర్ నందు ఉన్న మదన్ లాల్ నివాసానికి వెళ్లి ఆయన భౌతికకాయానికి సత్తుపల్లి మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య తో కలసి పూల మాల వేసి ఘనంగా నివాళు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం మీడియా తో ఆయన మాట్లాడుతూ రాజకీయాల్లోకి వచ్చిన నాటి నుండి ప్రజా సమస్యల పై పోరాటం చేసిన నాయకుడు మదన్ లాల్ అన్నారు. గెలిచిన, ఓడిన ప్రజల పక్షాన నిలబడ్డారని పార్టీలో క్రియాశీలక పాత్ర పోషించారని పేర్కొన్నారు. రాజకీయాల్లో ఆయన పనితీరు అందరికీ ఆదర్శంగా నిలిచిందని కొనియాడారు. మదన్‌లాల్ తో ఉన్న అనుబంధాన్ని గుర్తుం చేసుకుంటూ ఆయన నియోజకవర్గ ప్రజలకు చేసిన సేవలు మరువలేనివని, ఆయన మృతి పార్టీకి, బడుగు బలహీన వర్గాలకు తీరని లోటని నామ పేర్కొన్నారు. ఎమ్మెల్యే గా వైరా నియోజకవర్గంలో మదన్‌లాల్ అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారని గుర్తుచేశారు. ఆయన ఎప్పుడు ప్రజల మధ్య ఉండే నాయకుడిగా పేరుగాంచారని, ఎల్లప్పుడూ ప్రజలకు, పార్టీ శ్రేణులకు అందుబాటులో ఉండేవారని తెలిపారు. నియోజకవర్గంలో సామాజిక న్యాయం కోసం ఎంతో పోరాడిన మదన్‌లాల్, గిరిజనుల సమస్యలపై ప్రత్యేకంగా శ్రద్ధ వహించారని అన్నారు. ప్రజల సంక్షేమం కోసం ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని అన్నారు. చివరి దాకా పార్టీ పట్ల నిబద్ధతతో ఉన్నారని నామ తెలిపారు. మదన్ లాల్ మృతి పట్ల వారి కుటుంబ సభ్యులకు, అనుచరులకు, అభిమానులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నానని నామ అన్నారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో నామ వెంట బిఆర్ఎస్ నాయకులు తాళ్లూరి జీవన్ కుమార్, వైరా



బిఆర్ఎస్ రూరల్ మండల పార్టీ అధ్యక్షులు బాణాల వెంకటేశ్వర్లు, దిశా కమిటీ మాజీ సభ్యులు, మాజీ ఎంపిపి కట్టా కృష్ణార్జునరావు, మాజీ ఎంపీపీ సామినేని హరి ప్రసాద్, వైరా మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ ముళ్ళపాటి సీతారాములు, మోరంపూడి ప్రసాదరావు, గొడ్డేటి మాధవరావు, బత్తుల శ్రీను, వాకదాని కోటేశ్వరరావు, ఏదునూరి శ్రీను, పాల్వంచ రాజేష్, సరిపూడి గోపి సందేశ్, రేగళ్ల కృష్ణ ప్రసాద్, రాంబాబు, నరేష్ తదితరులు ఉన్నారు.

## నెహ్రూ వర్ధంతి సందర్భంగా రామగుండం ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ ఘన నివాళి



**జ్యోతి నగర్ ఎన్టిపిసి మే 27 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

పెద్దపల్లి జిల్లా రామగుండం నియోజకవర్గం గోదావరిఖని లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మంగళవారం భారత తొలి ప్రధాని పండిట్ జవహర్లాల్ నెహ్రూ వర్ధంతిని పురస్కరించుకుని ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమాన్ని ఎన్ఎస్ యు ఐ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మెంటం ఉదయ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయగా, ముఖ్య అతిథిగా రామగుండం శాసనసభ్యులు శ్రీ ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా నెహ్రూ గారి చిత్రపటానికి పూలమాల వేసి ఆయన సేవలను స్మరించుకున్నారు. అనంతరం మాట్లాడుతూ, "నెహ్రూ గారు శాంతి, ప్రజాస్వామ్యం, శాస్త్రీయ దృష్టికోణంతో దేశానికి చూపిన మార్గం నేటికీ పథదీపంగా నిలుస్తోంది. యువత ఆయన ఆశయాలను అనుసరిస్తూ దేశ అభివృద్ధిలో భాగస్వాములు కావాల్సిన అవసరం ఉంది" అని అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మహంకాళి స్వామి బొంతల రాజేష్ తిప్పారపు సుదర్శన్ మారెల్లి రాజిరెడ్డి తాజా మాజీ కార్పొరేటర్లు, ఎన్ ఎస్ యు ఐ, యువ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. వారు నెహ్రూ దేశానికి చేసిన అమూల్య సేవలను గుర్తు చేస్తూ, ఆయన ఆశయాలు నేటి తరానికి తెలియజేయాల్సిన బాధ్యత మనందరిపై ఉందని అన్నారు.

## నిరంతర అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వం ధ్యేయం...

### 41 డివిజన్లో రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం...
### రామగుండం శాసనసభ్యులు శ్రీ ఎం రాజ్ రాజ్ ఠాకూర్





**జ్యోతి నగర్ ఎన్టిపిసి మే 27 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

నిరంతర అభివృద్ధి ప్రభుత్వ ధ్యేయమని రామగుండం శాసన సభ్యులు రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ అన్నారు. ఈ మేరకు రామగుండం కార్పొరేషన్ 41 డివిజన్లోని గాంధీ నగర్ లో ఎస్ డి ఎఫ్ స్పెషల్ ఫండ్ ఐదు లక్షలతో సిసి రోడ్డు నిర్మాణ పనులను ఎమ్మెల్యే చేతుల మీదుగా ప్రారంభించారు. ఇటీవల కాలంలో ప్రభుత్వ నిధులతో పాటు స్థానిక పరిశ్రమల సహకారంతో గోదావరిఖని పట్టణంలో అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టామన్నారు. భవిష్యత్తులో మరింత అభివృద్ధి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు మీర్జా ఫజల్ బేగ్, కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ అధ్యక్షులు బొంతల రాజేష్, మాజీ కార్పొరేటర్ మహంకాళి స్వామి, ముస్తఫా, గట్ల రమేష్, కొలిపాక సుజాత, ఉమారాణి, శివ,విజయ్, కాంగ్రెస్ పార్టీ తాజా మాజీ కార్పొరేటర్లు వివిధ విభాగాల దశ తదితరులు ఉన్నారు ఉన్నారు.

## ప్రావిడెంట్ ఫండ్పై కాంట్రాక్ట్ కార్మికులకు అవగాహన సదస్సు




**జ్యోతి నగర్ ఎన్టిపి సి మే 27 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

ఉద్యోగుల భవిష్యనిధి సంస్థ కరీంనగర్ వారి ఆధ్వర్యంలో మంగళవారం ఎన్టిపిసి ఈడిసి మిలీనియం హాల్లో పిఎఫ్ పై అవగాహన సదస్సు జరిగింది. ఈ సదస్సులో కరీంనగర్ పిఎఫ్ అసిస్టెంట్ కమిషనర్ మరియు ఎన్ఫోర్స్మెంట్ ఆఫీసర్ నరేష్, పరశురామ్మరియు కార్మిక సంఘాల నాయకులు పాల్గొన్నారు. ఈ సదస్సులో కార్మిక సంఘాల నాయకులు మాట్లాడుతూ ఎన్టిపిసి లో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులు పీఎఫ్ సమస్యలతో చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, పుట్టిన తేదీలో పొరపాట్లు, కాంట్రాక్టర్లు సరిగా పిఎఫ్ డబ్బులు కట్టకపోవడం, యజమాని మారినప్పుడు, ప్రస్తుతం నెంబర్ పై కాకుండా, పాత నంబర్ పై డబ్బులు జమ చేయడం, 58 సంవత్సరాలు పూర్తి చేసుకున్న కార్మికులకు పెన్షన్ రాకపోవడం, గతంలో మ్యాన్యువల్ పద్ధతిలో ఉన్న పీఎఫ్ డబ్బులు ప్రస్తుత పిఎఫ్ నంబర్ లోకి జమ కాకపోవడం, గతంలో ఇచ్చిన సర్వీస్ సర్టిఫికెట్లలో పూర్తి ఇంటి పేరు లేకపోవడంతో ట్రాన్స్ఫర్ కాకపోవడం, తదితర సమస్యలు కార్మికులు ఎదుర్కొంటున్నారని, పీఎఫ్ సమస్యలపై కరీంనగర్ పిఎఫ్ ఆఫీస్ కు వచ్చే కార్మికులకు పీఎఫ్ సిబ్బంది సహకరించకుండా, ఇబ్బందులకు గురి చేసే విధానం మానుకోవాలని హెచ్చరించారు. కార్మిక సంఘాల నాయకులు ఐఎన్టియుసి భూమల చందర్,సిఐటియు నాంసాని శంకర్, ఐఎఫ్టియు చిలుక శంకర్, నాయకులు గిట్ల లక్ష్మారెడ్డి, నాగభూషణం పాల్గొన్నారు. పీఎఫ్ అధికారులు పీఎఫ్ సంబంధించిన అన్ని వివరాలు తెలిపారు.

## ఇందిరమ్మ ఇళ్లకు సర్వే నిర్వహించిన.. తల్లాడ మండల హౌసింగ్ ఏఈ ఆస్మా

**ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ మే 27 /తల్లాడ (అక్షరంన్యూస్)**



తల్లాడ మండలం తెలగవరం గ్రామంలో సత్తుపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు మట్టా రాగమయి దయానంద్ చేతుల మీదుగా అందించినటువంటి ఇందిరమ్మ ఇళ్ల పట్టాలను అందుకున్న లబ్ధిదారుల ఇళ్లను సర్వే చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తల్లాడ మండల హౌసింగ్ ఏఈ ఆస్మా, తెలగవరం గ్రామ కార్యదర్శి బాలాజీ తల్లాడ మండల యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు వారాల అజయ్, సత్యం, గాంధీ ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ గురుకులల్లో ఎలాంటి షరతులు

### లేకుండా ప్రతి సంవత్సరం లాగానే పార్ట్ టైం టీచర్స్ ని రెన్యువల్ చేయాలని డిమాండ్......
### ఎస్సీ గురుకులాల్లో ఇంటర్మీడియట్ కాలేజిలు, డిగ్రీ కాలేజీలు తరలింపు నిర్ణయం
### అంశంపై ఏకపక్షంగా సెక్రెటరీ అలుగు వర్షిని
### వ్యవహరిస్తున్న తీరు గురుకుల తల్లిదండ్రులు తీవ్ర ఆందోళన.....
### భీమ్ వారియర్స్, ఉమ్మడి ఖమ్మం జిల్లా ఉదయ్ స్వేరో

**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మే 27 /వైరా ( అక్షరంన్యూస్)**

రాష్ట్రంలో ఏ గురుకుల సంస్థలో లేని విధంగా కేవలం ఎస్సీ గురుకులాలపై వివక్షపూరిత కుట్రలు జరుగుతున్న నేపథ్యంలో సెక్రెటరీ అలుగు వర్షిని నిర్ణయాలు పునః సమీక్షించుకోవాలి లేకపోతే ఎస్సీ విద్యార్థుల వారి భవిష్యత్తుని అంధకారంలో నెట్టే కుట్రలను ప్రజల్లోకి తీసుకెళ్లి సంఘటితం చేసే దానిలో భాగంగా త్వరలో "భీమ్ వారియర్స్, గురుకుల విద్యార్థుల తల్లిదండ్రుల సంఘం"ఆధ్వర్యంలో కార్యచరణ......ఖమ్మం: గత కొన్ని సం,, నుండి ఈ సంస్థను నమ్ముకొని,స్తోమతకు మించి పనిచేస్తున్నా పార్ట్ టైమ్ ఉద్యోగులు. హెడ్ ఆఫీస్ నుండి ఎలాంటి సర్కులర్ లేకుండా డెమోల కోసం పేపర్ ప్రకటనలు ఇవ్వడం, ఎక్కడ ఖాళీలు ఉన్నాయని పేపర్ ప్రకటనలో స్పష్టంగా ప్రకటించలేదు,దీని వెనకాల ఉన్న అంతర్యం ఏమిటో అర్థం కాని పరిస్థితి. డెమోల పేరిట ప్రస్తుతం చిత్తశుద్ధితో పనిచేసే పార్ట్ టైం టీచర్స్ ని తీసివేసే కుట్రలు జరుగుతున్నయి. వారికి కుటుంబాలు ఉన్నాయి. వారిని తీసివేస్తే వారి కుటుంబాలు రోడ్డున పడతాయి .వారు ఈ సంస్థను నమ్ముకుని బతుకుతున్నారు వారికి అన్ని సొసైటీల కంటే తక్కువ జీతం ఉన్న పనిచేస్తున్నరు కావున ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా ఎలాంటి డెమోలు లేకుండా వారిని రెన్యువల్ చేయాలని భీమ్ వారియర్స్ తరుపున అధికారులు కోరుతున్నాం....అదే విధంగా రాష్ట్రవ్యాప్తంగా యస్సి గురుకులాలకు సంబంధించిన 12 జూనియర్ కళాశాలలను, మరి ముఖ్యంగా ఉమ్మడి ఖమ్మం జిల్లాలో కూసిమంచి, సత్తుపల్లి, భద్రాచలం యస్సి గురుకుల కాలేజిలను మూసివేయడానికి ప్రయత్నం చేస్తూ... ప్రభుత్వానికి చెడ్డపేరు తీసుకొస్తూ ఎస్సి విద్యార్థుల పట్ల వివక్ష చూపుతున్న యస్సి గురుకులాల కార్యదర్శి అలుగు వర్షిణి పై చర్యలు తీసుకోవాలని భీమ్ వారియర్స్, గురుకుల విద్యార్థుల తల్లిదండ్రులు సంఘం తరపున డిమాండ్ చేస్తున్నాం.. రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ సంక్షేమ కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపడుతూ ఎస్సీ విద్యార్థుల కోసం పెద్దపీట వేస్తున్న తరుణంలో యస్సి గురుకులాల కార్యదర్శి మాత్రం ప్రభుత్వ పెద్దల్ని ఏమాత్రం లెక్కచేయకుండా ఏ గురుకుల సంస్థలో లేని విధంగా కేవలం ఎస్సీ గురుకులల్లో యస్సి విద్యార్థుల లక్ష్యంగా వారి యొక్క విద్యా భవిష్యత్తుని నాశనం చేసే పనిలో భాగంగా అలుగు వర్షిని నియంతృత్వ పోకడలతో విద్యార్థులను వారి భవిష్యత్తును బలి చేసే నిర్ణయాలు తీసుకోవడం జరుగుతున్నది.. సరిపడా విద్యార్థులు లేరనే సాకుతోని మూసివేయడం సరికాదని ఈ విషయాన్ని సీఎం రేవంత్ రెడ్డి , డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క చీఫ్ సెక్రెటరీ స్పందించాల్సిన అవసరం ఉన్నది..2025- 26 విద్యాసంవత్సరానికి అక్కడినుండి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులు ఎక్కడికి పోవాలో తెలియక ఆందోళన చేందుతున్నారని వాపోతున్నారు ...ఆమె నిర్ణయం పట్ల కేవలం ఎస్సీ విద్యార్థులే పుర్తిగా నష్టపోయే ప్రమాదం ఉంది



12 గురుకులాల్లో ఇంటర్మీడియట్ ఎత్తేయడం వల్ల 2008 సీట్లు దళిత విద్యార్థులు కోల్పోయేపరిస్థితి ఉన్నది. అంతేకాకుండా పేద విద్యార్థులు పూర్తిగా చదువుకు దూరం అయ్యే పరిస్థితి ఉన్నది కావున సెక్రెటరీ అలుగు వర్షిని నియంతృత నిర్ణయాలు వెనక్కి తీసుకోవాలని భీమ్ వారియర్స్ గురుకుల విద్యార్థుల తల్లిదండ్రుల సంఘం తరపున డిమాండ్ చేస్తున్నాము...లేని పక్షంలో ఎస్సీ విద్యార్థుల విద్యా భవిష్యత్తుపై జరుగుతున్న కుట్రలను ప్రజల్లోకి తీసుకెళ్లి సంఘటితం చేస్తామని భీమ్ వారియర్స్ మరియు గురుకుల విద్యార్థుల తల్లిదండ్రులు సంఘం తరపున ప్రభుత్వానికి హెచ్చరిస్తున్నారు.

## తన మరణాంతరం వైద్య పరీక్షల కోసం అవయదానం



**హుస్నాబాద్/సిద్దిపేట మే 27(అక్షరం న్యూస్)**

సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలోని సుభాష్ నగర్ కు చెందిన గట్టు సాయి కృష్ణ (29) తన 30వ జన్మదినం సందర్భంగా మంగళవారం రోజున తన మరణానంతరం కాకతీయ మెడికల్ కళాశాలకు తన శరీర దానానికి అంగీకరిస్తూ అంగీకార పత్రాన్ని తెలంగాణ నేత్ర, అవయవ, శరీర దాతల సంఘం సిద్దిపేట జిల్లా శాఖ అధ్యక్షులు మరియు రాష్ట్ర కార్యదర్శి అయిన బూట్ల రాజమల్లయ్య కు అంగీకార పత్రం అందజేశారు. ఈ సందర్భంగా గట్టు సాయి కృష్ణ మాట్లాడుతూ వైద్య విద్యార్థుల పరిశోధన కోసం తన మరణానంతరం శరీర, అవయవదానానికి ముందుకు వచ్చినట్లు తెలిపారు. ఈ సందర్భంగా తెలంగాణ నేత్ర అవయవ శరీర దాతల సంఘం సిద్దిపేట జిల్లా శాఖ అధ్యక్షులు రాష్ట్ర కార్యదర్శి బూట్ల రాజమల్లయ్య మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ మరణానంతరం నేత్ర, అవయవ,శరీర దానానికి ముందుకు రావాలని కోరారు. ప్రతి సంవత్సరం ఎంతోమంది వైద్య విద్యార్థులు పార్థీవదేహాల కొరతతో తమ పరిశోధన కొనసాగించలేకపోతున్నారని, అందుకు ప్రతి ఒక్కరూ నేత్ర, అవయవ,శరీర దానంపై అవగాహన పెంచుకోవాలని సూచించారు. తన మరణానంతరం నేత్ర, అవయవ, శరీర దానానికి ముందుకు వచ్చిన సాయికృష్ణ ను తెలంగాణ నేత్ర అవయవ దాన సంఘం సిద్దిపేట జిల్లా శాఖ అధ్యక్షులు బూట్ల రాజ మల్లయ్య, ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి రాజేందర్,రాష్ట్ర మాజీ కార్యదర్శి కొయ్యడ కొమురయ్య, పట్టణ శాఖ అధ్యక్షులు వంగ రాజులు అభినందించారు. ఈ కార్యక్రమంలో పెట్టుబడి రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## జవహర్ లాల్ నెహ్రూకి తల్లాడ

### కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘన నివాళి ..



**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మే 27 /తల్లాడ (అక్షరంన్యూస్)**

తల్లాడ పట్టణం నందు మంగళవారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాపా సుధాకర్ ఆదేశాల మేరకు పండిట్ జవహర్ లాల్ నెహ్రూ వర్ధంతి సందర్భంగా తల్లాడ మండలం యూత్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో .. తల్లాడ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా ఆధ్వర్యంలో ఘనంగా నెహ్రూ చిత్రపటానికి పూలమాలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శిధిలాల నుండి శిఖరాలకు భారత ప్రస్థానానికి బాటలు వేసిన దర్శనికుడు భారతరత్న అని చిన్నారుల మనసులో చాచాగా చిరస్థాయిగా నిలిచిన మహెూన్నమైన వ్యక్తిగా భారతదేశ తొలి ప్రధానమంత్రి స్వతంత్ర సమరయోధులు భారతరత్న జవహర్ లాల్ నెహ్రూ అని వారి గురించి గొప్పగా ఉద్దేశించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో తల్లాడ మండలం యూత్ ఉపాధ్యక్షులు వారాల అజయ్, తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ షేక్ జమాల్, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కేతేపల్లి భాస్కరరావు, నల్లగట్ల శీను, గుండ్ల వెంకటేశ్వర్లు, రేగళ్ల శ్రీను, బుచ్చిబాబు, ధూపాటి రవి కిషోర్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## వైరా మాజీ ఎమ్మెల్యే బానోత్. మదన్ లాల్ మృతి పట్ల సంతాపం వ్యక్తం చేసిన...

### టీపీసీసీ కార్యదర్శి కట్ల రంగారావు

**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మే 27 /వైరా (అక్షరంన్యూస్)**



వైరా మాజీ ఎమ్మెల్యే బానోత్. మదన్ లాల్ మృతి పట్ల సంతాపం వ్యక్తం చేసిన టీపీసీసీ కార్యదర్శి కట్ల రంగారావు. వైరా మాజీ శాసనసభ్యులు బానోత్ మదన్ లాల్ మృతి చెందడం బాధాకరమైన విషయమని, గ్రామ సర్పంచ్ స్థాయి నుంచి శాసనసభ్యుల వరకు రాజకీయంగా ఎదిగిన మదన్ లాల్ మృతి తీరని లోటని వారి ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని టిపిసిసి కార్యదర్శి కట్ల రంగారావు తెలియజేశారు.

## రాష్ట్ర స్థాయిలో ఛాంపియన్ల గా నిలవాలి

### పాల్వంచ డీఎస్పీ సతిష్ కుమార్





**భద్రాద్రి కొత్తగుడెం జిల్లా, మే 27 (అక్షరంన్యూస్)**



భద్రాద్రి కొత్తగుడెం జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పాల్వంచ ,శ్రీనివాస కాలనీ స్టేడియం లో జరగు తున్న జిల్లా సబ్ జూనియర్ డే - నైట్ అథ్లెటిక్స్ చంపియన్షిప్ ను పాల్వంచ డిఎస్.పి .సతీష్ కుమార్ ముఖ్య అతిథి గా విచ్చిసి ఒలింపిక్ జండా ఊపి పరుగు పందెం పోటీలను ప్రారంభి ంచారు .ఈ సందర్బముగా అయన మాట్లడుతూ , భద్రాద్రి జిల్లా అథ్లెట్లు రాష్ట్ర స్థాయిలో చాంపియన్లు గా నిలవా లని ,చిన్న వయస్సు నుండి పిల్లలని క్రీడల పట్ల తల్లితండ్రుల ప్రోత్సహాన్ని ఇవ్వటం అభిందననియమని ,అదే స్ఫూర్తి తో ఛాంపియన్ల గా నిలవాలిని కొరారు .అనంతరం విజేతలకు జిల్లా క్రీడల అధికారి ఎం.పరంధారెడ్డి మెడల్స్ మరియు మెరిట్ సర్టిఫికెట్లు బహుకరిస్తూ, జిల్లా క్రీడాకారులకు గ్రౌండ్స్ ,క్రీడాపరికరాలూ ,ప్రోస్తకాలు అందించటానికి తనవంతు కృషి ఎప్పుడు ఉంటుందని హామీ ఇచ్చారు.ఒక జిల్లా అథ్లెటు అంతర్జాతీయ ,జాతియ స్థాయి పతకాలు సాదించటం ద్వారా తన జిల్లా పేరు గుర్తింపొవస్తుందని అన్నారు .ఈ సందర్బముగా భద్రాద్రి జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ అద్యక్చులు డాక్టర్ జి .యుగంధరెడ్డి మాట్లడుతూ జిల్లా లో రాష్ట్ర ,జిల్లా పోటీల నిర్వహణకు జిల్లా కలెక్టరు సహకారం మరువలేనిదని తెలిపారు .ఈ కార్యక్రమము లో జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ జనరల్ సెక్రటరి కె.మహిధర్ మాట్లాడుతూ ఈ పోటీలకు జిల్లా నలుమూలల నుండి షుమారు 250 మంది హాజరు అయ్యారని ,వారినుండి 25 మంది అథ్లెట్లు ను ఎంపికచేసి జూన్ 1 వతేది హైదరాబాద్ లో జరగబోవు రాష్ట్ర సబ్ జూనియర్ అథ్లెటిక్స్ చంపియన్షిప్ కు పంపుతామని తెలిపారు .ఈ ఎంపికలు జిల్లా అథ్లెటిక్ కోచ్ లు పి .నాగేందర్ ,మల్లికార్జున, నాగరాజు జన్ను గిరి ప్రసాద్ ,అక్బరు ,ఎర్రయ్య, లు నిర్వహించారు.

## రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకకు డల్లాస్ బయలుదేరిన బిఆర్ఎస్ నాయకులు



**పెద్దపల్లి రూరల్ జూన్ 27 అక్షరం న్యూస్**
జూన్ 1న అమెరికా లోని డల్లాస్ నగరంలో జరుగనున్న తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు మరియు బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సంబరాలకు ఈ రోజు తెలంగాణ రాష్ట్ర బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ గౌరవ కల్వకుంట్ల తారక రామారావు గారితో కలిసి హైదరాబాద్ విమానాశ్రయం నుండి బయల్దేరిన గౌరవ తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రివర్యులు కొప్పుల ఈశ్వర్ గారు, రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ గారు, రాష్ట్ర మాజీ పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ కోలేటి దామోదర్ గారు, పెద్దపల్లి జిల్లా మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ రఘువీర్ సింగ్ గారు.ᐧ

## సింగరేణి స్టేడియంలో సింథటిక్ ట్రాక్ గ్రౌండ్ ఎక్స్టెన్షన్ పనులపై సమీక్షించిన ఎమ్మెల్యే





**జ్యోతి నగర్ ఎన్టిపిసి మే 27 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**
రామగుండం శాసనసభ్యులు ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ మంగళవారం గోదావరిఖని జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియం అభివృద్ధి సింథటిక్ ట్రాక్ మరియు గ్రౌండ్ ఎక్స్‌టెన్షన్ పనులపై సింగరేణి జీఎం మరియు సంబంధిత అధికారులతో కలిసి సమీక్షించారు. ఉదయాన్నే ఆయన సింగరేణి స్టేడియం చేరుకోగా ఆర్జీవన్ జనరల్ మేనేజర్ లలిత్ కుమార్ ఇతర అధికారులు స్వాగతం పలికారు. అనంతరం ఆయన స్టేడియంలో మొత్తం తిరిగి చూశారు అనంతరం పక్కనే ఉన్న షటిల్ కోర్టు క్యారమ్స్ గ్రంథాలయం తదితర రూములను పరిశీలించారు. ఇక్కడ పెళ్లి పంటపాలకు సింగరేణి కార్మికుల కుటుంబాలకు అద్దెకు ఇస్తుంది ఇక్కడ ఏర్పాట్లు అని కూడా ఆయన సమీక్షించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, యువతకు క్రీడా ప్రోత్సాహం అందించే దిశగా స్టేడియాన్ని ఆధునిక సదుపాయాలతో అభివృద్ధి చేయడమే లక్ష్యమన్నారు. క్రీడాకారులకు అంతర్జాతీయ స్థాయి ప్రాక్టీస్ సదుపాయాలు అందించేందుకు ప్రభుత్వం నిబద్ధంగా పని చేస్తోందని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన మాజీ కార్పొరేటర్లు మహంకాళి స్వామి బొంతల రాజేష్ బాల అంకుష్ పెద్దెల్లి ప్రకాష్ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ప్రజల అభ్యున్నతి కోసం ఎల్లప్పుడూ కృషి చేస్తామని ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ హామీ ఇచ్చారు.

## మీ సేవా కేంద్రాలను నిబంధనల ప్రకారం పక్కాగా నిర్వహించాలి -అదనపు కలెక్టర్ డి.వేణు

### ప్రతి మీసేవా కేంద్రంలో సిటిజన్ చార్టర్ ఏర్పాటు

### మీ సేవా కేంద్రాల నిర్వహణ పై సమావేశం నిర్వహించిన అదనపు కలెక్టర్



**పెద్దపల్లి, ప్రతినిధి మే-27 అక్షరం న్యూస్**
మంగళవారం అదనపు కలెక్టర్ డి.వేణు సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో మీ సేవా కేంద్రాల నిర్వహణ పై సంబంధిత అధికారులు, మీ సేవా కేంద్రాల ఆపరేటర్లతో రివ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా లిఅదనపు కలెక్టర్ డి.వేణు మాట్లాడుతూ,లి ప్రభుత్వం మార్గదర్శకాలు ప్రకారం మీ సేవ కేంద్రాలలో అవసరమైన పెయింటింగ్, అందిస్తున్న సేవలను వివరించేలా నోటీస్ బోర్డు వివరాలను ఏర్పాటు చేసుకోవాలని అదనప కలెక్టర్ తెలిపారు. ప్రజలకు కుల ధ్రువీకరణ పత్రం ఆదాయ ధ్రువీకరణ పత్రం ఇతర ముఖ్యమైన పత్రాల జారీ అంశంలో ఎటువంటి ఫిర్యాదులు రాకుండా విధులు పకడ్బందీగా జరిగేలా చర్యలు తీసుకోవాలని అన్నారు.మీసేవా కేంద్రాల నిర్వహణ పట్ల ఆపరేటర్లు అప్రమత్తంగా ఉండాలని, ఫిర్యాదులు వస్తే తహసిల్దార్ నుంచి జిల్లా కలెక్టర్ వరకు ఎవరైనా ఆకస్మికంగా తనకే నిర్వహించ వచ్చని అన్నారు. మీసేవా కేంద్రంలో ప్రతి సర్వీసు కు ఎంత చెల్లించాలి, ఎన్ని రోజులలో సర్టిఫికెట్ జారీ అవుతుందో వివరాలతో సిటిజెన్ చార్టర్ ఏర్పాటు చేయాలని అదనపు కలెక్టర్ తెలిపారు.మీ- సేవా కేంద్ర నిర్వాహకులు సరిగ్గా పని చేస్తే ప్రజలలో మంచి గుర్తింపు వస్తుందని అన్నారు. మీ సేవా కేంద్రాలకు వచ్చే ప్రజలతో మర్యాదగా ప్రవర్తించాలని ,ప్రజల నుంచి సిటిజన్ చార్టర్ లో పేర్కొన్న మేరకు మాత్రమే నగదును తీసుకోవాలని అదనపు కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ సమావేశంలో ఈడిఎం కవిత, మీ సేవా జిల్లా మేనేజర్ విద్యా సాగర్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నాలరు.

## తల్లాడ ఎస్సై కొండలరావు బదిలీ.. నూతన ఎస్సైగా వెంకటకృష్ణ..




**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మే 27 /తల్లాడ (అక్షరంన్యూస్)**
తల్లాడ పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ బి. కొండలరావు బదిలీ అయ్యారు. ఈ మేరకు మంగళవారం జిల్లా పోలీస్ ఉన్నతాధికారుల నుండి ఉత్తర్వులు అందాయి. సాధారణ బదిలీల్లో భాగంగా ఇక్కడినుండి ఖమ్మం త్రీ టౌన్ కు బదిలీ అయ్యారు. సుమారు రెండేళ్ల పనిచేసిన ఆయన మండలంలో తనదైన శైలిలో విధులు నిర్వహించారు. రాజకీయ చైతన్యం కలిగిన తల్లాడలో పోలీస్ ఉద్యోగం కత్తి మీద సామే. వాటన్నిటిని ఎదుర్కొని ప్రజలకు సేవలందించడంలో సఫలీకృతులయ్యారు. నూతన ఎస్సైగా ఖమ్మం సీసీఎస్ నుండి ఎన్. వెంకటకృష్ణ తల్లాడలో బాధ్యతలు చేపట్టనున్నారు. ఆయనతో పాటు జిల్లాలో మరో ఏడుగురు ఎస్ఐలు బదిలీ అయ్యారు.

# లబ్దిదారులకు డబుల్ బెడ్ రూం ఇండ్ల అప్పగించాలి

### ..జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

### జూన్ 10 లోపు మంత్రి చేతుల మీదుగా గృహ ప్రవేశ కార్యక్రమాలు నిర్వహణ

### ప్రతి లబ్ధిదారుని పేరు మీద విద్యుత్ మీటర్ కనెక్షన్ అందించాలి

### పెద్దపెల్లి లోని డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్



**పెద్దపల్లి, ప్రతినిధి మే -27 అక్షరం న్యూస్**
డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కు ఎంపిక చేసిన లబ్ధిదారులకు వాటిని అప్పగించేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.మంగళవారం పెద్దపల్లి పట్టణంలోని చింతపల్లి రాంపల్లిలో ప్రభుత్వం నిర్మిస్తున్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల సముదాయాన్ని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, స్థానిక ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు తో కలిసి పరిశీలించారు.

ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, మాట్లాడుతూ,లి డబుల్ బెడ్ రూమ్ సముదాయం వద్ద ప్రజా ప్రభుత్వం మంజూరు చేసిన రోడ్డు , త్రాగునీటి సరఫరా, విద్యుత్ సరఫరా, డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటు వంటి మౌలిక సదుపాయాల పనులు పూర్తి చేశామని కలెక్టర్ తెలిపారు. పెండింగ్ ఉన్న చిన్న చిన్న పనులను పూర్తి చేసి ఎంపిక చేసుకున్న లబ్ధిదారులకు రాష్ట్ర అవతరణ దినోత్సవం జూన్ 2 నాడు అప్పగించాలని కలెక్టర్ తెలిపారు.డబుల్ బెడ్ రూమ్ ఇండ్లకు ఎంపిక చేసిన లబ్ధిదారులకు ఇంటి తాళాలు అప్పగించి, ఇండ్లు శుభ్రం చేయించాలని, ప్రతి ఒక్కరికి ఓనర్ పేరు మీద విద్యుత్ మీటర్ మంజూరు చేయాలని కలెక్టర్ తెలిపారు. జూన్ 10 లోపు మంత్రి వర్యుల సమయం తీసుకుని వారి చేతులమీదుగా లబ్ధిదారుల గృహ ప్రవేశం చేయించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట పెద్దపల్లి మున్సిపల్ కమిషనర్ వెంకటేష్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కేటీఆర్‌కు ఏసీబీ నోటీసులు కాంగ్రెస్ దిగజారుడుతనానికి నిదర్శనం

### బీఆర్ఎస్ పార్టీ నాయకులు లకావత్ గిరిబాబు



**ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ మే 27/ వైరా (అక్షరంన్యూస్)**
ఫార్ములా-ఈ కారు రేసు కేసులో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను ఈ నెల 28న విచారణకు రావాలని ఏసీబీ మరోసారి నోటీసులు జారీ చేయడం కాంగ్రెస్ దిగజారుడు రాజకీయాలకు నిదర్శనమని వైరా నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ నాయకులు లకావత్ గిరిబాబు మంగళవారం ప్రకటనలో ఆగ్రహం వ్యక్తం చేశారు. అమెరికాలోని డాలస్‌లో జరగనున్న బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ వేడుకల్లో కేటీఆర్ పాల్గొంటారన్నారు. అలాగే లండన్‌లో జరిగే పలు కీలక కార్యక్రమాల్లో కూడా ఆయన పాల్గొననున్నారని తెలిపారు. ఈ నెల 30న లండన్‌లో జరిగే ఇండియా వీక్ 2025లో కేటీఆర్ ప్రధాన ఉపన్యాసం చేయనున్నారన్నారు. బీఆర్ఎస్ పార్టీ అధికారంలో లేనప్పటికీ కేటీఆర్ పర్యటన ఎంతో ప్రాధాన్యత సంతరించుకున్నదని%ా% ఇది చూసి ఓర్వలేని కాంగ్రెస్ పార్టీ ఎలాగైనా సరే అక్కడ జరిగే పార్టీ కార్యక్రమాలను ఆపడానికి కేటీఆర్ పర్యటనను రద్దు చేయాలని కుట్రపూరితంగా ఏసీబీ నోటీసులు జారీ చేసిందని మండిపడ్డారు. ఇప్పటికే ఒకసారి కేటీఆర్‌ను ఏసీబీ ప్రత్యేక బృందం సుదీర్ఘంగా విచారించిందని ఇది పూర్తిగా డమ్మీ కేసు అని తేలిపోయిందన్నారు. అయినప్పటికీ ఇలాంటి సమయంలో ఏసీబీ నోటీసులు జారీ చేయడం ద్వారా కేసు పూర్తిగా రాజకీయ వేధింపుల కోసమే పెట్టినట్టుగా మరోసారి స్పష్టమవుతుందని అన్నారు. ప్రజాసమస్యలపై పోరాటం చేస్తున్న బీఆర్ఎస్ పార్టీకి, ప్రజలకు సమాధానం చెప్పలేక, బీఆర్ఎస్ పార్టీని రాజకీయంగా ఎదుర్కోలేక రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇలాంటి చర్యలకు పాల్పడుతుందని మండిపడ్డారు. అక్రమంగా కేసులను నమోదు చేస్తూ బీఆర్ఎస్ పార్టీ నాయకులను భయపెట్టలేరని గుర్తుపెట్టుకోవాలని తెలియజేశారు. కేటీఆర్ కి మరోసారి ఏసీబీ నోటీసులు జారీ చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు.

## మాజీ ఎమ్మెల్యే బానోత్ మదన్‌లాల్ ఆకస్మిక మరణవార్త తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసిందని తమ విచారాన్ని వ్యక్తం చేసిన... బీపీ నాయక్





**ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ మే 27/ వైరా (అక్షరంన్యూస్)**
వైరా మాజీ శాసనసభ్యులు బానోత్ మదన్‌లాల్ ఆకస్మిక మరణవార్త తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసిందని బీపీ నాయక్ తమ విచారాన్ని తెలియజేశారు. హైదరాబాద్‌లోని ఎఐజి హాస్పిటల్‌లో గుండెపోటుతో ఆయన కన్నుమూశారు. వైరా నియోజకవర్గ ప్రజలకు ఆయన చేసిన నిస్వార్థ సేవ, వైఎస్సార్‌సిపి మరియు బిఆర్ఎస్‌లో నాయకుడిగా ఆయన చూపిన అంకితభావం మరియు చిరస్థాయిగా నిలిచే కృషి ఎన్నటికీ మరువలేనివి. ఈ దుఃఖకర సమయంలో ఆయన కుటుంబ సభ్యులు, సన్నిహితులు, మద్దతుదారులు మరియు శ్రేయోభిలాషులకు మా హృదయపూర్వక సానుభూతిని తెలియజేస్తున్నారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని, ఆయన ప్రియమైనవారు ఈ తీరని నష్టాన్ని భరించే ధైర్యాన్ని, ఓర్పును పొందాలని ఆ భగవంతుని ప్రార్థిస్తున్నామన్నారు.


## ప్రోటోకాల్ ప్రకారం ఖచ్చితంగా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సీ ఎం రేవంత్ రెడ్డి చిత్ర పటం పెట్టాల్సిందే

### మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏళ్ల బాల్ రెడ్డి



**రాజన్న సిరిసిల్ల/ముస్తాబాద్/మే-27(అక్షరం న్యూస్)**
ప్రోటోకాల్ ప్రకారం కచ్చితంగా కేటీఆర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటం పెట్టాల్సిందేనని ముస్తాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏళ్ల బాల్రెడ్డి అన్నారు మంగళవారంముస్తాబాద్ మండల కేంద్రం లో కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో కాంగ్రెస్ శ్రేణులతో కలిసి పత్రిక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శాంతియుతంగా ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ కు సీఎం రేవంత్ రెడ్డి, తెలంగాణ తల్లి చిత్రపటాలని తీసుకొని వెళుతుంటే సిరిసిల్ల పట్టణానికి చెందిన బీఆర్ఎస్ నేత జిందం చక్రపాణి అనే వ్యక్తి మమ్మల్ని చంపే ప్రయత్నంగా మా మీదకి తన కారుని తీసుకొస్తే మా కార్యకర్తలు తిరగబడ్డారని ఇది అంతా ప్రజలు గమనించారు అన్నారు. పోలీసులు శాంతిభద్రతలను కాపాడాలని ఉద్దేశంతో టిఆర్ఎస్ నాయకులు మమ్మల్ని కొట్టే,చంపే ప్రయత్నం చేస్తేనే వారిపై లాటీ చార్జ్ చేశారని, ఆ సందర్భంలో మాపై కూడా పోలీసులు లాఠీ ఛార్జ్ చేయడం జరిగింది.అని వివరించారు. తంగళపల్లికి చెందిన ఇద్దరు కాంగ్రెస్ కార్యకర్తలకు కూడా గాయాలయ్యాయి అన్నారు. కావాలనే బీ ఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ పార్టీపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారు అని మండిపడ్డారు. ఎలక్షన్ల ముందు కేటీఆర్ ఓడిపోతాడు అని ఇంటలిజెన్స్ రిపోర్ట్ ఇవ్వడంతో భయపడి వారానికి రెండు రోజులు నియోజకవర్గంలో ఉంటాను ఏ సమస్యలున్నా వింటాను అని మాయ మాటలు చెప్పి గెలిచిన ఎమ్మెల్యే ఇప్పటికే ఎన్నిసార్లు నియోజకవర్గానికి వచ్చారు? ఎంతమంది సమస్యలు తీర్చారు? అని ప్రశ్నించారు నియోజకవర్గంలో గత 20 సంవత్సరాలుగా ప్రతిపక్షంలో ఉన్నా కూడా ప్రజల మధ్య ఉంటూ ప్రతి ఒక్కరి సమస్య తన సమస్యగా భావించి తనకున్న పరిధిలో ప్రతి ఒక్కరి సమస్య తీర్చిన నాయకుడు కేకే మహేందర్ రెడ్డి అని అన్నారు. కాంగ్రెస్ పార్టీకి, కేకే మహేందర్ రెడ్డి కి ప్రజల్లో వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేకనే కుట్రలు చేస్తున్నారని,. ఓర్వలేకే ఈ కుట్రలు అని మండిపడ్డారు.కాంగ్రెస్ పార్టీ జోలికి గానికి మా కార్యకర్తల జోలికి గాని వస్తే ఊరుకునేది లేదు అన్నారు బీఆర్ఎస్ నాయకుల తీరుపై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. ప్రభుత్వం లేనప్పుడే కేసు లు కూడగట్టుకుని భయపడలేదు ఖబర్దార్ బీఆర్ఎస్ నాయకుల్లారా తస్మాత్ జాగ్రత్త అని హెచ్చరించారుᐧ వాళ్లు అలా ఉంటే వారి మిత్రులు బిజెపి నాయకులు ఇంకోలా ఉన్నారని, ఇటీవల ఇందిరమ్మ ఇండ్ల పట్టాలు ఇచ్చాము అని, అది కూడా అర్హులు ఎవరున్నా ఏ పార్టీతో సంబంధం లేకుండా నిజమైన అర్హులకు అందచేశామన్నారు. ప్రభుత్వం ఏర్పడ్డ వెంటనే ఉచిత బస్సు పథకం ప్రభుత్వం ఏర్పడిన సంవత్సరంలోపు రు 2 లక్షల వరకు రుణమాఫీ, సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం లాంటివి ప్రతి ఒక్క కార్యక్రమాన్ని ఇచ్చిన గ్యారెంటీలను అమలు చేసుకుంటూ వెళ్తుంటే కేంద్రం నుంచి వచ్చే గ్రాంట్ లను ఇప్పించాల్సింది పోయి ప్రభుత్వంపై వారి మిత్రులు టిఆర్ఎస్ నాయకుల లాగానే బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారు అని మండిపడ్డారు. ఇప్పటికైనా మారండి అని, ప్రభుత్వానికి సహకరిస్తూ కేంద్రం నుంచి వచ్చే నిధులను సక్రమంగా ఇప్పించే ప్రయత్నం చేయండి అని హితవు పలికారుᐧఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ తలారి రాణి నర్సింలు జిల్లా నాయకులు,వివిధ గ్రామ శాఖ అధ్యక్షులు, బీసీ సెల్ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు యూత్ కాంగ్రెస్ మరియు ఎన్ ఎస్ యు ఐ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారుᐧ

## సునీతా విలియమ్స్‌కు ఓవర్‌టైమ్ జీతం సొంత డబ్బుతో చెల్లిస్తా : డొనాల్డ్ ట్రంప్



ఎనిమిది రోజుల మిషన్ కోసం అనివెళ్లి దాదాపు తొమ్మిది నెలల పాటూ అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంలో చిక్కుకుపోయిన భారత సంతతికి చెందిన వ్యోమగామి సునీతా విలియమ్స్ , మరో వ్యోమగామి బుచ్ విల్మోర్ సుదీర్ఘ నిరీక్షణ తర్వాత భూమిపైకి తిరిగొచ్చిన విషయం తెలిసిందే. బుధవారం తెల్లవారుజామున 3.27 గంటలకు అమెరికాలోని ఫ్లోరిడా తీరంలో సముద్ర జలాల్లో దిగారు. స్పేస్ఎక్స్ కంపెనీకి చెందిన క్రూ డ్రాగన్ క్యాప్సూల్ ద్వారా ఆస్ట్రోనాట్స్ భూమికి చేరారు. నిర్దేశిత సమయం కంటే సుదీర్ఘకాలం అంతరిక్షంలోనే ఉండిపోయిన వీరికి అదనపు వేతనాలు ఉంటాయా..? లేదా..? అనేది ప్రస్తుతం ఆసక్తికరంగా మారింది. ఈ క్రమంలో వీరికి అదనపు వేతనం గురించి అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తాజాగా స్పందించారు. వాళ్లకు ఓవర్‌టైమ్ జీతాన్ని తన సొంత డబ్బుతో చెల్లిస్తానని ప్రకటించారు. 'సునీతా విలియమ్స్, విల్మోర్‌కు ఎలాంటి అదనపు వేతనం ఉండదా..?' అని విలేకరులు ట్రంప్‌ను ప్రశ్నించారు. దీనికి అధ్యక్షుడు స్పందిస్తూ.. 'నేను చేయాల్సివస్తే.. నా జేబు నుంచి వారికి ఓవర్‌టైమ్ జీతం చెల్లిస్తా' అంటూ సమాధానం ఇచ్చారు. ఇక ఇదే సందర్భంగా వ్యోమగాములను సురక్షితంగా భూమ్మీదకు తీసుకొచ్చేందుకు సాయం చేసిన ఎలాన్ మస్క్‌కు ట్రంప్ కృతజ్ఞతలు తెలియజేశారు.

## అమెరికా చట్టాలకు కట్టుబడి ఉండండి..

### విద్యార్థులకు భారత్ కీలక సూచన



రెండోసారి అమెరికా అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన డొనాల్డ్ ట్రంప్ అక్రమ వలసదారులపై ఉక్కుపాదం మోపుతున్న విషయం తెలిసిందే. ఎలాంటి అనుమానాలు వచ్చినా దేశం నుంచి బహిష్కరిస్తున్నారు. హమాస్‌తో సంబంధాలు ఉన్నాయన్న అనుమానంతో ఇటీవలే భారతీయ పరిశోధకుడు బాదర్ ఖాన్ సూరిపై అమెరికా బహిష్కరణ వేటు వేసిన విషయం తెలిసిందే. అంతకుముందు మరో విద్యార్థిని రంజిని శ్రీనివాసన్‌ను కూడా బహిష్కరించింది. ఈ నేపథ్యంలో భారత్ అప్రమత్తమైంది. ఈ మేరకు అమెరికాలోని భారతీయ విద్యార్థులకు కేంద్రం కీలక సూచనలు చేసింది. యూఎస్‌లోని భారతీయ విద్యార్థులు అక్కడ ప్రభుత్వ చట్టాలకు కట్టుబడి ఉండాలని సూచించింది. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా అమెరికాలోని భారత ఎంబసీ, కాన్సులేట్ కార్యాలయాలను సంప్రదించాలని సూచించింది. ఎంబసీ, కాన్సులేట్ కార్యాలయాలు విద్యార్థులు సాయం అందించేందుకు సిద్ధంగా ఉన్నాయని భారత విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ తెలిపింది. వీసాలు, వలస విధానాలపై నిర్ణయాలు పూర్తిగా ఆయా దేశాల విచక్షణాధికారానికి సంబంధించినవిగా పేర్కొంది. వాటిని పాటించాల్సిన బాధ్యత విద్యార్థులపై ఉందని స్పష్టం చేసింది.

## ఆరు దాటితే చాలు.. ఆకతాయిల హల్‌చల్..

**- పార్కులో మద్యం ప్రియులు, పోకిరీల తిష్ట**

**- ఆహ్లాదం కోసం వస్తే భద్రత కరువు**

**- మల్లాపూర్‌లోని థీమ్ పార్కులో పరిస్థితి ఇదీ**

హైదరాబాద్ - నేటి కేసరి ప్రతినిధి




దంచికొడుతున్న ఎండలు... పిల్లలకు ఒంటిపూట బడులు.. ఈ నేపథ్యంలో సాయంత్రం కొద్దిసేపు సేద తీరేందుకు ఉద్యానవనానికి వస్తే అక్కడ ఆకతాయిలు, మందుబాబుల తీరుతో ఆహ్లాదం కాస్త ఆవిరైపోతోంది. మల్లాపూర్ కలర్స్ థీమ్ పార్కు(%మీుశ్రీశ్రీఖజూబతీ జశీశ్రీశీతీం ుష్ట్రవఎవ ూఖతీఎ%)ను 3 కోట్ల రూపాయలతో మూడేళ్లకు పైగా కష్టపడి నిర్మించారు. పార్కును సుం దరంగా తీర్చిదిద్దడంతో పలు కుటుంబాలు సా యంత్రం సమయంలో అక్కడ గడిపేందుకు ఆసక్తి చూపిస్తున్నారు. అయితే, ఇటీవల కాలంలో సాయంత్రం 6 గంటలు దాటితే చాలు పార్కులోకి ఆకతాయిల సంచారం మొదలవుతోంది. దీనికి తోడు పార్కులో తరచూ ఖాళీ మద్యం సీసాలు, సిగరెట్ ప్యాకెట్లు కనిపిస్తుడంటంతో ఇక్కడి భద్రతపై సందర్శకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మల్లాపూర్ ఎలిఫెంట్ సర్కిల్‌లో కలర్స్ థీమ్ పార్కు ప్రారంభించిన కొద్ది రోజులకే ఉదయం, సాయంత్రం వేళల్లో ఇక్కడ వాకింగ్ చేసేందుకు జనం రావడం మొదలైంది. అలాగే, పిల్లలతో పార్కులో గడిపేందుకు తల్లిదండ్రులు ఆసక్తి చూపిస్తున్నారు. ఇక్కడ పార్కుకు ఒకవైపు వైకుంఠ ధామం, మరోవైపు డంపింగ్ యార్డు ఉంది. పార్కు ప్రహరీ ఎత్తు లేకపోవడంతో ఆకతాయిలు గోడ దూకి లోపలికి వచ్చి ఇతరులకు ప్రశాంతత లేకుండా చేస్తున్నారు. ఇటీవల కొందరు యువకులు మద్యం, గంజాయి తాగుతూ ఘర్షణ పడ్డారు. స్థానికులు ఈ విషయంపై పోలీసులకు సమాచారం ఇచ్చారు. పార్కు వద్ద గస్తీ పెంచాల్సిన పోలీసులు ఎలాంటి చర్యలు తీసుకోలేదని పలువురు ఆరోపిస్తున్నారు.

వాచ్‌మెన్‌కు బెదిరింపులు.. ఇటీవల రాత్రి పది గంటల తర్వాత కొందరు పోకిరీలు పార్కులోకి చొరబడ్డారు. వాచ్‌మెన్ అడ్డుకోవడంతో బెదింపులకు పాల్పడ్డారు. ఇప్పటికైనా నాచారం పోలీసులు పార్కుకు రెండు వైపులా గస్తీ పెంచడంతో పాటు రాత్రి వేళల్లో పార్కులోకి పెట్రోలింగ్ సిబ్బంది వచ్చి వెళ్లేలా చూడాలని స్థానికులు కోరుతున్నారు.

## ఘోర ప్రమాదం.. అడిషినల్ ఏఎస్పీ పైకి దూసుకెళ్లిన ఆర్టీసీ బస్సు..

హైదరాబాద్ - నేటి కేసరి ప్రతినిధి




హయత్ నగర్ లక్ష్మారెడ్డిపాలెం వద్ద ఘోర రోడ్డుప్రమాదం సంభవించింది. రోడ్డుప్రమాదంలో అడిషినల్ ఎస్పీ టీఎం నందీశ్వర బాబ్జి ప్రాణాలు కోల్పోయారు. ఇవాళ (శనివారం) ఉదయం వాకింగ్ కోసమని విజయవాడ-హైదరాబాద్ జాతీయ రహదాని వైపునకు ఏఎస్పీ బాబ్జి వెళ్లారు. ఈ క్రమంలో జాతీయ రహదారిని దాటేందుకు ఏఎస్పీ బాబ్జి యత్నించారు. అయితే వేగంగా దూసుకొచ్చిన ఆర్టీసీ బస్సు అతన్ని బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో బాబ్జి అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. స్థానికుల సమాచారం మేరకు హుటాహుటిన అక్కడికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని పరిశీలించారు.

# అర కిలో బంగారం ఎత్తుకెళ్లిన కేటుగాడు..



హైదరాబాద్ - నేటి కేసరి ప్రతినిధి

గచ్చిబౌలి పోలీస్ స్టేషన్ పరిధిలో ఘరానా మోసం వెలుగు చూసింది. ఇద్దరు వ్యాపారుల దృష్టి మరల్చిన కేటుగాడు ఏకంగా అర కిలో బంగారం , 18 వేల అమెరికన్ (యూఎస్) డాలర్లు ఎత్తుకెళ్లాడు. బాధితులిద్దరూ లబోదిబోమంటూ పోలీసులను ఆశ్రయించగా.. ఘటనపై కేసు నమోదు చేసి నిందితుడి కోసం గాలింపు చర్యలు చేపట్టారు. హైదరాబాద్ నార్సింగి ప్రాంతానికి చెందిన చంద్రశేఖర్ ఆన్ లైన్‌లో గోల్డ్ బిజినెస్ వ్యాపారం చేస్తుంటారు. నల్లగండ్లకు చెందిన రఫీ మనీ ఎక్స్ఛేంజ్ వ్యాపారం చేస్తుంటారు. అయితే వారిద్దరికీ స్టీఫెన్ అనే పేరుతో ఓ వ్యక్తి శుక్రవారం ఫోన్ చేశాడు. బంగారం, అమెరికన్ డాలర్లు కొంటానని చెప్పాడు. గచ్చిబౌలి సెంట్రో మాల్‌లో కలుద్దామని వారిని అక్కడికి రప్పించాడు. బాధితులను మాల్ లోపల ఓ రూమ్‌కి తీసుకెళ్లాడు కేటుగాడు. అనంతరం వారి నుంచి గోల్డ్ బిస్కట్లు, డాలర్లు తీసుకున్నాడు. వారిద్దరినీ అక్కడే ఉండమని, తాను వెళ్లి ఒక్క నిమిషంలో నగదు తెస్తానని చెప్పాడు. స్టీఫెన్ మాటలు నమ్మిన బాధితులిద్దరూ అక్కడే కూర్చుండిపోయారు. ఎంతకీ రాకపోవడంతో మాల్ మొత్తం వెతికారు. అయినా స్టీఫెన్ జాడ మాత్రం తెలియలేదు. దీంతో మోసపోయామని గుర్తించిన చంద్రశేఖర్, రఫీ.. గచ్చిబౌలి పోలీసులను ఆశ్రయించారు. ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు బాధితులను ఆదుకుంటామని హామీ ఇచ్చారు. నాలుగు ప్రత్యేక బృందాలుగా ఏర్పడి స్టీఫెన్ కోసం గాలింపు చర్యలు చేపట్టారు. అయితే నిందితుడి వివరాలను పోలీసులు ఆరా తీస్తున్నారు. సీసీ కెమెరాల ఫుటేజ్ ఆధారంగా అతను ఎవరనే విషయాలను తెలుసుకునే ప్రయత్నం చేస్తున్నారు. స్టీఫెన్ పాత నేరస్థుడా లేదా కొత్తగా మోసాలు మొదలుపెట్టాడా? అనే కోణంలో దర్యాప్తు చేపట్టారు.



# ఆదివారం వస్తే చాలు..

**ఇక ఆ ఏరియా మొత్తం సందడిగా ఉందడిగా ఉంటుంది. సందడంటే ఏదో శుభకార్యమనుకుంటే మీరు తప్పులో కాలేసినట్లే.. ఎందుకంటే అక్కడ జరిగేది ఏ శుభకార్యంకాదు.. కేవలం పేకాట. ఇందుకోసం బడాబాబులు వాహనాలపై వస్తుంటారు. ఇక వివరాల్లోకి వెళితే..**

**ఆదివారం వస్తే చాలు.. ఇక ఆ ఏరియాలో..**

**- జోరుగా పేకాట క్లబ్బులు!**

**- ఆదివారం వస్తే పేకాటరాయుళ్ల కోలాహలం**

**- చేతులు మారుతున్న లక్షల రూపాయలు**

**- పట్టించుకోని పోలీసులు**

ఆదివారం వస్తే అక్కడ పేకాట రాయుళ్ల కోలాహలం నెలకొంటుంది. ఒక పక్క డీసీపీ కార్యాలయం, మరోపక్క ఎస్ఓటీ, సీసీఎస్ కార్యాలయాలు.. కూతవేటు దూరంలో జీడి మెట్ల పోలీస్‌స్టేషన్ ఉన్నా.. ఎలాంటి భయం లేకుండా వీరు పేకాటాడుతున్నారు. నిత్యం పహారాలో నిర్వహిస్తున్న ఈపేకాట శిబిరా లకు కొందరు స్థానిక అధికారులు, సిబ్బంది అండదండలు ఉన్నాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రతి ఆదివారం ఉదయం నుంచి సాయంత్రం వరకు ఈ పేకాట క్లబ్బులో లక్షల రూపాయలు చేతులు మారుతున్నా యని తెలిసింది.నిర్మానుష్య ప్రాంతంలో..ఇదెక్కడో నగర శివారులో కాదు.. కుత్బు ల్లాపూర్‌లోని హెచ్‌ఎంటీ జంగల్‌లో ఈ పేకాట క్లబ్బులను నిర్వహిస్తున్నారు. ఒకప్పు డు జనంతో కళకళలాడిన హెచ్‌ఎంటీ కంపెనీ మూతపడిన తర్వాత ఆ కంపెనీ కాలనీలో జనసంచారం తగ్గిపోయింది. ప్రస్తు తం ఈ ప్రాంతంలో చెట్లు పెరిగిపోయి అడ విని తలపిస్తోంది. దీనిని ఆసరా చేసుకొని ఈపేకాట రాయుళ్లు హెచ్‌ఎంటీ ప్రాంతం లోని వెంకటేశ్వర స్వామి ఆలయం, చర్చి సమీపంలోని నిర్మానుష్య ప్రాంతంలో దర్జాగా పేకాట స్థావరాలను నిర్వహిస్తున్నారని స్థాని కులు తెలిపారు. **కూతవేటు దూరంలోనే పోలీసు కార్యాలయాలు**పోలీస్ కార్యాలయాలకు కూతవేటు దూరంలో ఈ దందా కొనసాగుతున్నా ఉన్నతాధికారుల దృష్టికి రాకపోవడం విడ్డూరంగా ఉంది. ఉన్నతాధికారులకు తెలిసే ఈ దందా జరుగుతుందనే అనుమా నాలను పలువురు వ్యక్తం చేస్తున్నారు. కుత్బుల్లాపూర్ నియోజ కవర్గంలోని పలు ప్రాంతాల్లో కూడా ఈ పే కాట క్లబ్బులు జోరుగా సాగుతున్నాయి. గ తంలో షాపూర్‌నగర్‌లోని ఓ ప్రముఖ హోట ల్‌లో పేకా టాడుతుండగా పోలీసులు దాడి చేయగా పెద్దఎత్తున డబ్బు దొరికినా పోలీ సులు ఆ విషయం బయటకు రాకుండా నొక్కిపెట్టినట్టు తెలుస్తోంది.

- గాజులరామారం, ఎస్ఆర్ నాయక్ నగర్, బాలాజీలేఅవుట్, రామిరెడ్డినగర్, సూరారంకాలనీ, విశ్వకర్మ కాలనీ, చింతల్, షాపూర్‌నగర్ ప్రాంతాల్లోని పలు ప్రాంతాల్లో కూడా పేకాట శిబిరాలు నడుస్తున్నాయని స్థానికులు చెప్తున్నారు. అదే విధంగా షాపూ ర్‌నగర్, జీడిమెట్ల, చింతల్, సుచిత్ర ప్రాంతా ల్లోని హోటళ్లు, లాడ్జీల్లోనూ పేకాట జోరుగా సాగుతోందని తెలిసింది. అన్నీ తెలిసి కూడా సంబంధిత అధికారులు పట్టీ పట్టనట్టు వ్యవహరి స్తున్నారనే ఆరోపణలు వినిపిస్తు న్నాయి. ఇప్పటికైనా సైబరాబాద్ కమిషనర్ స్థాయి అధికారి కుత్బుల్లాపూర్ ప్రాంతంలో సాగుతున్న పేకాట స్థావరాలపై నిఘా పెట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

## వరుస దొంగతనాలతో బెంబేలెత్తిపోతున్న సుజాతనగర్ మండల ప్రజలు



భద్రాద్రి కొత్తగూడెం / సుజాతనగర్ / మే 27 (అక్షరం న్యూస్)
సుజాతనగర్ మండలం వేపలగడ్డ గ్రామం తులసి రెడ్డి పెట్రోల్ బంక్ ఎదురు గల్లి సందులో ఉన్నటువంటి బాల చెన్నారెడ్డి ఇంటిలో దొంగలు పడి అందినంత దోచుకున్నట్లు సమాచారం బాల చెన్నారెడ్డి తన ఫ్యామిలీతో ఆదివారం నాడు భద్రాచలం ఏరియా వద్ద ఉన్నటువంటి జామాయిల్ నర్సరీకి వెళ్లడం జరిగినట్టు అందిన సమాచారం మంగళవారం ఉదయం సుమారు 10 గంటల సమయంలో తిరిగి వేపలగడ్డ గ్రామం తన ఇంటి వద్దకు వచ్చేసరికి గేటు తీసి లోపలికి వెళ్లి చూడగా ముందు సింహద్వారం తలుపు కు ఉన్నటువంటి తాళం పగలగొట్టి ఉండటంతో కంగారుపడిన చెన్నారెడ్డి వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. అప్పటికి విలువైన ఒక లక్ష 50.000 వేలు రూపాయలు బ్యాంకులో వేయడం కొరకు ఇంటిలో పెట్టిన డబ్బు ఉందో లేదో అని చూసుకుని అవి దోచుకు వెళ్లారని సమాచారం. ఎస్సై రమాదేవి వారి సిబ్బందితో కలిసి దర్యాప్తు చేస్తున్నారు పూర్తి సమాచారం తెలియాల్సి ఉంది.

## బత్తుల కుటుంబాన్ని పరామర్శించిన సుజాతనగర్ మాదిగ ఐక్య వేదిక.



భద్రాద్రి కొత్తగూడెం / సుజాతనగర్ / మే 27 (అక్షరం న్యూస్ )
సుజాతనగర్ మండలం, నాయకుల గూడెం గ్రామ, బిఆర్ఎస్ పార్టీజిల్లా నాయకులు, మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ బత్తులవీరయ్య సతీమణి (-బత్తుల త్రివేణి-) ఇటీవల అకాల మృతి చెందడం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న మండల జలగం యువసేన మరియు మాదిగఐక్యవేదిక నాయకులు పరామర్శించారు. త్రివేణి చిత్రపటానికి పూలు వేసి నివాళులర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. వారిలో జలగం యువసేన ముఖ్య నాయకులు గూని భద్ర రావు, మాదిగ ఐక్యవేదిక మండల అధ్యక్షులు వేల్పుల భాస్కర్, మండల సహాయ కార్యదర్శి తడికమల్ల దిలీప్, సీతంపేట మాజీ ఉపసర్పంచ్ ఐక్యవేదిక ప్రత్యేక ఆహ్వానితులు మందరాజు, గౌరవ సలహాదారులు కత్తి వెంకన్న, ప్రత్యేక ఆహ్వానితులు మురిపిటి నాగేష్, మండల నాయకులు తోకల వెంకటేశ్వర్లు,రఫీ తదితరులు పాల్గొన్నారు.

## పాలన చేతగాని కాంగ్రెస్ ప్రభుత్వం చిల్లర రాజకీయం చేస్తుంది శ్రీకాంత్

ఓదెల/ పెద్దపల్లి మే 27(అక్షరం న్యూస్)



కాంగ్రెస్ పార్టీ పాలన చేతగాక చిల్లర రాజకీయం చేస్తుందనిసిరిసిల్ల క్యాంపు కార్యాలయం పై దాడి చేయడం చేతగాని పాలనకు నిదర్శనమని ఈ దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని శ్రీకాంత్ గౌడ్ తెలిపారు ఈ సందర్భంగా మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ నేషనల్ హెరాల్డ్ కేసు,మిస్ వరల్డ్ అవమాన ఘటన,ప్రజల దృష్టిని మళ్లించడానికే సిరిసిల్లలో ఇలాంటి కుట్రలు జరుగుతుంది..సిరిసిల్లలో మాజీ మంత్రి కేటీఆర్ క్యాంపు కార్యాలయంపై కాంగ్రెస్ దాడి చేయడం దారుణమైన చర్యని దీనిపై తీవ్రంగా ఖండిస్తున్న మన్నారు.

## సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



జనగామ జిల్లా / రఘునాథపల్లి/( అక్షరం న్యూస్) మే 27 : స్మార్ట్ ఫోన్ వాడే ప్రతి ఒక్కరు సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని ప్రొబేషనరీ ఎస్ఐ దిలీప్ అన్నారు మంగళవారం మండల కేంద్రం లోని బస్టాండ్ ఆవరణలో వరంగల్ సిపి ఆదేశాల మేరకు పోలీస్ కళాబృందం వారు యువత డ్రగ్స్, గంజాయి,గుట్కా వంటి మత్తు పదార్థాలకు బానిసగా మారి తమ జీవితాలను నాశనం చేసుకోవద్దంటు పాటలతో ప్రజలకు వివరించారు. అదేవిధంగా సైబర్ క్రైమ్స్ బెట్టింగ్స్, 1930,100 డయల్ పై అవగాహన కల్పించారు, ట్రాఫిక్ నిబంధనలపై అవగాహనలో భాగంగా ద్విచక్ర వాహన దారులు తప్పకుండా హెల్మెట్ ధరించాలని, మద్యం సేవించి వాహనం నడపరాదని, జాతీయ రహదారిపై ట్రాఫిక్ నిబంధనలు తప్పకుండా పాటించాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ కట్టమల్లు, నాగమణి, విలియం, వెంకటేశ్వర్లు, రత్నయ్య, పుల్ సింగ్, నారాయణ, శ్రీనివాస్ విక్రం రాజు , చిరంజీవి మండల ప్రజలు పాల్గొన్నారు.

# శేషగిరినగర్ గ్రామంలో ఆక్టివ్ టిబి కేస్ ఫైండింగ్ ప్రోగ్రాం క్యాంప్ లో పాల్గొన్న డాక్టర్లు నేహా అఫ్రిన్ డాక్టర్ శ్యాంప్రసాద్




భద్రాద్రి కొత్తగూడెం / కొత్తగూడెం / మే 27 (అక్షరం న్యూస్ )
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, లక్ష్మీదేవి పల్లి మండల కేంద్రంలోని. శేషగిరి నగర్ గ్రామపంచాయతీలో టీబీ ముక్త్ భారత్ క్యాంపియన్ లో భాగంగా. డి ఎం అండ్ హెచ్ ఓ.%�డ% జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు. టీవీ ప్రోగ్రాం ఆఫీసర్ వారి సూచనలతో. పెనగడప వైద్యాధికారి ఆదేశాల మేరకు. ఈ యొక్క కార్యక్రమం నిర్వహించడం జరిగింది..క్షయ వ్యాధి లక్షణాలు, రెండు వారాల నుంచి దగ్గు, జ్వరం, ఆకలి మందగించడం బరువు తగ్గడం, రాత్రిళ్లు చెమటలు పట్టడం, దగ్గినప్పుడు తెమడ లో రక్తం పడటం వంటివి ఉన్నట్లయితే దగ్గరలోని హాస్పటల్ కు వెళ్లి తెమడ పరీక్ష, ఎక్రే.పరీక్ష ద్వారా టీబీ నిర్ధారణ అయితే ఆరు నెలలు క్రమం తప్పకుండా మందులు వాడితే క్షయ వ్యాధిని పూర్తిగా నివారించవచ్చునని మరియు క్షయ వ్యాధి గ్రస్తుడు మందులు వాడుతున్న అంత కాలం నెల నెల ?1000 పోషణ భత్యం నిమిత్తం నిక్షయ పోషణ యోజన పథకం ద్వారా ఇవ్వడం జరుగుతుంది. క్షయ వ్యాధి అనుమానితుల కు జిల్లా కలెక్టర్ సహకారంతో అందింపబడిన,ఏ ఐ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అనుసంధానం కలిగిన హ్యాండ్ హెల్డ్ ఎక్రే పరికరము, ద్వారా చాతి పరీక్ష చేసి వారి వద్ద నుండి తెమడ శాంపిల్స్ సేకరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పెనగడప మెడికల్ ఆఫీసర్ డ్రా. నేహా అఫ్రీన్ హెచ్ ఇ ఓ. కారం. వెంకటేశ్వర్లు. మరియు హెచ్ వి, కారం,చిట్టెమ్మ, మరియు టీబీ సూపెర్వైసోర్ రాఫాల్, ఎం ఎల్ హెచ్ పి. లతా జ్ఞానేశ్వరి.ఆశా వర్కర్. సాలెపు దేవి. ఏఎన్ఎం.బట్టు. మౌనిక. కోఆర్డినేటర్ టీబీ అలెర్ట్ ఇండియక్ ఎన్జీవో.చిర్ర సాయి కృష్ణ. ఎక్రే. టెక్నీషియన్ , ఆర్ వి ఎస్ కే టీం . శేషగిరి నగర గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని. టీవీ క్షయ. ఎక్రే వంటి. స్కానింగ్లు తీసుకొని. సిబ్బందికి ధన్యవాదాలు తెలియజేశారు.

# అల్లునూర్ సీఓఈని బాలురకే కేటాయించాలని సీపీఐ ఎమ్ నేత సాంబశివ రావ్‌కువినతి



హైదరాబాద్ /మే 27 (అక్షరం న్యూస్)
భారత కమ్యూనిస్ట్ పార్టీ (సిపిఐ )23 వ మహాసభలకు ముఖ్య అతిథిగా వచ్చిన కొత్తగూడెం ఎమ్మెల్యే,సిపిఐ (ఎమ్) తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు ని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల విద్యార్థుల తల్లిదండ్రులు కలిసి వినతి పత్రం అందించారు.తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల ప్రతిభ పాఠశాల/కళాశాల కరీంనగర్(అలుగనూరు) ప్రీమియర్ సీవోఈ(కో-ఎడ్యుకేషన్) ని ఇదే విధంగా కొనసాగించడం లేదా ఉత్తర తెలంగాణలోని దళిత వర్గాల విద్యార్థుల ప్రయోజనాల దృష్ట్యా బాలురకు కేటాయించి, చింతకుంట బాలికల పాఠశాలను ప్రీమియర్ సీఓఈ గా మార్చాలని తల్లిదండ్రులు అభ్యర్థించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో వెనుకబడిన ప్రాంతంగా ఉన్నటువంటి ఉత్తర తెలంగాణ లోని దళిత నిరుపేద విద్యార్థులకు ఉన్నత ప్రమాణాలతో కూడిన ప్రభుత్వ గురుకుల విద్యను అందజేయాలనే సంకల్పంతో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వ0 ప్రత్యేక జీవోతో (జీవో ఎమ్ ఎస్ నంబర్ 78, డెటెడ్ 13-10-2006) ద్వారా ఏర్పాటు చేయబడిన సాంఘిక సంక్షేమ గురుకుల ప్రతిభ పాఠశాల కళాశాల అలుగునూరు (%జూజు%) కరీంనగర్ పాఠశాల అని.
జీవో ఎమ్ ఎస్ నంబర్ 78 డెటెడ్: 13-10-2006 ఉత్తర్వులలో పేర్కొనబడిన విషయమేమనగా, 2006-2007 విద్యా సంవత్సరం నుండి ఎంసెట్, ఐఐటీ లు, ఎన్ఐటీ లు, ఐఐఐటీ లు, వైద్య కళాశాలలలో ప్రవేశానికి 8వ తరగతి నుండి 2 సంవత్సరాల ఇంటర్మీడియట్ వరకు ప్రతిభావంతులైన ఎస్సీ విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ అందించడానికి ప్రభుత్వం ఈ అత్యుత్తమ విద్యాసంస్థను ఇంగ్లీష్ మాధ్యమంలో ప్రారంభించడం జరిగిందని అయిదు రోజుల క్రితం మంత్రి కి తెలియచేశారు.నిరుపేద, గ్రామీణ దళిత వర్గాల విద్యార్థులకు అత్యుత్తమ ప్రమాణాలతో కూడిన విద్యను చేరువ చేయడానికి కరీంనగర్ సీవోఈ ని స్థాపించారు, ఈ విద్యా సంస్థ స్థాపించబడిన నాటి నుండి నేటి వరకు అద్భుత ఫలితాలను సాధిస్తూ రాష్ట్రానికే తలమానికంగా నిలిచింది, రాష్ట్ర నలుమూలల నుండి ఈ విద్యాసంస్థలో చదువుకోవడానికి బాలబాలికలు ఎంతో ఆసక్తి చూపుతారు, మరీ ముఖ్యంగా ఉత్తర తెలంగాణ జిల్లాలలోని విద్యార్థులకు కరీంనగర్ సి.ఓ.ఈ అద్భుత అవకాశంగా మారింద%ఎ%ని,అంతేకాకుండా జాతీయ స్థాయిలో పోటీని తట్టుకునేలా తమ నైపుణ్యాలను పెంపొందించుకోవడానికి ఉత్తర తెలంగాణలోని విద్యార్థులకు ఏకైక అవకాశంగా ఈ పాఠశాల ఉండేదని,కానీ అద్భుత ఫలితాలను సాధిస్తూ తెలంగాణ రాష్ట్రానికి ప్రతిష్టను తీసుకొస్తున్న కరీంనగర్ సీఓఈ ని నిర్వీర్యం చేసే కుట్రలు జరుగుతున్నాయని, ఈ అలుగునూర్/కరీంనగర్ సి.ఓ.ఈ సాధించిన అద్భుత ఫలితాలను ఆదర్శంగా తీసుకునే తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థలో మరికొన్ని పాఠశాలలను సి.ఓ.ఈ లుగా మార్చారని, అందులో భాగంగా ఏర్పడినదే గౌలిదొడ్డి సీఓఈ కి, ఇలా సీఓఈ లకే మాతృ సంస్థ లాగా ఉన్నటువంటి కరీంనగర్/అలుగునూర్ సీఓఈ ని నేడు నిర్వీర్యం చేసే కుట్రలు జరుగుతున్నాయని,కావున తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల కరీంనగర్ (అలుగునూరు ) ప్రతిభ కళాశాల (సి.ఓ.ఈ) ని కాపాడండని, భవిష్యత్ తరాలకు ఉన్నత ప్రమాణాలతో కూడిన విద్యా సంస్థను బహుమతిగా ఇవ్వండిని వేడుకోవడం జరిగింది, పై విషయాలన్నిటినీ సావధానంగా విన్న సాంబశివరావు సానుకూలంగా స్పందించి ఈ పాఠశాల గత 17 సంవత్సరాలుగా అత్యుత్తమ ఫలితాలను అందిస్తూ తెలంగాణకే వన్నె తీసుకొచ్చిందని తెలంగాణలోనే మొట్టమొదటి సి ఓ ఈ అని ఇంతటి ప్రతిష్ట కలిగిన విద్యాసంస్థ పేద పిల్లల భవిష్యత్తు కోసం ఉండాలని ఇట్టి విషయాన్ని వెంటనే ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి ఈ పాఠశాలను యధావిధిగా కొనసాగించడానికి కృషి చేస్తానని తెలియజేశారు. ఇట్టి కార్యక్రమంలో చాడ వెంకట రెడ్డి,ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు మణికంఠ రెడ్డి,తల్లిదండ్రులు కర్క తిరుపతి రెడ్డి, కమలాకర్, అశోక్ తదితర విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# కొండా లక్ష్మణ్ బాపూజీని తెలంగాణ జాతిపితగా ప్రకటించాలి



(బెల్లంపల్లి అక్షరం, మే 27)
తెలంగాణ జాతిపిత ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ ఆశయాలను రాష్ట్రవ్యాప్తంగా ప్రజల్లోకి తీసుకెళ్లడానికి కొండా లక్ష్మణ్ బాపూజీ ఫెడరేషన్ హైదరాబాద్ వారు తెలంగాణ రాష్ట్ర పర్యటనలో భాగంగా మంగళవారం బెల్లంపల్లికి చేరుకోవడం జరిగింది. కొండా లక్ష్మణ్ బాబూజీ ఫెడరేషన్ ప్రచారకులు రాపోలు జ్ఞానేశ్వర్ బెల్లంపల్లి పద్మశాలి కుల బాంధవులందరికీ నిజాం నిరంకుశ వ్యతిరేక పోరాట యోధుడు జాతీయ ఉద్యమ నాయకుడు తెలంగాణ తొలి మలి దశ ఉద్యమ నాయకులు బడుగు బలహీనవర్గాల అభివృద్ధి కొరకు నిరంతరం శ్రమించి, సహకార వ్యవస్థను నిర్మించి సహకార సంఘాల ఏర్పాటు చేసి వారి జీవితంలో వెలుగు నింపడమే కాకుండా కుల సంఘాలతో పాటు బీసీ రిజర్వేషన్ల కోసం ఉద్యమించిన నాయకుడు ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ వారి ఆశయాలను ప్రచారం చేస్తూ తెలంగాణ వ్యాప్తంగా వారి ఆశయాలను తీసుకెళ్తూ బెల్లంపల్లిలో పద్మశాలి ప్రముఖులతో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశం లో కొండా లక్ష్మణ్ బాపుజీ ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ జాతిపితగా ప్రకటించాలని డిమాండ్ చేయడం జరిగింది. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం జూన్ రెండవ తారీఖు రోజు రాష్ట్రమంతటా కొండా లక్ష్మణ్ బాపూజీ నినాదాలతో వారి ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లడానికి బెల్లంపల్లిలో పుర ప్రముఖులు వివిధ బీసీ సంఘాల నాయకులతో కలసి పద్మశాలి పెద్దలు బాపూజీ ఆశయాలను ప్రజల్లోకి తీసుకో వెళ్లాలని నిర్ణయం తీసుకోవడం జరిగింది. ఈ సమావేశంలో తెలంగాణ పద్మశాలి సంఘం సంయుక్త కార్యదర్శి డి కొండ రాజలింగం , ఎగ్జిక్యూటివ్ నెంబర్ మెరుగు ప్రభాకర్ మార్కండేయ ఆలయ ప్రధాన కార్యదర్శి చిదిరాల ఉమా ప్రసాద్ , కోశాధికారి మంచికట్ల రాజుగారు, ప్రచార కార్యదర్శి సుంకె లక్ష్మీనారాయణ గుండేటి శంకర్ గారు క్యాతం శ్రీనివాస్ గ గుండేటి శ్రీనివాస్ , జంజిరాల శ్రీనివాస్ గారు గుండేటి శంకర్ మార్కండేయలయ మహిళా కమిటీ అధ్యక్షురాలు శోభ రాణి పాల్గొన్నారు
ఢీకొండ రాజలింగం మాట్లాడుతూ
బాపూజీ ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్తామని బాపూజీ బడుగు బలహీన వర్గాల కోసం ఎంతో పోరాటం చేశారని తెలిపారు చిదురాల ఉమా ప్రసాద్ ఆలయ సెక్రెటరీ మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో తెలంగాణకు జరుగుతున్న వివక్షణ చూసి తట్టుకోలేక ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాదనే దీనికి పరిష్కారం అని భావించి తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కోసం తన క్యాబినెట్ మంత్రి పదవిని తృన ప్రాయంగా రాజీనామా చేసిన మహనీయుడని గుర్తు చేసుకున్నారు.

## దొంగతనం కేసులో ఇద్దరు వ్యక్తులకు 10 నెలల జైలు శిక్ష మరియు 200 రూపాయల జరిమానా విధించిన జడ్జి

ఓదెల/ పెద్దపల్లి మే27(అక్షరం న్యూస్)

పోత్కపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో గల గుంపుల గ్రామంలోని శ్రీ రామభద్ర ఆలయం లోని హుండీ దొంగతనం కేసులో 10 నెలల జైలు శిక్ష మరియు 200 రూపాయల జరిమానా విధిస్తూ సుల్తానాబాద్ జ్యూడిషల్ మెజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ కోర్టు న్యాయమూర్తి శ్ది గణేష్ తీర్పు ఇచ్చారు. ఈ సందర్భంగా పోత్కపల్లి ఎస్సై దీకొండ రమేష్ తెలిపిన వివరాల ప్రకారం... గుంపుల రామభద్ర ఆలయ చైర్మన్ వేల్పుల రమేష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోత్కపల్లి పోలీస్ స్టేషన్ లో 16.07.2024 న ఫిర్యాదు చేయగా అప్పటి పోత్కపల్లి ఎస్.ఐ శ్రీ జి అశోక్ రెడ్డి గారు కేసు నమోదు చేసి,దర్యాప్తు చేసి కోర్టులో కోర్టులో చార్జిషీట్ ఫైల్ చేయగా అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ డి.శ్యాం ప్రసాద్ రావు సీ.డీ.ఓ జె. రాజు పి సి 2332 అండ్ లైజనింగ్ ఆఫీసర్ కోటేశ్వరరావు సాక్షులను హాజరు పరచగా జడ్జి సాక్షులను విచారించి నేరం రుజువు కావడంతో నిందితులు 1) బొబ్బిలి సదానందం గుంపుల గ్రామం 2) పొన్నాల శివశంకర్ పాల్వంచ జిల్లా భద్రాద్రి కొత్తగూడెం లకు 10 నెలల జైలు శిక్ష మరియు 200 రూపాయల జరిమానా విధిస్తూ జ్యూడిషల్ మెజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ ఫోర్ట్ న్యాయమూర్తి తీర్పు ఇచ్చినట్లు తెలిపారు. కేసులో నిందితులకు శిక్ష పడేలా కృషి చేసిన ప్రస్తుత పోత్కపల్లి ఎస్సై దీకొండ రమేష్ సుల్తానాబాద్ సిఐ సుబ్బారెడ్డి, లను పెద్దపల్లి ఏసిపి శ్రీ జి. కృష్ణ లని రామగుండం పోలీస్ కమిషనర్ శ్రీ అంబర్ కిషోర్ ఝూ ఐ.పి.ఎస్ అభినందించారు.

## ఎమ్మార్వో పున్నమి చందర్ కు ఆత్మీయ వీడ్కోలు సభ..

**ప్రజలు బాధలు వినడంతో ప్రజల మనిషి అయ్యారు, వారి పనితీరు అమోఘం: బీపీ నాయక్**



ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ మే 27 /వైరా (అక్షరంన్యూస్)

బోనకల్ ఎమ్మార్వో శ్రీ అనిశెట్టి పొన్నం చందర్ బదిలీపై వెళుతున్న సందర్భంగా ఏర్పాటుచేసిన వీడ్కోలు సమావేశంలో కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు బీపీ నాయక్ పాల్గొని ఎమ్మార్వో దంపతులకు శాలువాతో సత్కరించి ఆత్మీయ వీడ్కోలు సందేశాన్ని మెమొంటో రూపంలో అందజేశారు.పున్నం చందర్ విశిష్ట సేవలను, పనితనాన్ని, నాయకత్వాన్ని ప్రత్యేకంగా ప్రశంసించారు. ప్రజావాణి కార్యక్రమం ద్వారా పేద బడుగు బలహీన వర్గాల బాధలను సమస్యలను ఓపిగ్గా విని పరిష్కారానికి చొరవ విధానంతో వారి యొక్క సామర్థ్యం మరియు నిడారంభత సరళత తెలియజేస్తాయని. సవాళ్లను ధైర్యంతో ఎదుర్కొన్న వారి విధానం సమస్యలను వివేకంతో పరిష్కరించిన వారి నైపుణ్యం ఎంతోమంది ఉద్యోగస్తులకు, అధికారులకు మార్గదర్శం స్ఫూర్తిదాయకమని కొనియాడారు. మండల ప్రజలకు నిబద్ధత తో పని చేసిన వారికి మండల ప్రజల తరఫున కృతజ్ఞతలు తెలియజేశారు. ముందుకు సాగే వారి మార్గంలో అనేక విజయాలతో పాటు వ్యక్తిగత జీవితంలో సుఖ సంతోషాలు ఉండాలని శుభాకాంక్షలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పలు పార్టీల రాజకీయ నాయకులు, రేషన్ డీలర్లు, మండల అధికారులు, మహిళలు, సానుభూతిపరులు మరియు పత్రికా విలేకరులు తదితరులు పాల్గొన్నారు.

## వైరా మాజీ ఎమ్మెల్యే బానోతు మదన్ లాల్ గుండెపోటుతో మృతి...




ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ మే 27 /వైరా (అక్షరంన్యూస్)

ఖమ్మం జిల్లా రఘునాథపాలెం మండలం ఈర్లపూడి గ్రామానికి చెందిన బానోత్ మదన్ లాల్ ,గోపాల్ నాయక్ లక్ష్మీ రంగమ్మ దంపతుల మూడో కుమారుడు .మదన్ లాల్ భార్య మంజుల, కొడుకు మృగేందర్ లాల్ ,కూతురు మనిషా లక్ష్మి ఉన్నారు, మురుగేందర్ లాల్ కు ఐఏఎస్ శ్వేతతో వివాహం అయింది. ప్రస్తుతం వారు కోయంబత్తూర్ లో జీఎస్టీ కమిషనర్ గా కుమారుడు మృగేందర్ లాల్ , జాయింట్ కలెక్టర్ గా కోడలు శ్వేతా విధులు నిర్వహిస్తున్నారు .కూతురు మనీషా లక్ష్మి కి అశోక్ తో వివాహం అయింది. అశోక్ నాగపూర్ లో సింగరేణి లో ఉద్యోగం చేస్తున్నాడు. 1983 నుండి 1985 వరకు ఉపాధ్యాయుడిగా కామేపల్లి మండలం ఆబ్బాస్ గ్రామంలో పనిచేశాడు, తర్వాత ఉపాధ్యాయునికి ఉద్యోగానికి రిజైన్ చేశాడు ,1989లో స్టేట్లో ఫస్ట్ ర్యాంకు సాధించి ఎస్సై గా సెలెక్ట్ అయ్యాడు. పిడిఎస్ లో పనిచేసిన సమయంలో ఉన్న కేసుల వలన ఉద్యోగానికి పోకుండా వదులుకున్నాడు

లిమదన్ లాల్ రాజకీయ ప్రస్తావంలి1995 ఎంపీటీసీగా గెలిచిన మదన్లాల్ రిజైన్ చేసి 1996 నుండి 2001 వరకు సర్పంచ్ గా ఉన్నారు.2001నుండి 2007 వరకు బార్య మంజుల సర్పంచ్ గా ఉన్నారు.2007 నుంచి 2011 మదన్ లాల్ సర్పంచ్ గా ఉన్నారు.2009 లో ఇండిపెండెంట్ అభ్యర్థిగా పోటీ చేశాడు 2014లో వైసీపీ తరఫున వైరా ఎమ్మెల్యేగా గెలిచిన మదన్లాల్ టీఆర్ఎస్ లో చేరారు 2018 వరకు ఎమ్మెల్యేగా కొనసాగారు తర్వాత జరిగిన శాసనసభ ఎన్నికల్లో ఓడిపోయారు మదన్లాల్ వైరా నియోజకవర్గ బిఆర్ఎస్ ఇన్చార్జిగా ఉన్నారు. విద్యార్థి దశలో పిడిఎఫ్సిలో చురుకైన నాయకత్వంతో మదన్లాల్ పనిచేశాడు.

# కోట ఆత్మహత్యల రహస్యం ఛేదించేదెవరు?



మే27(అక్షరం న్యూస్)

విద్యార్థుల ఆత్మహత్యలు ఆందోళన కలిగిస్తున్నాయి. ముఖ్యంగా రాజస్థాన్ కోటలో నీట్ పరీక్షల కోచింగ్ వెళుతున్న విద్యార్థులు పిట్టల్లా రాలుతున్నారు. తాజాగా కాశ్మీర్‌కు చెందిన ఓ అమ్మాయి బలవన్మరణం చెందింది. ఇటీవలే కోట ఆత్మహత్యలపై సుప్రీం తీవ్ర విచారం వ్యక్తం చేసింది. కోటలోనే ఎందుకు ఎక్కువగా ఆత్మహత్యలు జరుగుతున్నాయన్నది భేతాళ కథల్లా మారింది. ఇప్పటి వరకు అక్కడ పిల్లలు ఎందుకు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారో గుర్తించడం లేదు. గతంలో ఐఐటిల్ల వరుసగా ఆత్మహత్యలు కలవర పెట్టేవి. తరవాత మన తెలుగు రాష్ట్రాల్లో నారాయణ, చైతన్య కాలేజీల్లో చదువుకునే వారిలో ఆత్మహత్యలు కనిపించేవి. ఇప్పటికీ ఈ రెండు కాలేజీల్లో ఐఐట కోచింగ్ తీసుకుంటున్న విద్యార్థులు అడపాదడపా ఆత్మహత్యలకు పాల్పడుతూనే ఉన్నారు. ఉన్నత విద్యావంతులు కావమెలా ఉన్నా అసలు ప్రాణాలు తీసుకుంటున్న విద్యార్థులతో తల్లిదండ్రులు గుండెశోకంతో తల్లడిల్లుతున్నారు.దేశంలో రాజస్థాన్ కోటా నీట్ పోటీ పరీక్షలకు కోచింగ్ ఇచ్చేందుకు ప్రసిద్ధి చెందిన ప్రాంతంగా ప్రచారంలో ఉంది. ఇక్కడ కోచింగ్ తీసుకున్న విద్యార్థులకు మంచి మార్కులు వస్తాయని అనేక మంది భావిస్తుంటారు. ఈ ప్రాంతంలో ఇటీవల కాలంలో కోచింగ్ కోసం వచ్చిన విద్యార్థుల ఆత్మహత్యలు కూడా పెరుగుతున్న తీరు ఆందోళన కలిగించేదిగా ఉంది. గతంలో ఇదే విషయంలో సుప్రీంకోర్టు సైతం అక్కడి రాష్ట్ర ప్రభుత్వాన్ని మందలించింది. ఈ సంవత్సరం కోటాలో జరిగిన 14 ఆత్మహత్యలకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకుంటోందని సుప్రీంకోర్టు ప్రశ్నించింది. ఈ విషయాన్ని తేలికగా తీసుకోకూడదని, తీవ్రంగా పరిగణించాలని కూడా చెప్పింది. ఈ విషయంలో కోటా ఎస్పీకి కూడా కోర్టు సమన్లు

జారీ చేసింది. ఈ క్రమంలోనే తాజాగా మరో 18 ఏళ్ల విదార్థిని సూసైడ్ చేసుకుంది. జమ్మూ కశ్మీర్ నివాసి అయిన విద్యార్థిని జీషాన్ నీట్ కోసం ప్రిపేర్ అయ్యేందుకు నెల రోజుల క్రితం కోటాకు వచ్చారని మహావీర్ నగర్ పోలీస్ స్టేషన్ అధికారి ఒకరు తెలిపారు. ఆ విద్యార్థిని మహావీర్ నగర్ ప్రతాప్ కూడలి వెనుక అద్దె ఇంట్లో ఉండేది. ఈ క్రమంలోనే అద్దె ఇంట్లోని ఒక గదిలో విద్యార్థిని ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుంది. దీంతో పోలీసులు ఆ విద్యార్థిని గురించి, ఆమె పరిచయస్తులు, స్నేహితుల గురించి సమాచారాన్ని సేకరిస్తున్నారు. పోలీసులు ఇచ్చిన సమాచారం ప్రకారం ఆ విద్యార్థిని చివరగా జమ్మూ కశ్మీర్‌లో బుర్హాన్ అనే వ్యక్తితో మాట్లాడుతున్నట్లు చెప్పారు. మాట్లాడుతూనే ఆ విద్యార్థిని తన గదికి వెళ్లిందన్నారు.

ఆ క్రమంలో బుర్హాన్ తన ఫోన్ డిస్‌కనెక్ట్ చేసి, కోటాలో తనకు తెలిసిన ఒక అమ్మాయికి సమాచారం ఇచ్చి, జీషాన్ దగ్గరకు వెళ్ళమని అడిగినప్పుడు ఈ విషయం వెలుగులోకి వచ్చింది. ఆ పరిచయస్థురాలైన అమ్మాయి ఆమె ఇంటికి చేరుకునేసరికి, గది గేటు లోపలి నుంచి మూసి ఉంది. ఆ తరువాత, సమీప ప్రాంతాల వారికి విషయం తెలిపి గది డోర్ కట్టర్‌తో కత్తిరించగా, విద్యార్థిని లోపల ఫ్యాన్‌కు వేలాడుతూ కనిపించింది. ఆ సమయంలో ఆత్మహత్య చేసుకున్న గదిలో ఉరిని నిరోధించే ఫ్యాన్స్ లేవని పోలీసులు చెబుతున్నారు. ఘటనా స్థలంలో పోలీసులకు ఎలాంటి సూసైడ్ నోట్ దొరకలేదు. ఈ ఆత్మహత్యపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. అయితే కోటాలో ఫ్యాన్ సూసైడ్ మరణాలను నిరోధించేందుకు ఆ ప్రాంతాల్లోని హాస్టళ్లు సహా విద్యార్థులకు అద్దెకు ఇచ్చే గదుల్లో స్ప్రింగ్‌తో వేలాడే ఫ్యాన్లను అమర్చాలని గతంలో ప్రభుత్వం ఆదేశించింది. వాటిని ఉపయోగించడం వల్ల ఫ్యాన్ సూసైడ్ మారణాలను అరికట్టవచ్చని తెలిపింది. కానీ ఈ విధానాన్ని అక్కడి వారు పాటించకపోవడం కూడా వారి మరణాలకు మరింత అవకాశాలు పెరుగుతున్నాయని పలువురు వాపోతున్నారు. దీంతోపాటు గతంలో నీట్

కోచింగ్ సమయంలో తక్కువ మార్కులు వచ్చిన వారిపై కూడా ఒత్తిడి పెరిగి ఆత్మహత్యలు చేసుకున్న కేసులు వెలుగులోకి వచ్చాయి. అయితే ఒత్తిడి వల్ల ఆత్మహత్యలు చేసుకుంటున్నారా లేక మరేదైన కారణం ఉందా అన్నది అంతు చిక్కడం లేదు. ఈ దిశగా పోలీసులు కూడా పెద్దగా దర్యాప్తు చేపట్టడం లేదు. సుప్రీం ఆదేశాలతో కదులుతారా లేదా అన్నది కూడా అనుమానమే. ఇప్పటి విద్యార్థులకు పరీక్షలు వాటి ఫలితాలు జీవన్మరణ సమస్యలుగా మారాయి. నూటికి నూరు శాతం మార్కులు, అత్యుత్తమ ర్యాంకులు కొలబద్దలుగా నిలిచాయి. పోటీ ప్రపంచపు తూకపు రాళ్లలో ఒక్క గ్రాము అటు ఇటూ అయినా విద్యార్థులు బలవన్మరణా లకు పాల్పడుతున్నారు. కోటలోనే కాదు ఇంటర్, టెన్త్ ఫలితాలు తమకు అనుకూలంగా రాకున్నా విద్యార్థులు ఆత్మహత్యలకు తెగిస్తున్నారు. పరీక్షలో ఫెయిల్ కావడాన్ని తట్టుకోలేక పోతున్నారు. ఇకపోతే ఎపిలో ఇటీవల విడుదలైన పదవ తరగతి పరీక్ష ఫలితాల తరువాత నలుగురు, ఇంటర్మీడియట్ ఫలితాల తరువాత ఇద్దరు ఆత్మహత్యలకు పాల్పడినట్లు వచ్చిన వార్తలే నిదర్శనం. వెలుగు చూడనివి ఇంకొన్ని ఉండవచ్చు. ఒక అధ్యయనం ప్రకారం రాష్ట్రంలో ప్రతిరోజూ ఒక విద్యార్థి బలవన్మరణం పాలవుతున్నాడు. వీరిలో అత్యధికులు ప్రైవేటు, కార్పొరేట్ విద్యాసంస్థలకు చెందిన వారేనన్న విషయం ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. ఈ పోటీ ప్రపంచంలో విద్య, వైద్యం, గౌరవప్రదమైన జీవితం వంటి కనీస అవసరాలు సామాన్యులకు ఎండమావులుగా మారుతున్నాయి. వాటి కోసమే తల్లిదండ్రులు తమ చిన్నారులను పరీక్షల, ర్యాంకుల ఎడారుల్లో పరుగులు పెట్టిస్తున్నారు. ప్రైవేటు, కార్పొరేట్ విద్యాసంస్థల్లో పని చేసే టీచర్లు , అధ్యాపకులదీ ఇదే స్థితి. ఎప్పటికప్పుడు కొత్త ర్యాంకర్లను ఉత్పత్తి చేయకుంటే వేలాడుతున్న కత్తి వారి మెడమీద పడటం ఖాయం! ఈ భయోత్పాత స్థితే అభం, శుభం తెలియని పసిపిల్లలకు మరణశాసన మౌతోంది. ఈ పరిస్థితి మారాలంటే ప్రజల కనీస అవసరాలు తీర్చడానికి ప్రభుత్వం పూనుకోవాలి. వాటిని ప్రాథమిక హక్కులుగా మార్చాలి. తమకు నచ్చిన అంశంపై విద్యార్థులు దృష్టి సారించాలి. పూర్తి స్థాయిలో అధ్యయనం చేయాలి. అందుకు అవసరమైన కనీస సౌకర్యాలు కల్పించడం ప్రభుత్వాల బాధ్య! ఆ బాధ్యతను అవి నెరవేర్చకుంటే నిలదీయాలి. పోటీలు పడే విద్యను దూరం చేయాలి. మంచి వాతావరణంలో పాఠాలు నేర్పే ప్రయత్నాలు మొదలవ్వాలి. అప్పుడే విద్యారంగం బాగు పడుతుంది. అలాగే ఆత్మహత్యల నిరోధం తగ్గుతుంది. వారిలో ఆత్మస్థైర్యం పెంచేలా బోధనలు సాగాలి. ర్యాంకులు రాకుంటే జీవితం లేదన్న భావన నుంచి బయటపడేయాలి.

# ఎస్సీ, ఎస్టీ, వెనుకబడిన వర్గాల పట్ల వివక్ష

**ఉన్నత పోస్టుల భర్తీలో మోడీ నిర్లక్ష్యం: రాహుల్**

న్యూఢిల్లీ,మే27 (అక్షరంన్యూస్)

ఎస్సీ, ఎస్టీ, ఇతర వెనుకబడిన వర్గాల వారి పట్ల మోడీ ప్రభుత్వం వివక్ష చూపుతోందని రాహుల్ తీవ్రంగా విమర్శించారు. ఉన్నత విద్యా సంస్థల్లో ఎస్సీ, ఎస్టీ, ఓబిసి తరగతుల చెందిన వారి పట్ల మోడీ ప్రభుత్వం చూపుతున్న వివక్షను వ్యవస్థాగత వివక్షగా రాహుల్ అభివర్ణించారు. ఈ తరగతులకు చెందిన అర్హత కలిగిన అభ్యర్థులను ఎన్ఎఫ్ఎస్ (నాట్ ఫౌండ్ సూటబుల్) అని తిరస్కరిస్తున్నారు. ఇది మనువాదం యొక్క కొత్త రూపం అని రాహుల్ ఆరోపించారు. ఈ మేరకు ఆయన మంగళవారం ఎక్స్ పోస్టులో పేర్కొన్నారు. 'అర్హత కలిగిన ఎస్సీ, ఎస్టీ, ఓబిసి తరగతులకు చెందిన అభ్యర్థులను నాయకత్వ పాత్రల నుండి మినహాయించడానికి కేంద్రం ఉద్దేశపూర్వకంగానే వారిని అనర్హులుగా మార్చేస్తుంది. ఢిల్లీ విశ్వవిద్యాలయంలో 60 శాతం రిజర్వ్‌డు ప్రొఫెసర్ పోస్టులు, 30 శాతం అసోసియేట్ ప్రొఫెసర్



పదవులు ఖాళీగా ఉన్నాయి. సమానత్వానికి విద్య ఒక సాధనం అనే బిఆర్ అంబేద్కర్ దృక్పథాన్ని మోడీ ప్రభుత్వం దెబ్బతీస్తోంది. ఎస్సీ, ఎస్టీ, ఓబిసిలకు చెందిన వారిని ఉద్దేశపూర్వకంగానే 'నాట్ ఫౌండ్ సూటబుల్' అని తిరస్కరిస్తున్నారని అభిప్రాయపడ్డారు. కేంద్రం ఈవిధమైన చర్యలతో రాజ్యాంగంపై దాడి చేస్తోంది. సామాజిక న్యాయ ద్రోహానికి పాల్పడుతోంది. ఐఐటిలు, కేంద్ర విశ్వవిద్యాలయాలు ఇలా అన్నిచోట్ల వీరిపై కుట్ర జరుగుతోంది. వీరు చేసే పోరాటం విద్య కోసమో, ఉపాధి కోసమో చేసే పోరాటం కాదు. ఇది హక్కులు, గౌరవం, భాగస్వామ్యం కోసం చేసే పోరాటమని' అని ఎక్స్ పోస్టులో పేర్కొన్నారు. తాను ఢిల్లీ యూనివర్సిటీ– స్టూడెంట్ యూనియన్ (డియుఎస్‌యు) విద్యార్థులతో మాట్లాడానని.. బిజెపి, ఆర్ఎస్ఎస్‌లు అమలు చేస్తున్న రిజర్వేషన్లకు వ్యతిరేక చర్యపై పోరాటం చేస్తామని ఆయన అన్నారు.

## ఎన్టీఆర్ ఓ రాజకీయ సంచలనం

**భారత రాజకీయాల్లో చెరగని ముద్ర**

**ఎన్టీఆర్ చరిత్ర భవిష్యత్ తరాలకు ఆదర్శం**

విజయవాడ,మే27 (అక్షరంన్యూస్) భారత రాజకీయాల్లో చిరస్మరణీయమైన పాత్ర పోషించిన దురంధురడు దివంగత నందమూరి తరాకరామావు. ఉమ్మడి ఎపిలో రాజీయ పార్టీ పెట్టి అద్భుతమైన పాలనతో పేదల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన అజరామరుడు ఎన్టీఆర్. ఆయన ఓ వ్యక్తి కాదు శక్తి.. ఆయన ఓ సాహస శక్తి. ఆయనొక సంచలనం, తెలుగువాడి విశ్వరూపం. ఆయన ఆత్మగౌరవ నినాదం తెలుగుజాతి గుండెల్లో నేటికీ మారుమోగుతూనే ఉంది. మనం ఎక్కడ పుట్టాం, ఎలా పుట్టామన్నది ముఖ్యం కాదు. ఆ ప్రాంతానికి, ఆ జాతికి ఏం చేశాం, వారిలో ఎంత స్ఫూర్తిని నింపామన్నది ముఖ్యం. అలాంటి కారణ జన్ముడు, యుగపురుషుడు ఎన్టీఆర్. జీవితాంతం అలానే నడిచి, నడిపించి రాజకీయాలను కొత్త మలుపు తిప్పిన అపర మేధావి. ఎన్టీఆర్ ఏ నిర్ణయం తీసుకున్నా అది జనహితమే... అదో సంచలనం. ఐదు దశాబ్దాలు సినీ, రాజకీయ, సామాజిక రంగాల్లో తెలుగువారి ఆశలను, ఆశయాలను బాగా ప్రభావితం చేశారు. రాజకీయ, సినీరంగంపైనే కాదు.. యావత్ తెలుగు నేలపై ఎన్టీఆర్ పేరు చెరగని సంతకం అని చెప్పక తప్పదు. ఆయన రాజకీయంగా వేసిన ప్రతి అడుగూ ఓ సంచనలమే. పేదలకు పట్టెడన్నం పెట్టాలని తీసుకున్న నిర్ణయమే కిలో రెండు రూపాయల బియ్యం. అయితే ఎంతగా ఆయన పేదల కోసం పనిచేశారో..అంతగా సొంత మనుషుల చేతిలో దగాపడ్డారు. అల్లుడు చంద్రబాబే ఆయనకు వెన్నుపోటు పొడిచారు. అధికారాన్ని లాగేసుకున్నారు. అందుకు ఆయన తనయులను పావులుగా వాడుకున్నారు. దానికి అధికార మార్పిడి అన్న ముసుగేశారు. ఎన్టీఆర్ రాజకీయరంగ ప్రవేశం చేసే నాటికి రాష్ట్రంలో రాజకీయ శూన్యత, అస్థిరత్వం నెలకొని ఉన్నాయి. తెలుగు జాతికి, భాషకు గుర్తింపు లేకుండా పోయింది. ఆనాటి ఢిల్లీ కాంగ్రెస్ పెద్దలు ఏడాదికి నలుగురు ముఖ్యమంత్రులను మారుస్తూ తెలుగువాడి ఆత్మగౌరవాన్ని హస్తినాపురంలో అణాపైసలకు అమ్మకానికి పెట్టారు. ఆ నేపథ్యంలో 1982 మార్చి 29న న్యూ ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో పార్టీని ప్రకటించారు. తెలుగుజాతి ఆత్మగౌరవం, సామాజిక న్యాయం, ప్రజాసంక్షేమం అనే సిద్ధాంతాలపై తెలుగుదేశం పార్టీ నిర్మితమైంది. 9 నెలల పాటు అవిశ్రాంతంగా పల్లెలు, పట్టణాలు, నగరాలు కలియ తిరిగారు. జనం మైళ్లకు మైళ్లు నడుచుకుంటూ ఆ యుగపురుషుడిని ఒక్కసారి చూడాలని, ఆయన ప్రసంగం వినాలని అధిక సంఖ్యలో హాజరయ్యేవారు. సామాజిక న్యాయాన్ని, సంక్షేమ రాజ్యాన్ని ఉద్బోధించి ఉద్రూతలూగిస్తూ వారిలో ఆవేశం రగిల్చారు. నేడు దేశంలో అమలవుతున్న సంక్షేమ పథకాలన్నిటికీ ఎన్టీఆరే ఆద్యుడు. 'తెలుగుదేశం పిలుస్తోంది.. రా! కదలి రా!' అంటూ నినదించారు. చైతన్యరథమే వేదికగా జన సముద్రాలను తన ప్రసంగాలతో ఉప్పొంగిస్తూ ఊరడించేవారు. 'చెయ్యెత్తి జైకొట్టు తెలుగోడా' అని పిలుస్తూ ప్రజలను ఉత్సాహపరిచేవారు. తాను అధికారంలోకి రాగానే సంక్షేమ రాజ్యం స్థాపిస్తానని వాగ్దానం చేసి మాట నిలుపుకున్నారు.

## షష్టిపూర్తి ఓ ఫ్యామిలీ డ్రామా

**దర్శకుడు పవన్ ప్రభ వెల్లడి**




డా. రాజేంద్ర ప్రసాద్, నటి అర్చన ప్రధాన పాత్రల్లో రూపేశ్ హీరోగా, నిర్మాతగా మా ఆయి ప్రొడక్షన్స్ పతాకంపై పవన్ ప్రభ తెరకెక్కించిన చిత్రం 'షష్టిపూర్తి'. ఈ మూవీలో ఆకాంక్ష సింగ్ ప్రధాన పాత్రను పోషించారు. ఈ సినిమాను మే 30న విడుదల చేయబోతోన్నారు. ఈ సందర్భంగా దర్శకుడు పవన్ ప్రభ మూవీ విశేషాలను మీడియాకు వివరించారు. షష్టిపూర్తి' గురించి చాలా చోట్ల తిరిగాను. ఇళయరాజా గారు కావాల్సిందే అని ముందు నుంచీ ఫిక్స్ అయ్యాను. ఇళయరాజా గారు ఎలా వస్తారు? అని చాలా మంది అంటుండేవారు. ఫ్యామిలీ డ్రామాకు ఎక్కువ క్యాస్టింగ్ కావాల్సి ఉంటుంది. ఇలాంటి చిత్రాలకు డేట్లు- అడ్జస్ట్ అవ్వాలి. షూటింగ్‌కి టైం పడుతుంది. కానీ నేను ఈ సినిమానే చేయాలని ఫిక్స్ అయ్యాను. అందుకే ఇన్నేళ్లు పట్టింది. మాది చాలా పెద్ద ఉమ్మడి కుటుంబం. నాకు అందరి ప్రేమ తెలుసు. తాతయ్య, అమ్మమ్మ, నానమ్మ, పిన్నమ్మ, పెద్దమ్మ, మేనత్త ఇలా అందరి మధ్య పెరిగాను. కానీ ఇప్పుడు కొందరికి అమ్మానాన్నలు కూడా బరువు అవుతున్నారు. నడి రోడ్డు మీద వారిని వదిలేస్తున్నారు. అమ్మానాన్నల గొప్పదనాన్ని, ప్రేమ విలువను చెప్పాలనే ఉద్దేశంతోనే 'షష్టిపూర్తి'ని తీశాను. షష్టిపూర్తి' విషయంలో నేను ముందు నుంచీ చాలా క్లారిటీతో ఉన్నాను. రాజేంద్ర ప్రసాద్ గారు, అర్చన గారిని నేను మళ్లీ రెండో టేక్ అని అడగాలంటే ఎంత ధైర్యం కావాలి. ఎందుకు అని వారు ప్రశ్నిస్తే.. సమాధానం చెప్పేలా, క్లారిటీ- ఇచ్చే స్థాయిలో నేను ప్రిపేర్ అవ్వాలి. అసలు వాళ్లు ఎలా చేయాలో చెప్పే స్థాయిలో నేను ఉండాలి. వాళ్లని యంగ్ లుక్‌లోకి తీసుకెళ్లి.. మళ్లీ ఓల్డ్ లుక్‌లోకి తీసుకు వచ్చాను. ఓ స్ట్రిక్ట్ మదర్ ఎలా ఉంటారో అలానే చూపించాను.

ఓ జోవియల్ ఫాదర్ ఎలా ఉండాలో అలా రాజేంద్ర ప్రసాద్ గారిని చూపించాను. పాటల సిట్యువేషన్‌ను తీసేసి కథను చెప్పమని ఇళయరాజా గారు అన్నారు. ఎక్కడ పాట రావాలో నేను చెబుతాను అని ఆయనే చెప్పారు. ఇక ఫస్ట్ కంపోజిషన్ కోసం మళ్లీ వెళ్లాం. సిట్యువేషన్ చెప్పిన వెంటనే హార్మోనియం మీద పల్లవి ప్లే చేసి వినిపించారు. 'ఇది సరిపోతుందా? మీరు ఆశించినట్టుగా ఉందా? ఇంకా ఏమైనా -చేద్దామా?' అని ఇళయరాజా గారు అన్నారు. ప్రతీ పాటకు మాకు ఎన్నో ఆప్షన్స్ ఇచ్చారు. అన్ని పాటల్ని క్షణాల్లో కంపోజ్ చేసి ఇచ్చారు. చైతన్య ప్రసాద్ , రెహమాన్ , కీరవాణి ఈ చిత్రానికి మంచి పాటలు రాశారు. రూపేశ్, ఆకాంక్ష ఇద్దరూ అద్భుతంగా నటించారు. రూపేశ్ కారెక్టర్‌లో చాలా షేడ్స్ ఉంటాయి. ఆకాంక్ష అచ్చమైన తెలుగమ్మాయి పాత్రలో కనిపిస్తారు. ఆమె పాత్ర చాలా కొత్తగా ఉంటుంది. ఈ సినిమా తరువాత ఆమెకు మరింత మంచి భవిష్యత్తు ఉంటుంది. 'షష్టిపూర్తి' అనేది పూర్తిగా కల్పిత చిత్రమే. ఇందులో ఉండే పాత్రల్లా బయట బతకలేరు. రాజేంద్ర ప్రసాద్ గారు పోషించిన పాత్ర బయట కనిపించదు. ఇలాంటి కథను నమ్మి పెట్టుబడి పెట్టడం అంటే మామూలు విషయం కాదు. మనం కథను చెప్పేటప్పుడు.. మనం ఏం ఫీల్ అవుతామో.. అవతల ఉన్న నిర్మాత కూడా అదే ఫీల్ అయితే సినిమా ముందుకు వస్తుంది. ఇలాంటి చిత్రాల్ని డైరెక్ట్ చేయడం కంటే ప్రొడ్యూస్ చేయడం కష్టం. మంచి ఫ్యామిలీ ఎమోషనల్ డ్రామాగా మా 'షష్టిపూర్తి' రాబోతోంది. కొన్ని రోజుల పాటు- ఈ చిత్రం అందరినీ వెంటాడుతూ ఉంటుంది. నా చిత్రం పెరుగన్నం లాంటిది. సెన్సార్ వాళ్లు మా చిత్రానికి ఒక్క కట్ కూడా చెప్పలేదు.

## ఐపీఎల్ ఫైనల్‌కు భారత త్రివిధ దళాలు

ఐపీఎల్ ముగింపు దశకు చేరుకుంది. జూన్ 3న అహ్మదాబాద్ నరేంద్రమోదీ స్టేడియంలో ఫైనల్ మ్యాచ్ జరగనుంది. అయితే ఈ ఫైనల్‌ను కాస్త ప్రత్యేకంగా మార్చేందుకు బీసీసీఐ కీలక నిర్ణయం తీసుకుంది. 'ఆపరేషన్ సిందూర్'ను విజయవంతం చేసిన భారత సాయుధ దళాలను ఫైనల్? మ్యాచ్?కు ఆహ్వానించింది. ఈ సందర్భంగా వారిని సత్కరించాలని బోర్డు నిర్ణయించింది. ఈ విషయాన్ని మంగళవారం బీసీసీఐ కార్యదర్శి దేవజిత్ సైకియా వెల్లడించారు. 'ఆపరేషన్ సిందూర్‌ను మన సాయుధ దళాలు విజయవంతం చేశాయి. ఆ సమయంలో భారత సాయుధ దళాలు ప్రదర్శించిన శౌర్య, పరాక్రమాలు అద్భుతం. దేశ రక్షణ కోసం వారి నిస్వార్థ సేవ దేశానికే స్ఫూర్తిదాయకం. అందుకే ఐపీఎల్ క్లోజింగ్ సెలబ్రేషన్స్? మన సాయుధ దళాలకు గౌరవార్థం అంకితం ఇవ్వాలని నిర్ణయించాం. ఈ కార్యక్రమానికి ఆర్మీ చీఫ్ జనరల్ ఉపేంద్ర ద్వివేది, వాయుసేనాధిపతి ఎయిర్ చీఫ్ మార్షల్ అమర్ ప్రీత్ సింగ్, నేవీ చీఫ్ అడ్మిరల్ దినేశ్ కె.త్రిపాఠి, మిలిటరీ టాప్ ర్యాంక్ అధికారులు, పలువురు జవాన్లను ముగింపు వేడుకకు ఆహ్వానించాం. క్రికెట్ అంటే చాలా మందికి ఇష్టం. కానీ, దేశ సార్వభౌమత్వం, సమగ్రత, భద్రత కంటే ఏదీ ఎక్కువ కాదు' అని సైకియా వెల్లడించారు.


# ఆర్సీబీకి అత్యంత కీలకం



65 రోజులుగా జరుగుతున్న ఐపీఎల్ 2025 చివరి దశలో ఇవాళ చివరి మ్యాచ్ లక్నో వేదికగా జరగనుంది. ఆర్సీబీ వర్సెస్ లక్నో సూపర్ జెయింట్స్ మధ్య జరగనున్న ఈ మ్యాచ్ ఆర్సీబీకు అత్యంత కీలకంగా మారింది. ఇప్పటికే ప్లే ఆఫ్‌కు చేరినప్పటికీ ఇవాళ గెలిస్తే టాప్ 2 లో చేరుతుంది. ప్రయోజనం పొందుతుంది. టాప్ 2లో చేరేందుకు రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు, విజయంతో సీజన్ ముగించేందుకు లక్నో సూపర్ జెయింట్స్ ఇవాళ తలపడనున్నాయి. ఐపీఎల్ 2025 సీజన్ 18లో ప్లే ఆఫ్ నాలుగు జట్లు ఎప్పుడో ఖరారైనా ఇవాళ్టి మ్యాచ్‌కు ప్రాధాన్యత ఏర్పడింది. ఎందుకంటే ప్లే ఆఫ్‌లోని నాలుగు జట్లలో ఒకటైన ఆర్సీబీ టాప్ 2లో నిలిచేందుకు ఇదే చివరి అవకాశం. ప్రస్తుతం ఆర్సీబీ మూడో స్థానంలో ఉండగా ముంబై ఇండియన్స్ నాలుగో స్థానంలో ఉంది. 13 మ్యాచ్‌లు ఆడి 17 పాయింట్లతో ఉన్న ఆర్సీబీ చివరి మ్యాచ్ లక్నో సూపర్ జెయింట్స్‌పై గెలిస్తే 19 పాయింట్లతో గుజరాత్ టైటాన్స్‌ను వెనక్కి నెట్టి టాప్ 2లో చేరుతుంది. టాప్ 2లో చేరిన జట్లకు ప్రయోజనాలు ఉన్నాయి. క్వాలిఫయర్ 1 లో గెలిస్తే నేరుగా ఫైనల్ చేరుతుంది. ఒకవేళ ఓడినా వెనక్కి వెళ్లదు. ఫైనల్ చేరేందుకు మరో అవకాశం ఉంటుంది. అందుకే టాప్ 2 అనేది ఐపీఎల్‌లో చాలా కీలకం. ప్రస్తుతం టాప్ 2లో పంజాబ్ కింగ్ లెవెన్, గుజరాత్ టైటాన్స్ ఉన్నాయి. పంజాబ్ కింగ్స్ లెవెన్ 19 పాయింట్లతో అగ్రస్థానం కైవసం చేసుకుంది. ముంబైని తన చివరి మ్యాచ్‌లో ఓడించడం ద్వారా అగ్రస్థానంలోకి దూసుకెళ్లింది. ఇక గుజరాత్ టైటాన్స్ 18 పాయింట్లతో రెండో స్థానంలో ఉంది. ఇప్పుడు ఆర్సీబీ విజయం సాధిస్తే 19 పాయింట్లతో రెండో స్థానాన్ని ఆక్రమిస్తుంది. గుజరాత్ మూడో స్థానానికి పడిపోతుంది. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరులో ఓపెనర్లు ఫిల్ సాల్ట్, విరాట్ కోహ్లీ నిలబడితే చాలు ఇక మ్యాచ్ ఆర్సీబీ చేతికి వచ్చినట్టే. అదే సమయంలో మిడిల్ ఆర్డర్ బ్యాటర్లు రజత్ పాటిదార్, జితేష్ శర్మ, షెఫర్డ్, కృనాల్ పాండ్యా, టీమ్ డేవిడ్‌లు రాణించాల్సిన అవసరం ఉంది. ఇక లక్నో సూపర్ జెయింట్స్‌కు సొంత గడ్డపై జరుగుతున్న మ్యాచ్ కావడంతో కాస్త బలం ఉంటుంది. చివరి మ్యాచ్ కావడంతో విజయంతో సీజన్ ముగించాలనే ఆలోచనతో ఉంది. లక్నో పిచ్ బ్యాటింగ్ అనుకూలమైంది. ఇక్కడ జరిగిన మూడు మ్యాచ్‌లలో 200 దాటి స్కోరు నమోదైంది. టాస్ గెలిచిన జట్టు ఫీల్డింగ్ ఎంచుకోవచ్చు. ఎలాంటి వర్షసూచన లేదు.
.

# అమ్మాయితో అలా అడ్డంగా దొరికిపోయాడు



ఈ అర్ష్‌దీప్ సింగ్ ఓ అమ్మాయితో సోషల్ మీడియాలో చాట్ చేసిన వీడియో స్క్రీన్ షాట్ వీడియో వైరల్ అవుతుంది. అయితే ఈ వీడియో లీక్ సదరు యువతే బట్టబయలు చేసినట్లు తెలుస్తోంది. ఈ చాట్‌లో ఎలాంటి అసభ్యకరమైన మెసేజులు లేవు. కేవలం ఏం చేస్తున్నావ్ ? మీ ఇల్లు ఎక్కడ ? వంటి ప్రశ్నలు మాత్రమే అర్ష్‌దీప్ సింగ్ సదరు యువతిని అడిగాడు. దానికి ఆ అమ్మాయి సమాధానం చెప్పింది. అలాగే ఆ అమ్మాయి ఫోటో సూపర్ అంటూ అర్ష్‌దీప్ సింగ్ కూడా సింబల్ పెట్టాడు. ఈ చాట్‌కు సంబంధించి వీడియో నెట్టింటా వైరల్ అవుతోంది. అయితే, దీనిపై క్రికెటర్ ఇప్పటి వరకు ఎలాంటి స్పందన ఇవ్వలేదు. అయితే, సదరు యువతే ఈ చాట్‌కు సంబంధించిన స్క్రీన్ షాట్లు సోషల్ మీడియాలో పెట్టింది. ఇలా టీమిండియా పేసర్ అర్ష్‌దీప్ సింగ్ చాట్ చేసి మరీ కొత్త వివాదంలో చిక్కుకున్నాడు. ఇందులో కేవలం అర్ష్‌దీప్ సింగ్ ఆ అమ్మాయితో మాట్లాడటానికి మాత్రమే ప్రయత్నించాడు. సదరు యువతి ఆ చాట్ స్క్రీన్ షాట్లను సోషల్ మీడియా వేదికగా షేర్ చేసేసింది. ఈ వైరల్ వీడియోపై సోషల్ మీడియాలో భిన్న స్పందనలు వస్తున్నాయి. కొంత మంది అర్ష్‌దీప్ సింగ్‌ను విమర్శిస్తుండగా.. మరికొంతమంది అనవసరమైన ఈ విషయాలపై ఎందుకు దృష్టి అని వ్యాఖ్యలు చేస్తున్నారు. అంతేకాదు ఆ అమ్మాయి సోషల్ మీడియా వేదికగా అర్ష్‌దీప్ సింగ్‌తో చాట్ చేసిన స్క్రీన్ షాట్‌లను వీడియోను ఎందుకు షేర్ చేయాలి అనే ప్రశ్నలు కూడా తలెత్తుతున్నాయి. అయితే ఈ వీడియో లిక్‌పై అర్ష్‌దీప్ సింగ్ ఇప్పటివరకు ఎలాంటి స్పందన ఇవ్వలేదు. దీనిపై ఎలాంటి అధికారిక ప్రకటన కూడా ఆయనకు సంబంధించిన ప్రతినిధులు కూడా చేయలేదు. ఈ సీజన్లో అర్ష్‌దీప్ సింగ్ 12 మ్యాచుల్లో.. 11 ఇన్నింగ్స్ ఆడి.. 16 వికెట్లు పడగొట్టాడు. డెత్ ఓవర్లతో పాటు బంతి కూడా అద్భుతంగా రాణిస్తాడు అర్ష్‌దీప్ సింగ్ . పంజాబ్ కింగ్స్ తరఫున ప్రస్తుతం ఆడుతున్నాడు. అయితే ఈ చాట్ లీక్ అవ్వడంతో అర్ష్‌దీప్ సింగ్ తాజాగా ట్రెండింగ్ లో నిలిచారు. ప్రస్తుతం ఈ వీడియో ఇన్‌స్టాగ్రామ్ వేదికతో పాటు స్నాప్ చాట్ లో కూడా వైరల్ అవుతుంది. పంజాబ్ కింగ్స్ జట్టులో ఎంతో కీలకంగా ఉన్నాడు అర్ష్‌దీప్ సింగ్.

## శ్రేయస్ అయ్యర్ సరికొత్త చరిత్ర

ఇండియన్ ప్రీమియర్ లీగ్ చరిత్రలో పంజాబ్ కింగ్స్ కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ అరుదైన ఆటగాడిగా నిలిచాడు. ఐపీఎల్ చరిత్రలో మూడు జట్లను ప్లే ఆఫ్స్ క్వాలిఫయర్-1కు చేర్చిన ఏకైక కెప్టెన్‌గా అయ్యర్ రికార్డ్ క్రియేట్ చేశాడు. 5 సార్లు చాంపియన్స్ ముంబై ఇండియన్స్ పై సోమవారం రాత్రి జరిగిన కీలక మ్యాచ్ లో విజయంతో పంజాబ్ కింగ్స్ ప్లేఆఫ్స్ టాప్-2 పొజిషన్ ఫిక్స్ చేసుకుంది. దాంతో క్వాలిఫయర్-1కు శ్రేయస్ అయ్యర్ సేన అర్హత సాధించినట్లు అయింది. పంజాబ్ టీమ్ కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ సరికొత్త రికార్డు సృష్టించాడు. ఇదివరకే ఐపీఎల్ చరిత్రలో మూడు వేర్వేరు జట్లను ప్లేఆఫ్స్ చేర్చిన తొలి కెప్టెన్‌గా అయ్యర్ నిలిచాడు. తాజాగా ముంబైపై విజయంతో %ఖూా% చరిత్రలో 3 వేర్వేరు జట్లను క్వాలిఫయర్-1కు చేర్చిన ఏకైక కెప్టెన్ గా అయ్యర్ చరిత్ర లిఖించాడు. 2020లో ఢిల్లీ క్యాపిటల్స్ జట్టును, 2024లో కేకేఆర్‌ను, ఐపీఎల్ 2025లో పంజాబ్ (%ూదీఖూ%) కెప్టెన్‌గా ఆ జట్లను ప్లే ఆఫ్స్ చేర్చడంతో పాటు క్వాలిఫయర్1కు అర్హత సాధించేలా చేసిన కెప్టెన్ శ్రేయస్ అయ్యర్. శ్రేయస్ అయ్యర్ సారథ్యంలోని పంజాబ్ కింగ్స్ జట్టు ఇదివరకే %ఖూా% 2025 ప్లేఆఫ్స్ చేరుకుంది. గత సంవత్సరం కోల్‌కతా నైట్ రైడర్స్ (%ఖఖ=%) ని చాంపియన్ గా నిలిపాడు అయ్యర్. అనూహ్యంగా ఆ జట్టు రిలీజ్ చేయ్యడంతో వేలంలో పంజాబ్ కింగ్స్ అతడ్ని తీసుకుంది. వారి నిర్ణయం సరైనదేనని అయ్యర్ ఇదివరకే నిరూపించాడు. పదేళ్ల తరువాత తొలిసారి పంజాబ్ జట్టును ప్లే ఆఫ్స్ చేర్చిన అయ్యర్.. 11 ఏళ్ల తరువాత తొలిసారి క్వాలిఫయర్ 1కు సైతం పంజాబ్ ను చేర్చాడు. దాంతో ఈసారి ఎలాగైన తమ తొలి టైటిల్ గెలవాలని పంజాబ్ భావిస్తోంది. జట్టు అత్యుత్తమ ప్రదర్శన, కెప్టెన్ అయ్యర్ నాయకత్వంపై పంజాబ్ కింగ్స్ యజమాని ప్రీతి జింటా చాలా సంతోషంగా ఉన్నారు. గతంలో మేం గెలిచే మ్యాచ్‌లను సైతం ఓడిపోయేవాళ్లం. ఇప్పుడు ఓడిపోతాం అనుకున్న మ్యాచ్‌లను సైతం నెగ్గుతున్నామని చెప్పారంటే పరిస్థితి ఎలా మారిందో అర్థం చేసుకోవచ్చు. జైపూర్ వేదికగా సోమవారం జరిగిన ఈ మ్యాచ్ లో టాస్ ఓడి ఫస్ట్ బ్యాటింగ్ చేసిన ముంబై ఇండియన్స్ 20 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 184 పరుగులు చేసింది. సూర్య కుమార్ యాదవ్ మరో హాఫ్ సెంచరీ (39 బంతుల్లో 57 పరుగులు, 6 ఫోర్లు, 2 సిక్సర్లు) తో టాప్ స్కోరర్ గా నిలిచాడు. పంజాబ్ బౌలర్లలో అర్షదీప్ సింగ్, మార్కో యన్సెన్, విజయ్ కుమార్ వైశాఖ్ కు 2 వికెట్లు చొప్పున తీశారు. అనంతరం ఛేజింగ్ లో పంజాబ్ అద్భుత ప్రదర్శన చసింది. దాంతో మరో 9 బంతులు మిగిలుండగానే విజయాన్ని అందుకుంది. 18.3 ఓవర్లలో 3 వికెట్లకు 187 పరుగులు చేసి విక్టరీ సాధించిన పంజాబ్ క్వాలిఫయర్ 1కు అర్హత సాధించింది. స్టార్ బ్యాటర్ జోష్ ఇంగ్లీస్ (42 బంతుల్లో 73 పరుగులు, 9 ఫోర్లు, 3 సిక్సర్లు), మరో ఓపెనర్ ప్రియాంశ్ ఆర్య (35 బంతుల్లో 62 పరుగులు, 9 ఫోర్లు, 2 సిక్సర్లు) అర్ధ సెంచరీతో పంజాబ్ విజయంలో కీలకపాత్ర పోషించారు. చివర్లో కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ ( 26 నాటౌట్) జట్టుకు ఫినిషింగ్ ఇచ్చాడు.



## టీమిండియా కెప్టెన్‌గా అయ్యరే సరైనోడు!




శ్రేయస్ అయ్యర్.. గత 6 ఐపీఎల్ సీజన్లలో నాలుగు సార్లు కెప్టెన్సీ చేస్తే అందులో మూడు సార్లు మూడు వేర్వేరు జట్లను టాప్-2లో నిలబెట్టాడు. 18 ఏళ్ల ఐపీఎల్ చరిత్రలోనే మూడు జట్లను క్వాలిఫయర్-1కు చేర్చిన తొలి కెప్టెన్‌గా చరిత్రకెక్కాడు. పంజాబ్ కింగ్స్ కెప్టెన్‌గా బాధ్యతలు చేపట్టిన తర్వాత తన టీమ్ మ్యాచ్ గెలవాలనే కోరిక కన్నా చరిత్ర సృష్టించాలనే బాధ్యత తీసుకున్నాడు. 11 ఏళ్లుగా ప్లే ఆఫ్స్ అంటే తెలియని పంజాబ్ కింగ్స్‌ను అగ్రస్థానంలో నిలబెట్టాడు. ఇది ఇండియన్ ప్రీమియర్ లీగ్(ఐపీఎల్).. ఇండియన్ ప్లేయర్లు ఫైన్ అయితేనే లీగ్‌లో అసలైన విజయం దక్కుతుందని అనుకున్నాడు. ప్రతీ జట్టులో ఒకరో ఇద్దరో అన్‌క్యాప్డ్ ప్లేయర్లు ఉంటారు. కానీ పంజాబ్ కింగ్స్.. ఆరుగురు అన్‌క్యాప్డ్ ప్లేయర్లతో ఆడుతూ టాప్ పొజిషన్‌కు వచ్చింది. ఇంతమంది యంగ్‌స్టార్స్‌ను స్టార్స్‌గా మార్చిన శ్రేయస్ అయ్యర్, పంజాబ్ కింగ్స్ మేనేజ్‌మెంట్‌కు హ్యాట్సాఫ్. %జ%గతంలో రోహిత్ శర్మ ఐపీఎల్ సక్సెస్‌ను పరిగణలోకి తీసుకున్న బీసీసీఐ.. శ్రేయస్ అయ్యర్ విషయంలో ఎందుకు వివక్ష చూపుతుందని ప్రశ్నిస్తున్నారు. కెప్టెన్సీ దేవుడెరుగు.. సూపర్ ఫామ్‌లో ఉన్న శ్రేయస్ అయ్యర్‌కు భారత టెస్ట్ జట్టులో చోటు లేకపోవడం ఏంటో? తమకు అర్థం కావడం లేదని మండిపడుతున్నారు. శ్రేయస్ అయ్యర్ కంటే మెరుగైన ప్రదర్శన చేసే ఆటగాళ్లు ఎవరని ప్రశ్నిస్తున్నారు. శ్రేయస్ అయ్యర్ గనుక పంజాబ్ కింగ్స్‌కు ఐపీఎల్ టైటిల్ అందిస్తే.. అతన్ని టీమిండియా తదుపరి కెప్టెన్ చేయాలనే డిమాండ్ మరింత గట్టిగా వినిపించనుంది.

# ఛాంబర్ ద్వారానే టిక్కెట్ల పెంపు అభ్యర్థనలు

- నా సినిమా అయినా సరే..వ్యక్తిగతంగా రావద్దు
- డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్ కీలక ఆదేశాలు



అమరావతి,మే27 థియేటర్ల మూసివేత అంశంపై పెద్ద రగడ జరుగుతోంది. ఇప్పటికే ఈ అంశంపై పవన్ కల్యాణ్ సీరియస్ గా స్పందించారు. దానిపై ఇప్పటికే అల్లు అరవింద్, దిల్ రాజు కూడా తమకు సంబంధం లేదని క్లారిటీ- ఇచ్చుకున్నారు. పవన్ కల్యాణ్ కే మద్దతు పలికారు. ఈ క్రమంలోనే పవన్ కల్యాణ్ మరోసారి ఘాటు-గా స్పందించారు. సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేశ్ తాజాగా పవన్ కల్యాణ్ తో సమావేశం అయ్యారు. ఈ సమావేశంలో కీలక విషయాలను చర్చించారు. అనంతరం పవన్ కల్యాణ్ కీలక ఆదేశాలు, వ్యాఖ్యలు చేశారు. ఇక నుంచి సినిమా టికెట్ల ధరల పెంపుకోసం వ్యక్తిగతం రావొద్దని తేల్చి చెప్పారు. 'నా సినిమా టికెట్ ధరల పెంపుకోసం అయినా సరే ఫిల్మ్ ఛాంబర్ ద్వారానే రావాలి. ఇక నుంచి ఎవరూ వ్యక్తిగతంగా రావొద్దు. అలా వస్తేనే సినిమా ఇండస్ట్రీలో ఐక్యత పెరుగుతుంది. హరిహరి వీరమల్లు సినిమాకు అయినా సరే నిర్మాత వ్యక్తిగతంగా కాకుండా ఫిల్మ్ ఛాంబర్ ద్వారానే రావాలి. మండలి ద్వారానే వచ్చి అర్జీ పెట్టి సంప్రదింపులు జరపాలి. అంతే గానీ తనమన అనే బేధాలు పాటించొద్దు. ఇక నుంచి ఫిల్మ్ ఇండస్ట్రీలో మనకు అందరూ సమానమే. నిర్మాత వ్యక్తిగతంగా కాకుండా చలనచిత్ర మండలి ద్వారా వస్తేనే అందరికీ సమాన న్యాయం జరుగుతుంది. ఇందులో ఎలాంటి తారతమ్యాలు లేవు. అందరూ మనకు సమానమే. ఇప్పటి వరకు ఎవరికి ఎలాంటి బేధాలు మేము చూపించలేదు. కాబట్టి ప్రభుత్వంతో అందరూ అలాగే బిహేవ్ చేస్తే బెటర్. టికెట్ల ధరల పెంపుపై కూడా పునరాలోచనలు చేస్తాం. ఎలా పడితే అలా పెంచకుండా ఒక నిర్దిష్ట స్థాయిలోనే ధరలు పెంచేందుకు ప్రయత్నాలు చేస్తాం అని పవన్ కల్యాణ్ తెలిపారు.

# పకడ్బందీగా సినిమా హాళ్ల నిర్వహణ

- ప్రేక్షకులకు మెరుగైన సేవలు అందించాలి
- సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేశ్‌కు పవన్ సూచన





అమరావతి,మే27 రాష్ట్రంలో సినిమా హాళ్ల నిర్వహణను పకడ్బందీగా చేపట్టడం ద్వారా ప్రేక్షకులకు మెరుగైన సేవలు అందించాలని... ఆ దిశగా సంబంధిత ప్రభుత్వ శాఖలు ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు..సినిమా హాళ్ల బంద్ ప్రకటనలు, ఈ క్రమంలో తమ శాఖ ద్వారా చేపట్టిన చర్యలను, తాజా పరిణామాలను ఉప ముఖ్యమంత్రికి రాష్ట్ర సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ వివరించారు. ఈ సందర్భంగా తెలుగు చిత్ర రంగంలో సినిమా హాళ్ల బంద్ ప్రకటనలు వెలువడటానికి గల నేపథ్యం, ఆ నలుగురు ప్రమేయం, తమకు సంబంధం లేదని ఇద్దరు నిర్మాతలు ప్రకటించడం, తూర్పు గోదావరి జిల్లాలోనే తొలుత బంద్ ప్రకటన వెలువడటం... తదితర అంశాలు చర్చకు వచ్చాయి. బంద్ అంశంపై చేపట్టిన విచారణ పురోగతిని సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి వివరించారు. బంద్ ప్రకటన వెనక జనసేన నాయకుడు ఉన్నారని ఒక నిర్మాత మీడియా ముందు ప్రకటించిన విషయంపైనా చర్చించారు. ఈ ప్రకటన వెనక ఒక సినీ నిర్మాత, సినిమా హాళ్లు కలిగిన ఒక రాజకీయ నాయకుడి ప్రమేయం ఉన్నాయని సినిమా వర్గాలు చెబుతున్న క్రమంలో ఈ కోణంలో కూడా విచారణ చేయించాలని పవన్ కళ్యాణ్ సినిమాటోగ్రఫీ శాఖ మంత్రికి సూచించారు. సినిమా రంగంలో అవాంఛనీయమైన పరిస్థితులకు కారణమైన బంద్ అనే ప్రకటన వెనుక గల కారణాలు తెలుసుకోవాలన్నారు. ఇందుకు కారకుల్లో జనసేన తరఫువాళ్ళు ఉన్నా చర్యలకు వెనుకాడవద్దన్నారు. నిర్మాతలను కావచ్చు, నటు-లను కావచ్చు, దర్శకులను కావచ్చు... బెదిరింపు ధోరణిలో దారికి తెచ్చుకొని వ్యాపారాలు సాగించాలనుకొనే అనారోగ్యకర వాతావరణానికి తావు ఇవ్వకుండా సినిమా వ్యాపారం సాగించే ప్రోత్సాహకర పరిస్థితులను ప్రభుత్వం తీసుకువస్తుందని అన్నారు.

## సచిన్ రికార్డును బ్రేక్ చేసిన సూర్య




ముంబై ఇండియన్స్ స్టార్ బ్యాటర్ సూర్య కుమార్ యాదవ్ తమ ఫ్రాంచైజీ తరపున ఒక అత్యద్భుత రికార్డును నమోదు చేశాడు. 18 ఏళ్ల లీగ్ చరిత్రలో ముంబై తరపున ఒక సీజన్ లో అత్యధిక పరుగులు సాధించిన ప్లేయర్ గా నిలిచాడు. దీంతో 15 ఏళ్ల కిందట మాస్టర్ బ్లాస్టర్ సచిన్ టెండూల్కర్ నెలకొల్పిన రికార్డును తను తిరగరాశాడు. 2010 సీజన్లో తను 5 ఫిఫ్టీలతో 618 పరుగులు సాధించాడు. గత 15 ఏళ్లుగా ఈ రికార్డును ఎవరూ బ్రేక్ చేయలేకపోయారు. కానీ ఈ సీజన్ లో అద్భుతమైన ఫామ్ లో ఉన్న సూర్య.. సునాయసంగా ఈ రికార్డును బద్దలు కొట్టాడు. సోమవారం పంజాబ్ కింగ్స్ తో జరిగిన ఆఖరి లీగ్ మ్యాచ్ లో అర్ధ సెంచరీ చేసిన సూర్య.. ఈ సీజన్ లో 14 మ్యాచ్ లు ఆడి 640 పరుగులు సాధించాడు. అతని స్ట్రైక్ రేట్ 168.54 కావడం విశేషం. అలాగే తన ఐపీఎల్ కెరీర్ లో ఇదే అత్యుత్తమ ప్రదర్శన కావడం విశేషం. 2023లో ముంబై తరపున 605 పరుగులు సాధించి, సచిన్ రికార్డును త్రుటిలో కోల్పోయాడు. ముంబై ఇప్పటికే నాకౌట్ చేరడంతో సూర్య ముందట మరో రికార్డు ఊరిస్తూ ఉంది. ఐపీఎల్ చరిత్రలో 700 పరుగులు చేసిన మూడో భారత ప్లేయర్ గా నిలవాలని ఉవ్విళ్లూరుతున్నాడు. గతంలో విరాట్ కోహ్లీ రెండుసార్లు (2016, 2024), శుభమాన్ గిల్ (2022)లో మార్కును చేరుకున్నారు. ప్లే ఆఫ్ లో మరో 60 పరుగులు సాధిస్తే, ఈ మార్కును సూర్య చేరుకుంటాడు. ఇది జరగాలని ముంబై అభిమానులు కోరుకుంటున్నారు. ఇక గత సీజన్ లో అట్టడుగున నిలిచిన ముంబై.. ఈ సీజన్ లో అద్భుతంగా పుంజుకుని, ప్లే ఆఫ్స్ కు అర్హత సాధించింది. ఈ మ్యాచ్ లో సూర్య పొట్టి ఫార్మాట్ లో ప్రపంచ రికార్డును నమోదు చేశాడు. వరుసగా 14వ సారి 25o పరుగులు చేసి, టెంబా బవూమా నెలకొల్పిన రికార్డును బద్దలు కొట్టాడు. ఈ మ్యాచ్ లో 57 పరుగుల ఇన్నింగ్స్ తో సూర్య కుమార్ యాదవ్ కీలకపాత్ర పోషించిన సంగతి తెలిసిందే. ఆరంభంలో ఓపికగా ఆడిన సూర్య, తర్వాత సత్తా చాటి, అద్భుతమైన అర్ధ సెంచరీ సాధించాడు. ఈ

## పుష్ప పాత్రను మిస్ చేసుకున్నా: నారా రోహిత్




నారా రోహిత్ గురించి తెలుగు ప్రేక్షకులకు ప్రత్యేకంగా పరిచయం చేయాల్సిన అవసరం లేదు. నారా చంద్రబాబు నాయుడు తమ్ముడు నారా రామమూర్తి నాయుడు కుమారుడైన రోహిత్ సినిమాల మీద ఆసక్తితో ఎప్పుడో బాణం అనే సినిమాతో హీరోగా లాంచ్ అయ్యాడు. ఆ తర్వాత చేసిన సోలో ఇలాంటి సినిమా ఆయనకు మంచి హిట్ వచ్చింది. ఆ తర్వాత చేస్తున్న సినిమాలన్నీ వైవిధ్యంగా ఉన్నా ఎందుకో హిట్స్ అందుకోలేకపోయాడు. అయితే ఆయన తాజాగా భైరవం అనే సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు సిద్ధమవుతున్నాడు. ఈ సినిమాలో ఆయన మంచు మనోజ్, బెల్లంకొండ సాయి శ్రీనివాస్‌తో కలిసి స్క్రీన్ షేర్ చేసుకున్నాడు. మే 30వ తేదీన ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రాబోతున్న నేపథ్యంలో నారా రోహిత్ మీడియాతో ముచ్చటించాడు. ఈ సందర్భంగా అనేక విషయాలు పంచుకున్న ఆయన తాను పుష్ప లాంటి సినిమాను మిస్ చేసుకున్నట్లు- వెల్లడించాడు. తనను పుష్ప సినిమాలోని ఫహద్ ఫాజిల్ క్యారెక్టర్ కోసం ముందు అడిగారని, అయితే మాటలు జరుగుతున్న సమయంలోనే ఆ సినిమాను పాన్ ఇండియా సినిమాగా చేయాలని భావించి ఆ సమయంలో ఫహద్ ఫాజిల్‌ను సంప్రదించారని చెప్పుకొచ్చాడు. ఇక భైరవం సినిమా బాగా కుదిరిందని, తమిళంలో శశి కుమార్ చేసిన పాత్ర తాను ఇక్కడ పోషించానని చెప్పుకొచ్చాడు. కచ్చితంగా భైరవం హిట్ అవుతుందని నమ్మకం ఆయన వ్యక్తం చేశాడు. అలాగే తాను సుందరకాండ అనే సినిమాతో మరో నెల రోజుల్లో మళ్లీ ప్రేక్షకుల ముందుకు రాబోతున్నట్లు- వెల్లడించాడు.

## కన్నప్ప హార్డ్ డిస్క్ చోరీ

**అందులోనే ప్రభాస్ యాక్షన్ సీన్లు**




మంచు విష్ణు హీరోగా తెరకెక్కుతున్న 'కన్నప్ప' సినిమాకు సంబంధించి ఓ కీలక పరిణామం చోటు- చేసుకున్న విషయం తెలిసిందే. కన్నప్ప చిత్రానికి సంబంధించిన ముఖ్యమైన దృశ్యాలు, డేటా ఉన్న హార్డ్ డ్రైవ్ మాయం అయినట్లు- చిత్రబృందం తాజాగా వెల్లడించింది. దీనికి సంబంధించి ఇప్పటికే 24 ఫ్రేమ్స్ ఫ్యాక్టరీపై నిర్మాణ సంస్థ నమ్మక ద్రోహం కేసు కూడా నమోదు చేసింది. సినిమా ఎగ్జిక్యూటివ్ నిర్మాత రెడ్డి విజయ్ కుమార్ ఫిర్యాదు మేరకు ఫిల్మ్ నగర్ పోలీసులు కేసు నమోదు చేశారు. ఇదిలావుంటే మిస్ అయిన హార్డ్ డిస్క్‌కి సంబంధించి కీలక సమాచారం బయటపడింది. ఈ హార్డ్ డిస్క్‌లో సినిమాలో కీలక పాత్ర పోషిస్తున్న పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ యాక్షన్ సీన్లు కూడా ఉన్నాయని తెలుస్తోంది. దీనిపై చిత్రబృందం ఇప్పటివరకు ఎటు-వంటి అధికారిక ప్రకటన చేయలేదు. 'కన్నప్ప' సినిమాలో ప్రభాస్ దాదాపు 30 నిమిషాల పాటు- కనిపించనున్నారని మంచు విష్ణు ఇటీ-వల వెల్లడించిన విషయం తెలిసిందే. ఈ సినిమాలో ప్రభాస్ 'రుద్ర' అనే శక్తివంతమైన పాత్రలో కనిపించబోతున్నారని, ఆయన స్క్రీన్-టైమ్ సినిమా కథను మలుపు తిప్పే విధంగా ఉంటుందని చిత్ర బృందం చెబుతోంది. ముఖ్యంగా, మోహన్ బాబు, ప్రభాస్ మధ్య వచ్చే సన్నివేశాలు అత్యద్భుతంగా ఉంటాయని విష్ణు పేర్కొన్నారు. ప్రభాస్ యాక్షన్ సీక్వెన్స్‌లు సినిమాకు ప్రధాన ఆకర్షణగా నిలుస్తాయని అభిమానులు కూడా భారీ అంచనాలు పెట్టు-కున్నారు. ఈ నేపథ్యంలో హార్డ్ డిస్క్ మాయం కావడంతో చిత్ర యూనిట్ తీవ్ర ఆందోళనలో ఉంది. హార్డ్ డిస్క్ బ్యాకప్ పెట్టు-కున్న కూడా.. ఎవరైనా ఆన్‌లైన్‌లో లీక్ చేస్తే.. ఎలా అని చిత్రబృందం ఆందోళన పడుతుంది.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609